fb.com/vaartha
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

11-2-2025 మంగళవారం
సంపుటి: 31 సంచిక: 10
పేజీలు: 14 వెల: 6.50




# గంగకు జన..సాగరం!

## ప్రయాగ్‌రాజ్‌వైపు 300 కి.మీ మేర అతి పొడవైన ట్రాఫిక్ జాం

## మహాకుంభ్‌లో 50 కి.మీ దూరానికి 12 గంటల సమయం

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 10:** ప్రపంచ స్థాయిలో అత్యంత భారీ ఎత్తున సాగుతున్న మహాకుంభ్‌మేళాకు వచ్చే వివిధ రాష్ట్రాల యాత్రీకుల రాకపెరుగుతుండటంతోట్రాఫిక్ రద్దీ పెరిగిపోయింది. వేలాదిమంది భక్తులు మహాకుంభ్‌కు రావాలని ప్రత్యేక వాహనాల్లో వస్తున్నవారు హైవేలపైనే నిలిచిపోతున్నారు. భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. వందల కిలోమీటర్లమేర వాహనాలు బారులుతీరి నిలిచిపోయాయి. సుమారు 300 కిలోమీటర్లవరకూ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిందని తెలుస్తోంది. బసంతపంచమి అమృత్‌స్నాన్ తర్వాత రద్దీ తగ్గుతుందని అందరూ భావించారు. కానీ మహాకుంభ్ >>2

సోమవారం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లేదారిలో స్తంభించిన ట్రాఫిక్ దృశ్యం



సోమవారం ప్రయాగరాజ్‌లో త్రివేణిసంగమంవద్ద పుణ్యస్నానం ఆచరించి సూర్యునికి అర్ఘ్యమిస్తున్న రాష్ట్రపతి ముర్ము - '2'లో




# 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

## నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 24 తేదీ ఉదయం 10 గంటలకు ఉభయ సభలు సమావేశం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. 24వ తేదీ ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. ఈ నెల 28న 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 15 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు జరపాలి అనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు మంత్రులు పూర్తి స్థాయి సబ్జెక్టుతో హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**20వ తేదీన మంత్రివర్గం సమావేశం**

సచివాలయం లో ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. మంత్రి వర్గంలో చర్చించాల్సిన ప్రతిపాదనలను ఈనెల 18వ తేదీ సాయంత్రం లోగా పంపాలని సీఎస్ కార్యాలయం అన్ని మంత్రిత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది.

# ప్రకృతి సేద్యంలో భాగంకండి

## బ్యాంకర్లను కోరిన సీఎం చంద్రబాబు

## అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది

## పిఎం సూర్యఘర్ కింద యేడాదిలో 20 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం

## గత ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకరించండి: సిఎం

**విజయవాడ.,ఫిబ్రవరి 10 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిపేందుకు స్థిరమైన ముందు చూపుతో అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.ఈ లక్ష్యసాధనలో అడ్డంకులన్నింటిని అధిగమిస్తామన్నారు,స్వర్ణాంధ్ర విజన్2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి బ్యాంకర్‌లను కోరారు. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమని సీఎం అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు..దీనికి బ్యాంకుల నుంచి తగిన మద్దతు కావాలని సిఎం కోరారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయన్నారు.దీనికి అనుగుణంగా పంటల సాగు కూడా మారుతోందని అన్నారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికర్చల్ సాగు వస్తుందని...దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు హార్టికల్చర్ రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు బ్యాంకులు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని, డెయిరీ రంగాన్ని ప్రోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసేపరిస్థితి వస్తోందన్నారు. దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రొడక్ట్ ఫర్ ఫెక్షన్ పైనా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.పంటలు, ఉత్పత్తులకు విలువ పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు.బ్యాంకులు అంటే రుణాలు మాత్రమే కాదన్నారు.సాగులో కొత్త విధానాలను ప్రోత్సహించేలా పనిచేయాలని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల >>2



సోమవారం బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబుకు మొక్కను జ్ఞాపికగా అందిస్తున్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈవో మణిమేఖలై



# ఫ్రాన్స్ పర్యటనకు ప్రధాని మోడీ

## అటునుంచి అమెరికా..

## అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ప్రధాని మోడీ రెండు దేశాలపర్యటనకు బయలుదేరి వెళ్లారు. మంగళ, బుధవారాల్లో ఫ్రాన్స్‌లో మోడీ పర్యటించనున్నారు. ఇక 12,13 తేదీల్లో అమెరికాలో పర్యటిస్తారు. ఫ్రాన్స్‌లోజరిగే కృత్రిమ మేధ సదస్సుకు ప్రధానిమోడీ అధ్యక్షత వహిస్తారు. ఫ్రాన్స్ ఆహ్వానంమేరకు ఎఐ సదస్సుకు మోడీ అధ్యక్షత వహిస్తుండటం విశేషం. ఇక 12వ తేదీ ఫ్రాన్స్ ప్రభుత్వం, ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు ఇచ్చే వివిఐపి విందులో ప్రధానిమోడీ పాల్గొంటారు. ఈసందర్భంగానే మేక్రాన్‌తో కూడా భేటీ అయి రెండు దేశాల సంబంధాలపై సమీక్షచేస్తారు. పర్యటనలోభాగంగా థర్మో న్యూక్లియర్ రియాక్టర్‌ను కూడా మోడీ సందర్శిస్తారు. ఆ తర్వాత ఫ్రాన్స్ నుంచి ప్రధాని నేరుగా అమెరికా >>2

# ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం పునర్విచారణ

## క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు పర్యటించి సమాచారం సేకరణ

## 15 కల్లా ప్రభుత్వానికి నివేదిక

**విజమవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయాంలో "నవరత్నాలుపేదలందరికీ ఇళ్లు పథకం" లో భాగంగా పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు, హౌసింగ్ నిర్మాణాలకు అనుమతులు పొందిన లబ్ధిదారుల్లో అర్హులు, అనర్హులు విషయంలో లెక్కలు తేల్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునర్విచారణ కోసం ఈ నెల 10 నుంచి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల జాబితాలో అనర్హులుంటే వారిని గుర్తించాల్సి ఉంటుంది. సమాచారాన్ని నమోదు చేసేందుకు రెవెన్యూశాఖ ప్రత్యేక మొబైల్ యాప్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. పునర్విచారణ ప్రక్రియను ఆయా మండలాల్లో స్థానిక తహశీల్దార్ నేతృత్వంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయరు, విఆర్‌ఒ సభ్యులుగా నిర్వహించనున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసి ఈ నెల 15వ తేదీలోగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని 26 జిల్లాల కలెక్టర్లను సిసిఎల్‌ఎ జయలక్ష్మి ఆదేశించారు. అలాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజనగ్రామీణ (పిఎంఎవైజి), ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎంజన్‌మన్) పథకాలను ప్రస్తుత యూనిట్ విలువతో కొనసాగించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి చేసిన ప్రతిపాదనలకు ఇటీవల జరిగిన మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పిఎంఎవై అర్బన్ 1.0 పథకం కొనసాగింపుతో 3 ఆప్షన్ల కింద నిర్మాణంలో ఉన్న ఇళ్లకు మెటీరి >>2

# 'తల్లికి వందనం' అమలుకు అంతా సిద్ధం

2లో

## అమెరికా నుంచి భారత్ వస్తున్న అక్రమ వలసదారుల వివరాలు సేకరిస్తున్న ఇడి

## ట్రంప్ చర్యలపై నివ్వెరపోతున్న ప్రపంచ దేశాలు

# ఆ అక్రమ సంస్థలపై ఆరా

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తమ దేశంలో అక్రమంగా వున్న వారిని వారి స్వదేశాలకు సంకెళ్లు వేసి మరీ పంపిస్తుండడం ప్రపంచ దేశాలను షాక్‌కు గురిచేస్తుండగా ఈ అంశం భారత్‌లోనూ కలకలం రేపుతోంది. భారత్ నుంచి లక్షలాది మంది అమెరికాలో అక్రమంగా వుంటున్నట్లు నిర్ధారణ అయిన నేపథ్యంలో వీరిని విడతల వారిగా వెనక్కు పంపేందుకు అగ్రరాజ్యం సన్నాహాలు చేబట్టగా ఇందులో 200 మంది వరకు ఇప్పటికే ఇండియాకు చేరుకున్నారు. రాబోయే రోజుల్లో వేల సంఖ్యలో భారతీయులు వెనక్కు రావడం ఖాయంగా మారిన నేపథ్యంలో దీనిపై పూర్తి వివరాలు సేకరించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) రంగంలో దిగింది. అమెరికా నుంచి భారత్‌కు వెనక్కు వస్తున్న వారి వివరాలు సేకరిస్తున్న ఇడి అధికారులు వీరిని అమెరికాకు పంపిన సంస్థల గురించి ఆరా తీస్తున్నారు. అమెరికాకు అక్రమంగా వెళ్లిన భారతీయుల నుంచి కొన్ని సంస్థలు వేల కోట్ల రూపాయలను దండుకున్న వైనంపై ఇడికి ఇప్పటికే సమాచారం అందగా దీని ఆధారంగా సదరు సంస్థల భరతం పట్టేందుకు ఈ విభాగం అధికారులు రంగం సిద్ధం చేశారు.

అగ్ర రాజ్యం అమెరికాలో సెటిల్ అయ్యేందుకు అడ్డదారుల్లో ఆ దేశానికి వెళ్లిన భారతీయులకు ఆ దేశంలో కష్టాలు మొదవడం తెలిసిందే. అక్రమంగా వున్న వారిని గుర్తించేందుకు అమెరికా చర్యలు చేబ ట్టడం విదితమే. ఇందులో భాగంగా పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తున్న వారిని ఎక్కడికక్కడ నిర్భంధిస్తుం డగా చదువుల పేరిట వెళ్లి ఉద్యోగాలు చేస్తున్న వారిని కూడా అదుపులోకి తీసుకుంటున్నారు. దీనివల్ల ప్రైవేటు సంస్థలనునమ్మి లక్షలాది రూపా యలుధారపోసి అమెరికాకు వెళ్లిన భారతీయులకు కష్టాలు మొదలయ్యాయి. వీరిని భారత్‌కు పంపేందుకు అమెరికా చర్యలు తీసుకుంటుండగా ఇక ఇండియాకు వస్తున్న వారి వివరాలను ఇడి అధికారులు ఎక్కడికక్కడ తీసుకుంటున్నారు. అమెరికాకు ఎవరి సహకారంతో వెళ్లారు...? ఏ సంస్థ ఇందుకు సహకరించింది...? ఇందుకోసం ఎన్ని లక్షల రూపాయలు చెల్లించారు...? ఏ ఏ దేశాల గుండా ప్రయాణం సాగించారు...? అమెరికాలోకి ఏ దేశం నుంచి అక్రమంగా వెళ్లారు...? అనే ప్రశ్నావళిని రూపొందించి దీని ఆధారంగా భారత్‌కు వస్తున్న వారి నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఈ వివరాల ఆధారంగా అమెరికాకు అక్రమంగా వెళ్లిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకునే అవకాశాలు లేవని తెలుస్తోంది. అయితే వీరిని అమెరికాకు పంపిన సంస్థల వివరాలను తీసుకుని అవి ఒకవేళ భారత్‌లో వుంటే వాటిపై నిషేధం విధించి, వాటి వెనుక వున్న వ్యక్తులను అరెస్టు చేసేందుకు ఇడి సన్నద్ధమవుతోంది. ఇదే సమయంలో ఈ సంస్థలకు ఏమైనా ఆస్తులు, బ్యాంకుల్లో డబ్బులు వుంటే వాటిని జప్తు చేయాలని ఇడి యోచిస్తోంది. ఒకవేళ విదేశాల్లో వున్న సంస్థలు భారతీయులను అక్రమంగా అమెరికాకు పంపి వుంటే ఆ సంస్థలపైనా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. విదేశీ సంస్థలకు స్వదేశంలో సహకరించిన సంస్థలను నిషేధించి వాటి ఆస్తులను జప్తు చేయాలని ఇడి భావిస్తోంది. ఈ విషయంలో దేశ వ్యాప్తంగా విదేశాలకు భారతీయులను >>2

# కదులుతున్న 'కల్తీ నెయ్యి' డొంక

## కేసులో ఇంకెందరో దోషులు

## సిబిఐ చెరలో పదిమంది పాత్రధారులు

## నలుగురు ప్రధాన నిందితులకు రిమాండ్



**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:**కొంత ఆలస్యమైనా దేవునికే పంగనామంపెట్టి చెడుచేసిన నిందితుల పాపం పండింది. తిరుమల లడ్డూ తయారీలో కీలకమైన ఆవునెయ్యి సరఫరాలో జంతువుల కొవ్వునూనె కలిపి, నాసిరకం నెయ్యి టిటిడికి అందించిన కేసులో ప్రధాన ముద్దాయిలు తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరాదారులు ఉత్తరప్ర దేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక)సిఇఒ అపూర్వవినయ్ కాంత్ చావ్డాలను సిబిఐ అధికారులు ఆదివారం అరెస్టుచేశారు. వారిని తిరుపతి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించారు. తిరుమలకు కల్తీనెయ్యి సరఫరా చేశారనే ఆరోపణలపై తిరుపతిలో 470/24 పోలీసు కేసు నమోదైంది. కీలకంగా మారిన సిబిఐ సిట్ అధికారుల దర్యాప్తులో తగిన సాక్ష్యాధారాలు సేకరించి మొదటగా నలుగురిని ముద్దాయిలుగా తేల్చింది. టిటిడికి నెయ్యి సరఫరాపేరుతో అడుగడుగునా గత మూడేళ్ళలో ఎ నిబంధనలు ఉల్లంఘించారనేది సిబిఐ అధికారుల వివరణ, ఏఆర్ డైరీ పేరుతో టెండర్లు దక్కిం చుకున్న వైష్ణవీ డైరీ ప్రతినిధులు నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ వేబిల్లులతో కల్తీనెయ్యి సరఫరా చేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన పొరబాట్లపై అపచారంపై ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. సిబిఐ అధికారుల అదుపులో ఈ మూడు డైరీలకు సంబంధించి ప్రధానపాత్రదారులు 10మంది వరకు ఉన్నారనేది సమాచారం. వీరిని తిరుపతిలోని భూదేవికాంప్లెక్స్‌లోని >>2

## వాట్సప్ గవర్నెన్స్‌లోకి

# మరిన్ని సేవలు?

**విజయవాడ. ఫిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..అన్ని శాఖల మధ్య ఉన్న డేటాను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేసే పనుల్లో మరింత వేగం పెరగాలని సూచించారు. డేటా మొత్తం ఒక చోటుకు చేర్చి డేటాలేక్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, మెరుగ్గా అందించేందుకు వీలుంటుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్నాలజీ లాంటి సాంకేతికతలను ఉపయోగించుకుని డేటాను >>2

# ప్రకృతి సేద్యంలో భాగంకండి



సోమవారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం

>> క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఈ లకు తగినప్రోత్సాహం ఇవ్వాలని, ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో యంతో మేం పనిచేస్తున్నామని అన్నారు. అది సాకారం కావాలంటూ చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలి అని సిఎం అన్నారు. .గత ప్రభుత్వ విధ్వంస పాలనలో అన్ని విభాగాలు, రంగాలు దెబ్బతిన్నాయని, వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని..దీనికి బ్యాంకుల సహకారం ఎంతో కీలకం అని సిఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ చేస్తోందన్నారు..ఈ విచారణకు బ్యాంకు నుంచి కొంత సమాచారం కూడా అవసరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ అక్రమాలపై విచారణలో బ్యాంకులు దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇచ్చి సహకరించాలని సిఎం సూచించారు. కేంద్ర పథకాలను అందిపుచ్చుకుని ప్రజలకు మేలు చేయాలనే సంకల్పానికి బ్యాంకులు మద్దతుగా ఉండాలని సిఎం అన్నారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు. 2 కిలో వాట్ల వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తాం. ఈ కార్యక్రమం అమలు ద్వారా అనూహ్య ఫలితాలు వస్తాయి. ప్రజలకు ఉపయోగపడే ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం అవ్వాలన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఒక కుటుంబం ఒక ఆంట్రప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాన. ఎంఎస్ఎంఇ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసరించాలి. ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని కోరుతున్నా. స్వయం సహాక బృందాలకు పీఎంఈజీపీ కింద తగిన రుణాలు అందించాల్లి అని కోరారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాల మంజూరులో ప్రగతి మెరుగ్గా ఉందని, ఎంఎస్ఎంఇ, స్వయం సహాయక రంగాలకు మరింత పెద్దఎత్తున రుణాలు అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని, ముఖ్యంగా పియం సూర్యఘర్ పథకానికి తగిన తోడ్పాటునిందించాలని కోరారు. రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల(దితీశ)ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వీటి ఏర్పాటులో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోయూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఈఓ, ఎండి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూఏపీలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు ఐటి, పారిశ్రామిక రంగాల్లో తగిన అభివృద్ధి కనబడుతోందని, ఇటీవల ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో 202425 బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబంధించి గత డిశంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలందించాలని లక్ష్యమన్నారు. రూ.5.34 లక్షల కోట్ల రుణాలిచ్చి 99 శాతం గమ్యాన్ని సాధించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ2.64 లక్షల కోట్ల రుణాలు లక్ష్యమన్నారు. రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్య రంగంలో రూ.3.37 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.3.26 లక్షల కోట్లు ఇచ్చినట్లు తెలిపారు.

ఎంఎస్ఎంఇ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.79, 905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండగా రూ.2.08వేల కోట్లు విడదుల చేసినట్లు తెలిపారు.జాతీయ ఎస్సి కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్బాబు మాట్లాడుతూ. బలహీన వర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని, ముఖ్యంగా ఎంఎస్ ఎంఇ, విద్యా రుణాల్లో తోడ్పాటును మెరుగుపర్చాలని కోరారు. ముద్రా, స్టాండ్ అఫ్ ఇండియా వంటి వాటిలో టార్గెట్స్ కు అనుగుణంగా రుణాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్బీఐ ఆర్డీఎం బషీర్ మట్లాడుతూ.డిజిటల్ పేమెంట్స్, సైబర్ సెక్యురిటీపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు.

నాబార్డు సిజియం ఎంఆర్ గోపాల్, బ్యాకుల రాష్ట్ర స్థాయి కోఆర్డి నేటర్లు,వివిధ శాఖల అధికారులు, వర్చు వల్గా ఎల్డీఎంలు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.



సోమవారం ప్రయాగ్‌రాజ్‌లో అక్షయవత్‌వృక్షంవద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## కదులుతున్న 'కల్తీ నెయ్యి' డొంక

>> కార్యాలయంలో మరింత లోతుగా విచారణ చేస్తున్న సిబిఐ సిట్ అధికారులు కీలక సమాచారం సేకరి స్తున్నారు. **కల్తీనెయ్యి ఆధారాలతో నివేదికలు:** తిరుమల వెంకన్న లడ్డూల తయారీకి గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వంలోని టిటిడి గత పాలకమండళ్ళు ఛైర్మన్లు ఏకంగా నెయ్యి సరఫరాను ఇతర రాష్ట్రాలకు చెందిన డైరీలకు టెండర్లు కేటాయించడం, ఆ టెండర్లు మళ్ళీ రెండవవ్యక్తి చేతులు మారడంతో కల్తీనెయ్యి సరఫరా జరిగింది. గత ఏడాది జూన్‌లో కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూసింది. తిరుమలలో లడ్డూల తయారీకి రోజుకు 15వేల కిలోల ఆవునెయ్యి వినియోగిస్తారు. గత ఐదేళ్లలో కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టి సారించి సిబిఐ సిట్ అధికారులు కీలకంగా పూర్తివివరాలు సేకరించారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు.

**కీలక వ్యక్తులకు నోటీసులు జారీదిశగా!:** తిరుమలకు లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా పాపంలో దోషులెవరనేది తేల్చే పనిలో ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు సిబిఐ డిఎస్పీ స్థాయి అధికారులు ,తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీతో కలసి సిట్ బృందం నిమగ్నమై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు. ఆ ఆధారాల మేరకు నలుగురు కీలకలకును అరెస్టుచేసి, మరో పదిమందిని విచారణ చేస్తున్నారు. వారినుండి రాబట్టిన సమాచారం మేరకు గత టిటిడి పాలకమండళ్ళలో నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, నిబంధనల ప్రకారం ఎవరికి కేటాయించారు. అనేది ఆయా డైరీల ప్రతినిధులను పట్టుకున్నారు.లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడు కొవ్వు నూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లును కూడా అరెస్టుచేయనున్నారు. ఇంకా కీలకంగా గత రెండు పాలకమండళ్ళ కొనుగోలు కమిటీలో సభ్యులను, అధికారులను కూడా సిబిఐ విచారణ చేసి తదుపరి అరెస్టులకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. వారందరికీ నోటీసులు జారీచేయనున్నారు. మరీ రానున్న రోజుల్లో ఇంకా ఎవరివైపు ఈ దర్యాప్తు సాగనుంది,కల్తీ పాపంలో ఎందరు కటకటాల్లోకి పోనున్నారనేది కూడా ఉత్కంఠగా మారింది.

## ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం పునర్విచారణ

>>యల్ సరఫరా, కొత్త ఇసుక విధానాన్ని అనుసరించడం, డ్రోన్‌ల ద్వారా పెద్ద లే అవుట్లలో నాణ్యత పరీక్ష నిర్వహించడం, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖల సమన్వయంతో హౌసింగ్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ ఆచరణలో ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతున్నట్లు సమాచారం.

**మౌలిక వసతులు లేకుండా నివాసాలు ఎలా..?:** జగనన్న కాలనీల కింద తమకు మంజూరు చేసిన స్థలాలు పట్టణాలకు దూరంగా ఉండటంతోపాటు నివాస యోగ్యమైన ప్రాంతం కాదనే అభిప్రాయాన్ని పలువురు లబ్ధిదారులు వ్యక్తం చేస్తున్నారు. వీటితోపాటు ఆయా కాలనీలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడం, సురక్షితమైన తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ సౌకర్యంతో పాటు మౌలిక వసతుల కల్పన లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు భయపడుతున్నారు.

**భూమి కోసం కసరత్తు:** వైసిపి హయాంలో పేదలకు పంపిణీ చేసిన సెంటు ఇంటి స్థలం స్థానంలో నూతనంగా ఎంపిక చేసే లబ్ధిదారులకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇందుకు సంబంధించి భూసేకరణ కోసం భూములను గుర్తించాలని రెవెన్యూశాఖను ఆదేశించింది. ఇదే సందర్భంలో వైసిపి హయాంలో ఇంటి స్థలాలు పొంది నేటికీ పట్టాలు తీసుకోనివారు, పట్టాలు తీసుకుని ఇంటి నిర్మాణాలు మార్చిలోగా చేపట్టని వారి పట్టాలు రద్దు చేసి అర్హులకు అదే భూమిని పంపిణీ చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇందులో భాగంగానే వైసిపి హయాంలోని లబ్ధిదారుల జాబితా పునర్విచారణ అని చర్చకు తెరలేపింది.

## వాట్సప్ గవర్నెన్స్‌లోకి మరిన్ని సేవలు?

>> విశ్లేషించుకుని ఆయా శాఖల పనితీరు మెరు గుపరచడానికి దోహదపడేలా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం అందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందించగలమని, ప్రస్తుతం అందిస్తున్న సేవలతో పాటు అదనంగా ఏం అందించగలమో పరిశీలించాలని ఆదేశించారు

**శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృతంగా సీసీ కెమెరాలు:** రాష్ట్రంలో ఇప్పటివరకు 14,770 సీసీ కెమెరాలను వినియోగంలో ఉన్నాయని, శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరస్థులను పట్టుకోవడంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదితర సాంకేతికను ఉపయోగించుకోవాలన్నారు. నేరం జరిగిన వెంటనే సమీప పోలీసు స్టేషన్ ఉన్న తాధికారికి అలర్ట్ మెసేజ్ వెళ్లి, నేరస్థులు పారిపోకుండా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు సహాయపడేలా రూపకల్పన చేయాలన్నారు. ఆర్టీజీఎస్ సీఈఓ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీజీఎస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఆర్టిఫి షియల్ ఇంటిలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగిం చుకోవడానికి గూగుల్ సంస్థ సహకారం అందిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# 'తల్లికి వందనం' అమలుకు అంతా సిద్ధం

### 2024-25 విద్యా సంవత్సరానికి నిధులు జమ

### అంతకు ముందు సంవత్సరానికి కోత

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం పథకం అమలు దిశలో తెలుగుదేశం పార్టీ,కూటమి ప్రభుత్వం పూర్వరంగం సిద్ధం చేస్తోంది.ఈ క్రమంలో తల్లికి వందనంలో ఒక ఏడాదికి కోత విధించనున్నట్లు కీలక సమాచారం. నడుస్తున్న విద్యాసంవత్సరం 2024-25 సంవత్సరం నుంచే ఈ పథకాన్ని అమలు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.ఇప్పటికే సీఎం చంద్రబాబు "తల్లికి వందనం" కార్యక్రమానికి సంబంధించిన నిధులు రాబోయే విద్యాసంవత్సరం నాటికి చెల్లిస్తామని ఇప్పటికి ప్రకటించారు. రానున్న విద్యాసంవత్సరం ప్రారంభంలో అమలు చేస్తామని ప్రభుత్వం ఇటీవల వెల్లడించారు.. పెండింగ్‌లో ఉన్న 2023- 24 విద్యాసంవత్సరానికి అమలు చేయ కుండా 2024-25 విద్యాసంవ్సరానికే అమలు చేయనుంది. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్లకు గాను కేవలం నాలుగేళ్లకు మాత్రమే లబ్ధిదారులకు అమ్మఒడి పథకాన్ని అమలు చేసింది. రూ.15వేలు అందిస్తామని చెప్పి రూ.2వేలు చొప్పున కోత పెట్టి రూ.13వేలే అందించింది. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలలోపే 2020 జనవరి 9వ తేదిన చిత్తూరులో ఈ పథకాన్ని ప్రారంభించింది. 75శాతం హాజరు నిబంధన తీసుకొచ్చి జనవరి నుంచి జూన్‌కు మార్చింది. దీంతో ఐదేళ్ల పాటు అమలు కావాల్సి పథకాన్ని నాలుగేళ్లు 2019-20, 2020-21, 2021-22, 2022-23 విద్యాసంవత్సరాలకే అమలు చేసింది. తరువాత ప్రభుత్వం మారడంతో 202324 విద్యాసం వత్సరం నిధులు లబ్ధిదారులకు అందలేదు. ఐదేళ్లు అమలు చేయాల్సిన అమ్మఒడి పథకాన్ని నాలుగేళ్లు మాత్రమే అమలు చేశారని టిడిపి నేతలు పదేపదే విమర్శలు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 2023- 24 విద్యాసంవత్సరాన్ని పట్టించుకోవడంలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది. జూన్‌లో పథకం ప్రారంభించడం వల్ల కూటమి ప్రభుత్వం కూడా తాను అధికారంలో ఉండే ఐదేళ్లకు బదులు నాలుగేళ్లే లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉంటుంది. అర్హులు 63.19లక్షలు. ఈ లెక్క ప్రకారం 2024-25 విద్యాసం వత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇందులో ప్రాథమికంగా 69.16లక్షల మంది అర్హులుగా విద్యాశాఖ తేల్చినట్లు సమాచారం. విద్యాశాఖ, ఆర్థిక శాఖ అధికారులు ఇందుకు సుమారు రూ.10,300కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు తెలిసింది. విద్యార్థుల హాజరు శాతం 75 ఉండాలనే నిబంధనను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నిబంధన తీసుకొస్తే లబ్ధిదారులు 69.16 లక్షలే ఉంటారా? తగ్గుతారా? అనేది చూడాల్సి ఉంటుంది. వైసిపి హయాంలో ప్రతి ఏటా ఎంతమందికి అందించారనే సమాచారాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. 2025-26 బడ్జెట్‌లో ఈ పథకానికి నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఏపి ఎంఎల్ఎల పునశ్చరణ తరగతులను ప్రారంభించనున్న లోక్‌సభాపతి ఓం బిర్లా

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ్యులకు సామాజిక,రాజకీయ, రాజ్యాంగ,చట్టసభల గురించి అవగాహన కల్పించేందుకు నిర్దేశించిన ప్రజాప్రతినిధుల పునశ్చరణ తరగతులను లోక్‌సభాపతి ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు తెలిపారు.వారిద్దరు సోమవారం ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా, ఈ నెల 22వ తేదీ నుంచి రెం డు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ శాసనసభ హాలులో ఎమ్మెల్యేల కోసం నిర్వహించనున్న ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించవలసిందిగా ఆయనను కోరారు. ఓరియెంటేషన్ కార్యక్రమం మొదటి రోజు ప్రారంభోత్సవానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరవుతారు. రెండో రోజు ముగింపు కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విచ్చేస్తారు. అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైఎస్సార్సీపీ నేతలు అనడం వింతగా ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. దేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా అని ప్రశ్నించారు. ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసిన అనంతరం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ పై పలు వ్యాఖ్యలు చేశారు.జగన్ చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా అని స్పీకర్ అయ్యన్న ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారని, ఏ రూల్ ప్రకారం జగన్‌కు ఆ అవకాశం ఇవ్వాలి, అసలు ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. జగన్ ప్రతిపక్ష నేత కాదని, అంతే కాకుండా ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైఎస్సార్సీపీకి లేదనేది జగమెరిగిన సత్యమని అన్నారు. కానీ ఇదంతా జగన్‌కు తెలియకపోవడమే బాధాకరమని అన్నారు. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా అని అయ్యన్న చురకలంటించారు. అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చని స్పీకర్ అయ్యన్న తెలిపారు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుందని, సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకురాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. వైఎస్సార్సీపీలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలని, వారి వారి నియోజకవర్గాల సమస్య లను చెప్పుకునే అవకాశం కల్పించాలన్నారు. సభకు వచ్చి సమస్యలపైమాట్లాడాలని జగన్, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలను కోరారు. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పీకర్ పాత్రుడు స్పష్టం చేశారు.



సోమవారం న్యూఢిల్లీలో లోక్‌సభాపతి ఓం బిర్లాకు ఆహ్వానం అందిస్తున్న ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకరు రఘురామకృష్ణరాజు

# గంగకు జన..సాగరం!

>> ముగింపునకు రోజులు దగ్గరవుతున్న కొద్దీ యాత్రీకులు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు. నేవిగేషన్ మ్యాప్‌ల సాయంతో బైకర్లు చేరుకుంటున్నారు. ప్రయాగరాజ్‌కు వెళ్లడం అంటే రెండుమూడురోజులు పట్టేట్లు ఉందని యాత్రీకులు చెపుతున్నారు. నేవిగేషన్‌మ్యాప్‌ల సాయంతో బైకులపై ప్రయాగరాజ్‌నుంచి లక్నోకు ఐదు గంటల్లోనే చేరుకోగలుగుతున్నట్లు చెపుతున్నారు. చిన్నకార్లు, పెద్ద వాహనాల్లో ప్రయాగరాజ్‌కువెళ్లడం ఈ రెండుమూడురోజుల్లో వీలుకాదని సందర్శకులే చెపుతున్నారు. 200 నుంచి 300 కిలోమీటర్లమేర ట్రాఫిక్ నిలిచిపోయిందని అధికారులుసైతం చెపుతున్నారు. వారాంతపు రద్దీవల్లనే ఈ ట్రాఫిక్‌జామ్‌లు వస్తున్నాయని రేవాజోన్ ఐజి సాకేత్‌ప్రకాష్ పాండే చెపుతున్నారు. ప్రయాగరాజ్ యంత్రాంగంతో సమన్వయం .చేసుకుంటూ ట్రాఫిక్‌ను సడలించాల్సి వస్తున్నదని అన్నారు. రెండురోజులుగా వాహనాలునిలిచిపోయాయి. 50 కిలోమీటర్లు దూరం వెళ్లాలంటే 10నుంచి 12 గంటలుపడుతున్నట్లు పోలీసులు చెపుతున్నారు వారణాసి, లక్నో, కాన్పూర్‌లనుంచి ప్రయాగరాజ్‌కు వెళ్లాలంటే 25 కిలోమీటర్లమేర ట్రాఫిక్ జామ్ ఉంది. ఒక్క ప్రయాగరాజ్ నగరంలోనే ఏడుకిలోమీటర్లమేర ట్రాఫిక్‌జామ్ అయిందని పోలీస్ అధికారులు క్లియర్‌చేసేందుకు శతవిధాల కృషిచేస్తున్నారు. ప్రయాగరాజ్ సంగం రైల్వేస్టేషన్‌ను ఈపరిస్థితుల్లో కొనసాగించవద్దని మూసివేయాలని ఆదేశించడంతో స్టేషన్‌ను మూసివేసారు. స్టేషన్ బయట భారీ గుంపులు చేరుకోవడంతో ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్టేషన్‌ను మూసివేసినటుల రైల్వే అధికారి కుల్దీప్ తివారిచెప్పారు. అదనపు డిప్యూటి కమిషనర్ కుల్దీప్‌సింగ్ మాట్లాడుతూ భారీ సంఖ్యలో వాహనాలు మేళా ప్రాంతానికి వస్తుండటం వల్లనే ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని వాహనాలతోనే కుంభమేళాకు అనుమతించడంలేదని ఆయన అన్నారు. సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ యుపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ట్రాఫిక్ రద్దీని నియంత్రించి క్రమబద్ధీకరించడంలో యుపిసర్కారు విఫలం అయిందని నగరంలో నిత్యావసర వస్తువులకు తీవ్ర కొరత ఏర్పడిందని విమర్శించారు. ఇప్పటివకూ అందిన అంచనాలను చూస్తే ఒక్క సోమవారం రోజునే 46 లక్షలమంది భక్తులు పవిత్రస్నానంచేసారు. సుమారు 44 కోట్లమంది ఇప్పటివరకూ త్రివేణి సంగమంలో స్నానమాచరించినట్లు యుపి సర్కారు ప్రకటించింది.

**ప్రయాగరాజ్‌వైపు వెళ్లకండి: మధ్యప్రదేశ్ సీఎం:** ట్రాఫిక్ జామ్‌ల రద్దీకారణంగా రాబోయే రెండురోజులపాటుప్రయాగరాజ్‌వైపు వెళ్లవద్దని మధ్యప్రదేశ్‌ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ యాత్రీకులకు సూచించారు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఇతరరాష్ట్రాల వాహనాలతో రివాంచల్‌తోపాటుప్రయాగరాజ్‌కు సమీపంలోని జిల్లాలపైట్రాఫిక్ ఒత్తిడిపెరుగుతోంది. మరో రెండురోజులు ప్రయాగరాజ్ రూటులో వెళ్లవద్దని ఆయన విజ్ఞప్తిచేసారు. గూగుల్‌లో చెక్‌చేసుకుని రద్దీలేకుంటే ముందుకువెళ్లాలని ఆయన కోరారు. ఏమైనా ట్రాఫిక్ ఇబ్బందులుంటే అనువైన ప్రాంతంలో వేచి ఉండాలని సీఎం అన్నారు. ప్రయాగరాజ్‌రూట్‌లో మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ఈట్రాఫిక్‌జామ్‌ఏర్పడింది. 50 కిలోమీటర్ల దూరానికి 10 నుంచి 12 గంటలు పడుతోంది. జబల్‌పూర్, సివాని, కట్నీ, మైహార్; సాత్నా, రివాజిల్లాల్లో మరింతగా ఈ ట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడుతున్నాయి.

## ఫ్రాన్స్ పర్యటనకు ప్రధాని మోడీ

>> వెళతారు. 12,13 తేదీల్లో అమెరికాలో పర్య టించే మోడీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో సమా వేశం అవుతారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధా లపై చర్చలుజరుపుతారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాద్యతలుచేపట్టిన తర్వాత ఆయన్ను కలి సిన ప్రపంచనాయకులు అతికొద్దిమందిలో ప్రధాని మోడీ కూడా ఒకరు. అంతేకాకుండా కొన్నిరోజులకే అమెరికానుంచి ప్రధానిమోడీకి ఆహ్వానం రావడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విదానం ప్రపంచదేశాలకు మరింత ఆకర్షణీయంగా మారింది.

## ఆ అక్రమ సంస్థలపై ఆరా

>> పంపేందుకు వున్న కన్సల్టన్సీ కంపెనీల గురించి ఆయా రాష్ట్రాల పోలీసు విభాగాల నుంచి ఈడీ వివరాలు సేకరించింది. ఇందులో నిజాయితీగా పనిచేసే సంస్థలు ఎన్ని...? గోల్ మాల్ బాపతు కంపెనీలు ఎన్ని...? అనే వివరాలను కూడా సేకరించసాగింది. విదేశాలకు భారతీయులను పంపుతున్న కన్సల్టన్సీల వివరాలు రాష్ట్రాల నుంచి పూర్తిగా అందిన తరువాత అమెరికాకు భారతీయులను అక్రమంగా పంపిన సంస్థల భరతం పట్టేందుకు ఈడీ నిర్ణయించిందని తెలుస్తోంది. వచ్చే నెల రెండు నెలల్లో ఈ కంపెనీ లపై ఈడీ చర్యలు తీసుకునే వీలుంది.

## త్రివేణి సంగమంలో రాష్ట్రపతి ముర్ము పవిత్రస్నానం

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 10:** ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్‌మేళాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు ఆమెకు అలహాబాద్ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికి ప్రయాగరాజ్‌కు తోడ్కొనివెళ్లారు. కుంభ్‌మేళాలో పవిత్రస్నానంచేసే అదృష్టం లభించిందని పవిత్రమైన త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేయడం అత్యంత అరుదుగా లభించే అవకాశం అని ఈసందర్భంగా ఆమె అన్నారు. పవిత్రస్నానానికి ముందు రాష్ట్రపతి సంగంలో వలసపక్షులను వదిలిపెట్టారు. తర్వాత అక్షయవత్‌వృక్షంవద్ద ప్రత్యేక పూజలునిర్వహించారు. సనాతనధర్మాన్ని ప్రతిబింబించే అన్ని కేంద్రాలను సందర్శించి రాష్ట్రపతి మహాకుంభ్ ఏర్పాట్లపట్ల యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను అభినందించారు. అలాగే బడే హనుమాన్ దేవాలయంలోప్రత్యేక పూజలునిర్వహించారు. డిజిటల్‌మహాకుంభ్ ఎక్సలెన్స్ సెంటర్‌ను కూడా సందర్శించి అదునాతన టెక్నాలజీ సాయంతో మహాకుంభ్ విశేషాలను అందించడంపై ప్రశంసలు కురిపించారు. దేశీయ,అంతర్జాతీయ సందర్శకులకుకూడా వర్చువల్ అనుభవం కలిగించే విధంగా ఏర్పాట్లుచేసారు. రాష్ట్రపతి రాకసందర్భంగా మహాకుంభ్ ప్రాంతం మొత్తం భద్రతను మరింత కట్టుదిట్టం చేసారు. భారత మొదటిరాష్ట్రపతి బాబూరాజేంద్రప్రసాద్ మాత్రమే ఇప్పటివరకూ మహాకుంభ్‌లో పవిత్రస్నానంచేసిన రాష్ట్రపతిగా నిలిచారు.చి



## దక్షిణాది రాష్ట్రాల్లో డి.సిఎం పవన్ పర్యటన

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్రమంగా కోలుకుంటున్నారు.ఈ క్రమంలో ఆయన దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రసిద్ధ దేవాలయాలను సందర్శిస్తున్నారు.ఈనెల 12వ తేదీ నుంచి కేరళ, తమిళనాడులో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పర్యటన. ప్రారంభమతుంది. మొత్తంగా 4 రోజులు పాటు వివిధ దేవాలయాలను పవన్ కళ్యాణ్ సందర్శిం చనున్నారు. ఆయన వరుసగా అనంతపద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుసరామ స్వామి, అగస్త్యజీవసమాధి కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తె సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ప్రత్యేకంగా ఆయా ఆలయాల్లో ఆయన పూజలు చేస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 11-02-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.6.56
పుష్యమి సా.6.33
వర్జ్యం : ఉ.7.54-9.34
దు.ఉ.9.03-9.49, 2) రా.10.51-11.37
శుభసమయం : ఉ.5.30-6.30,
సా.6.30-7.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** అనుకోని ఖర్చులు ఎదురైన అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** పనులలో తొందరపాటు వద్దు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.

**మిథునం:** రుణవత్తిడుల నుండి గట్టెక్కుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వాహనయోగం. వస్తులాభం.

**సింహం:**కుటుంబ సమస్యలు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు. ఖర్చులు అధికం.

**కన్య :** సోదరుల నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు.

**తుల :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ధన, వస్తులాభాలు.

**ధనుస్సు:** కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. బంధువుల కలయిక.

**మకరం:**వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైన పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కుంభం:** నిలకడగా ఉండవు. చోరభయం వుంటుంది. చాలా జాగ్రత్తగా వుండాలి.

**మీనం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

11-02Pg3exHMNWJQEKC.qxd:11-02Pg3exHMNWJQEKC.qxd 1/1/02 7:31 AM Page 1



## ఎయిమ్స్ ట్రామాకేర్‌కు 10 ఎకరాలు కేటాయింపు

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణం కోసం జాతీయ రహదారి పక్కన ఉన్న 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కాలేదు. ఈ కేంద్రం అవసరాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించింది. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఎయిమ్స్‌కు వెళ్లే దారిలో 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే కొలనకొండ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 19లోని మునుగోడు దిబ్బ సమీపంలో 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపారు. ట్రామా కేర్‌నుయుద్ధప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని ఇటీవల ఆయన్ను కలసిన ఎయిమ్స్ నూతన డైరెక్టర్ అహంతేమ్ శాంతాసింగ్‌కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. 2018లో ప్రారంభమైన ఎయిమ్స్‌కు 965 పడకలు మంజూరు కాగా ప్రస్తుతం 650 ఉన్నాయి. వీటి సంఖ్యను పెంచడంత పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందించనుంది.

## మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ కోడ్ వల్ల వాయిదా

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి:** గీత కార్మిక కులాలకు కేటాయించిన మద్యం దుకాణాలకు లైసెన్సులు జారీ కోస సోమవారం నిర్వహించాల్సిన లాటరీ ప్రక్రియ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా 15 జిల్లాల్లో వాయిదా పడింది. కోడ్ అమల్లో లేని 10 జిల్లాల్లో మాత్రం గతంలో ఖరారు చేసిన షెడ్యూల్ ప్రకారం సోమవారమే లాటరీ ద్వారా లైసెన్సుదారుల్ని ఎంపిక చేయనున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ, ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాల పరిధిలోని శ్రీకాకుళం, విజయనదరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం , అనకాపల్లి , తూర్పుగోదావరి కాకినాడ, డా.బి అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి , ఏలూరు , కృష్ణా , ఎన్టీఆర్ గుంటూరు , బాపట్ల పల్నాడు జిల్లాల్లో లాటరీ ప్రక్రియ వాయిదా వేశారు. ఈ జిల్లాల పరిధిలో 202 దుకాణాలకు లాటరీ తీయాల్సి ఉంది. ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు తిరుపతి , అనంతపురం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ ,అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాలోని 137 దుకాణాలకు సోమవారం లాటరీ తీసి లైసెన్సులు కేటాయించనున్నారు.

## విశాఖ-కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు వరకు పొడిగింపు!

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త** రానున్న రోజుల్లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం విశాఖపట్నం-కడప-విశాఖపట్నంల మధ్య నడుపుతున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు వరకు పొడిగించాలని కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులు ప్రతిపాదనలను పై అధికారులకు పంపారు. విశాఖపట్నం నుంచి కడప వరకు వెళ్లే నెంబర్ 17488తిరుమల ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు మధ్యాహ్నం 2గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.25గంటలకు కడప చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కడప నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17487తిరుమల ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు సాయంత్రం 5.40గంటలకు కడప నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ మధ్యకాలంలో రైలు ప్లాట్‌ఫామ్‌ను ఖాళీగా ఉంచడం కంటే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గుంతకల్లు వరకు పొడిగించాలని అధికారులు నిర్ణయించారు. ఈద్వారా రాయలసీమ జిల్లాల ప్రజలకు రాజమండ్రి, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతిల మధ్య రాకపోకలు సాగించేందుకు ఈ రైలు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ పై అధికారులకు ప్రతిపాదనలు పంపారు. వారి నుంచి అనుమతులు రాగానే తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు వరకు పొడిగించనున్నట్లు తెలిపారు.

## తిరుపతి లడ్డూలో వినియోగించిన నెయ్యి సూత్రధారులు ఎవరో తేలాలి

### ఇరవై సూత్రాల అమలు కార్యక్రమాల చైర్మన్ లంక దినకర్

**సచివాలయం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** మహా ప్రసాదం తిరుపతి లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించిన పాత్రదారులు అరెస్టయ్యారని సూత్రదారులను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసేందుకు కల్తినెయ్యి వాడారు, పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని చెడగొట్టే విషపూరిత ఆలోచనలు చేయడం దుర్మార్గం. సిట్ సూత్రదారులను కనిపెట్టి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం. తిరుమల పవిత్ర తను దెబ్బ కొట్టాలనే ప్రయత్నం ఏడుకొండలను రెండుగా మార్చాలనే ఆలోచన చేసిననాడు ప్రారంభమైంది. తిరుమలను ఆధ్యాత్మిక కేంద్రంగా కాకుండా ఆదాయ వనరుగా జగన్ చూసి కుటుంబ సభ్యులను టిటిడి చైర్మన్లుగా నియమించారు.

## శివయ్య పండుగకు రండి

### ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే, ఇఒ ఆహ్వానం



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆహ్వాన పత్రికలు అందిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఇఒ డి.బాపిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుని అభ్యర్థించారు. సోమవారం ముఖ్యమంత్రి నివాసంలో కలసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందించి శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు. ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలను ఘనంగా నిర్వహిం చుటకు శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సారథ్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రసన్నవదనంతో శివయ్య ప్రసాదాలను స్వీకరించారు. ఆయనకు దేవ స్థానం వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

**ఏర్పాట్లు జాగ్రత్త: దర్శనాలపై దృష్టి సారించండి:** శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు సంబంధించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆహ్వాన పత్రికను అందుకున్న వెంటనే పలు సూచనలు చేసినట్లు సమాచారం. శ్రీకాళహస్తీశ్వ రాలయం బ్రహ్మోత్సవాల్లో యువకుడైన సుధీర్‌రెడ్డి శాసనసభ్యుడుగా ఇఒ టి.బాపిరెడ్డికు మొదటి బ్రహ్మోత్సవాలు కాబట్టి జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని సూచించినట్లు సమాచారం. అంతేకాక సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సుదర్శనం ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిసింది. అంతేకాక ఇప్పటి వరకు చేపట్టిన ఏర్పాట్లును, అలాగే చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను 2017లో మీరు సూచించిన మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను సిఎంకు వివరించినట్లు సమాచారం. ఈ నెల 25న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శ్రీకాళహస్తీ శ్వరునికి పట్టువస్త్రాలను అందించుటకు హాజరుకానున్న విషయం విదితమే. ముఖ్యమంత్రిని కలసి వారిలో ఇఒ డి.బాపిరెడ్డి ,డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ హేమామాలిని, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, వేదపండితులు శివప్రసాద్‌శర్మ, ప్రభాకర్ శర్మ తదితరులున్నారు.



## జనసేన నేత వేణుగోపాల్ రెడ్డిచే చదల్లా ఈద్గా ప్రహారీ పనులు ప్రారంభం

**పుంగనూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** కులమతాలకు అతీతమైన సమ సమాజం స్థాపించబడాలని మనుషులంతా ఒకే జాతిగా గుర్తించబడే రోజు ఎంతో దూరంలో లేదని జనసేన నియోజకవర్గ నాయకుడు ఎన్విఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మధ్యాహ్నం ఆయన మండలంలోని చదళ్ళ గ్రామంలో ఈద్గా ప్రహరీ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలందరూ కుల మతాలు వేరైనా ఎంతో ఆప్యాయంగా బంధాలతో పిలుచుకుంటారని అన్నారు. తనకు సమాజంలోని మనుషులు మాత్రమే ముఖ్యమని వారి కులాలు మతాలు అవసరం లేదన్నారు. మసీదు పెద్దలు మాట్లాడుతూ చెదలలోని మసీదుకు ఎటువంటి ఆదాయం లేని స్థితులలో వేణుగోపాల్ రెడ్డి మూడు గదులతో కూడిన వ్యాపార సముదాయాన్ని నిర్మించి ఇచ్చి, మసీదు ప్రగతికి తోడ్పడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను మసీదు పెద్దలు సత్కరించారు. జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి, విరుపాక్షి, నారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి, జివి రమణ, చైతన్య రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ షేర్ల బదలీ కేసు విచారణ మార్చికి వాయిదా

**విజయవాడ.ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** షేర్ల బదిలీ విషయంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ ఎన్సీఎల్టీ విచారణ చేపట్టింది. ఈ కేసులో కౌంటర్ దాఖలుకు విజయమ్మ తరఫు న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను మార్చి 6కి వాయిదా వేసింది. గతేడాది జగన్ హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్లో సరస్వతి కంపెనీలో షేర్ల బదలీకి సంబంధించి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై మరోసారి ఎన్‌సీఎల్‌టీ మరోసారి విచారణ జరిపింది. సరస్వతి పవర్ కంపెనీలో తన పేరు మీద, భార్య భారతి, క్లాసిక్ రియాలిటీ పేరున ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, సోదరి షర్మిల, జనార్ధన్ రెడ్డి అక్రమంగా బదిలీ చేసుకున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వారిపై కేసు వేశారు. సరస్వతి పవర్ ఇండస్ట్రీస్‌లో తమకు మొత్తం 51.01 శాతం వాటా ఉన్నట్లు పిటిషన్ లో పేర్కొన్నారు. భవిష్యత్ లో షర్మిలకు షేర్లను బదిలీ చేసేలా 2019 ఆగస్టు 31న అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.ఆ తర్వాత సరస్వతీ పవర్ లో జగన్‌కు చెందిన సండూర్ పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఉన్న మొత్తం షేర్లు, భారతి డైరెక్టర్ గా ఉన్న క్లాసిక్ రియాల్టీకి చెందిన వాటాలు కలిపి మొత్తం రూ.1.21 కోట్లకు పైగా షేర్లను 2021 జూన్ 2న విజయమ్మకు బదిలీ చేసినట్లు తెలిపారు. షర్మిళ తరఫున విజయమ్మ తన పేరు మీద షేర్లు బదిలీ చేయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈడీ, సీబీఈ కేసులు, కోర్టు వివాదాలు తేలిన తర్వాత మిగతావి బదిలీ చేయాలకున్నట్లు వివరించారు. అనంతర పరిణామాల్లోఇరువురి మధ్య బేధాభిప్రాయాలు రావడంతో ఆస్తి తగాదాలు తలెత్తాయి. షేర్లకు సంబంధించి ఎంవోయూ, గిఫ్ట్ డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు జగన్ పిటిషన్‌లో తెలిపారు. తనకు తెలియకుండానే షేర్ల బదిలీ ఫారాలు, డాక్యుమెంట్లు, సంతకాలు కూడా లేకుండానే వాటి బదిలీ జరగిందన్నారు. ఇది కంపెనీ చట్టానికి విరుద్ధమని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన షేర్ల బదిలీని రద్దు చేసి జగన్, భారతి, క్లాసిక్ రియాల్టీ పేరిట 51.01 శాతం కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలి.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిసిన రామచంద్ర యాదవ్

### - సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి - రాష్ట్ర ప్రగతి, పాలన, రాజకీయ అంశాలపై చర్చ



**పుంగనూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి భాయి పూలేకు ప్రతిష్టత్మాకమైన భారతరత్న అవార్డు ఇవ్వాలని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ దేశ హోం శాఖ మంత్రి అమిత్ షాను కోరారుకోరారు. ఆదివారం రాత్రి ఆయన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, గత ప్రభుత్వ అవినీతి కుంభకోణాలు, అక్రమ కేసుల వ్యవహారాన్ని వెలికి తీయాలని ఆయన కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ కు విజ్ఞప్తి చేశారు. దాదాపు అరగంట పాటు జరిగిన ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ అంశాలు, గత ప్రభుత్వ నిర్వాకాలు, ప్రస్తుత సమస్యలు.. ఇలా అనేక అంశాలపై చర్చించారు.. సావిత్రీభాయి పూలేకు ఆ అవార్డు!! కేంద్ర హోం మంత్రిని కలిసిన వెంటనే ముందుగా ఢిల్లీ ఎన్నికల గెలుపుపై శుభాకాంక్షలు చెప్పి సావిత్రీభాయి పూలేకు భారతరత్న అవార్డు ఇవ్వాలని వినతి పత్రం అందించి, ఆ అవసరాన్ని, ఆవశ్యకతను వివరించారు. జనవరి 3వ తేదీన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని, బీసీవై పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన వేడుకలు, ఆ వేదికపై ఆర్సీవై మాట్లాడిన అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ వినతి పత్రం అందించారు.

అనంతరం రాష్ట్ర అంశాలపై మాట్లాడారు. దీంతో పాటు రాష్ట్ర పరిపాలన, ప్రగతి, ప్రధాన సమస్యలు సహా గత ప్రభుత్వం హయాంలో అనేక వర్గాలపై పెట్టిన అక్రమ కేసులను ఓ సారి విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం విరివిగా నిధులివ్వాలని కోరారు. బిసివై అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ రాష్ట్రంలో ఇటీవల రాజకీయంగా అత్యంత కీలకంగా అడుగులు వేస్తున్న తరుణంలో అమిత్ షాను కలవడం రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారి తీసింది..!

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు: మంత్రి టిజి భరత్



వాసవి కన్యకా పరమేశ్వరిఆలయాన్ని ప్రారంభించిన మంత్రులు టిజి భరత్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు

**రాయచోటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్ నందు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాల యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల సంక్షే మానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో ఆర్యవైశ్యులను పట్టించుకునే వారే లేరని టిడిపి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు పలు రకాలుగా ఇబ్బందులు పడి ఎంతో నష్టపోయారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల, మత ప్రాంత భేదాలు లేకుండా అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి టీజీ భరత్ పిలవంగానే రాయచోటి పట్టణానికి రావ దం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఆయన చేతుల మీదుగా మరిన్ని ప్రారంభించాలని కోరుకుంటున్నా నన్నారు. గాంధీ బజార్లో ఎక్కువ మంది ఆర్య వైశ్యులు ఉన్నారని మీకు ఎటువంటి సమస్య లున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవచ్చునన్నారు. రాబోయే రోజులలో రాయచోటి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఇలాంటి ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు.

## విజయవాడ పశ్చిమ బైపాస్‌కు వంగవీటి మోహాన రంగా పేరు పెట్టాలి

### - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయ వాడ.ఫిబ్రవరి10 ,ప్రభాత వార్త ప్రతినిధి :** విజయ వాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేసారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి లేఖ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి రాసారు. విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని కోరారు. ఈ అంశంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని వైఎస్ షర్మిలా రెడ్డి విజ్ఞప్తి సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం దగ్గరలోని చిన్న అవుటుపల్లి వరకు., 47.8 దూరం గల విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావొచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ 6 వరసల రహదారి ద్వారా విజయవాడ వాసుల ట్రాఫిక్ కష్టాలు కొంతమేర గట్టెక్కుతాయని అన్నారు. ఈ బైపాస్ రహదారికి విజయవాడ తూర్పు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వంగవీటి మోహన రంగా గారు ప్రజలకు చేసిన సేవ అనిర్వచనీయమన్నారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి. అణగారిన వర్గాల సంక్షేమం కోసం వాదించి.. భూమి లేని వారికి భూ పంపిణీ చేయించారన్నారు. ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అన్నారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి "వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారి" గా పేరు పెట్టాలని. షర్మిల కోరారు. ఈ విషయంలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కోరుతున్నాం.

## జగన్ నివాసం వద్ద పోలీసుల రక్షణ చర్యలు



రక్షణ చర్యల ఏర్పాటు దృశ్యం

**విజయవాడ, ఫిబ్రవరి10,ప్రభాత వార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం, ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ నివాసం వద్ద పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు. జగన్ నివాసం పక్కనున్న పార్టీ కార్యాలయం ఎదుట గార్డెన్‌లో ఈ నెల 5న గడ్డి తగలబడి మంటలు చెలరేగాయి. దీనిపై వైఎస్సార్సీపీ నేతలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో తమ నాయకుడి ఇంటి వద్ద కూటమి కార్యకర్తలు బీభత్సం సృష్టించారని ఆరోపించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జగన్ ఇల్లు, కార్యాలయం వద్ద భద్రత కల్పించాలని, ఈ మంటలకు కారకులెవరో గుర్తించి దోషులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు వైఎస్సార్సీపీ వర్గాలు గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా పార్టీ కార్యాలయం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీలను ఇవ్వాలని పోలీసులు ఆ కార్యాలయ సిబ్బందికి నోటీసు ఇచ్చారు. అక్కడ మంటలు ఎలా అంటుకున్నాయి? అది ఆకతాయిల పనా? ఉద్దేశపూర్వకంగా ఎవరైనా చేశారా అనేది తేల్చేందుకు సీసీటీవీ ఫుటేజీలు ఇవ్వాలని తెలిపారు. దీనికి ఆ కార్యాలయ సిబ్బంది స్పందించడం లేదు. జగన్ ఇంటి సమీపంలో జరిగిన అగ్నిప్రమాదం పలు అనుమానాలకు తావిస్తోంది. గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డు పక్కన ఎండిపోయిన మొక్కలకు నిప్పు పెట్టారని అధికారులు భావిస్తున్నారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని నాలుగు రోజుల క్రితం పరిశీలించిన నగరపాలక సిబ్బంది ఎండిపోయిన చెత్తకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్లే మంటలు చెలరేగాయని గుర్తించారు. మంటలు వచ్చిన వెంటనే జగన్ భద్రత సిబ్బంది ఆర్పేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వకుండా వాళ్లే వాటిని ఆర్పడంతో అనుమానాలకు బలం చేకూరింది.

## ఘనంగా గుణదల మేరీ మాత తిరునాళ్ల మహోత్సవాలు

**విజయవాడ, ఫిబ్ర వరి10,ప్రభాత వార్తప్రతినిధి:** విజయవాడ గుణదల మేరీ(లూర్దు)మాత తిరునాళ్ల మహోత్సవాలు ఉదయ కాల ప్రార్థన, సమిష్టి బలిపూజతో ఘనంగా ప్రారంభ మయ్యాయి. రాష్ట్రం నలు మూలల నుంచి మతాల కతీతంగా భక్తులు ఈ ఉత్సవాలకు హాజరయ్యారు. గుణదల పీఠాధిపతి బీషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన రోమన్ క్యాథలిక్ వివిధ పీఠాధిపతులు గుణదల మేరీ మాత వైభవం పై ప్రసంగించారు. ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న భక్తులను ఆశీర్వదించారు. భారీగా హాజరైన భక్తులు గుణదల మేరీ మాత కొండ పైకి చేరుకొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల కోసం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవాడ నగర పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. బేషప్ జోసఫ్ రాజారావు మాట్లాడుతూ 101 వ ఏడాది గుణదల మేరీ మాత వార్షిక మహోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నామని దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆలయ పీఠం మ్యాన్స్ నోరు జనరల్ మువ్వల ప్రసాద్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరగనున్న ఈ వార్షికోత్సవంలో ప్రతిరోజు దివ్య బలి పూజా కార్యక్రమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, లక్షలాదిమంది పాల్గొని ఈ తిరునాళ్ల మహోత్సవాల్లో ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పూజలు నిర్వహించుకునేలా ఆలయ కమిటీ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తుందని తెలిపారు.

## డిఆర్ఎం కార్యాలయంపై మరోమారు సిబిఐ పంజా



డిఆర్ఎం కార్యాలయం ఇమేజ్ ఫోటో

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంపై సిబిఐ మరోమారు తన పంజా విసరబోతుంది. ఈ దఫా ఎవరనేది రానున్న రోజుల్లో తేలిపోనుంది. గత ఏడాది జూలై 4,5,6వ తేదీల్లో అవినీతి ఆరోపణలపై సిబిఐ బృందం అప్పటి డిఆర్ఎం సహా మరికొందరిని అరెస్టు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ అరెస్టులలో డిఆర్ఎం పేషీలో పనిచేసే ఇద్దరు ఉద్యోగులు ఆ సమయంలో తృటిలో తప్పించుకున్నారు. అంతటితో వారు జాగ్రత్తగా ఉండి ఉంటే సరిపోయేది. కానీ పదోన్నతులు, బదిలీలు, క్రమశిక్షణ చర్యలను కుదించడం, ఇతరాత్ర వ్యవహారాలలో అనవసరంగా తలదూర్చి, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులను పైరవీలు చేస్తూ, ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఒత్తిడి తెచ్చి సదరు ఉద్యోగులను లబ్ది చేకూర్చడంతో పాటు తాము సైతం లాభం పడుతుండటంపై సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నెల 7న శుక్రవారం నిర్వహించిన సిసిటిసి పదోన్నతులకు డిమాండ్ ఉండటంతో పాటు పరీక్ష ప్రశ్నాపత్రం కష్టం(టఫ్)గా రావడంతో దీనిని ఆసరాగా చేసుకొని ముందుగా నిర్ణయించిన రేటు కంటే మరో లక్ష/రెండు లక్షల రూపాయలను పెంచడంతో బాధితులు తాము అంత చెల్లించుకోలేమని ఖరాఖండిగా తెగేసి చెప్పేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ వెలువడినప్పుడే ముందుగా బెర్త్ కన్‌ఫార్మ్ చేసుకునేందుకు పలువురు అభ్యర్థులు అడ్వాన్స్ చెల్లించినట్లు సమాచారం.

## అన్నక్యాంటిన్‌కు రూ.6 లక్షల విరాళం

### సిఎంను కలిసి చెక్కు అందించిన రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్



**విజయవాడ,ఫిబ్రవరి10, ప్రభాత వార్తప్రతి నిధి:** అన్నక్యాంటీన్‌కు ది రిటైర్డ్ పవర్ ఇంజనీర్స్ అసోసియేష్ ప్రతినిధులు విరాళం ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో కలిసి రూ.6,66,666ల చెక్కును అందించారు. పేదవాడు పస్తులుండకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నక్యాంటీన్‌లకు విరాళాలు ఇచ్చి దాతృత్వం చాటుకున్న అసోసియేషన్ ప్రతినిధులను సీఎం అభినందించారు. చెక్కు అందించిన వారిలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ జి.పట్టాభిరామారావు, వై.కుమారస్వామి, సెక్రటరీ సాంబశివరావు, ట్రెజరర్ ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, సభ్యులు డీ.టీ నాయుడు, మల్లిఖార్జున రావు ఉన్నారు.


ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్

పెందుర్తి శాఖ

డో.నెం.13-3, లక్ష్మీ నరసాయమ్మ వీధి, సుజాత నగర్, పెందుర్తి - 530051, ఫోన్.0891 - 2549504

(Appendix IV) స్వాధీనత ప్రకటన

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి [illegible]

స్థిరాస్తి వివరణ

[illegible]

తేది : 05-02-2025
ప్రదేశం : పెందుర్తి

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, పెందుర్తి బ్రాంచ్

వార్త

ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

-థామస్ ఫుల్లర్

# కారుణ్య మరణమూ హక్కే!


ఎంతో కాలం జీవచ్ఛవంలా బతికే కన్నా చనిపోవడమే మేలనుకునే వారికి అనాయాస మరణానికి వీలుంది. అది కూడా జీవితం మీద విరక్తి పొందిన వారి కోసమో,సహచరుల సాంగత్యాన్ని భరించలేని వారికో కాదు. వైద్య కారణాలరీత్యా అచేతన స్థితిలో ఉన్నవారు మాత్రమే ఇలాంటి కారుణ్య మరణం కోసం ప్రభుత్వాలను అభ్యర్థించుకోవచ్చు. అయితే అది అంతతేలికైన విషయం కాదు.రోగులకు 'కారుణ్య మరణం' ప్రసాదించే విధానం తొలిసారి కర్ణాటక రాష్ట్రం ఈమధ్యలో అమల్లోకి తెచ్చింది. ప్రపంచ దేశాల్లో బెల్జియం, నెదర్లాండ్స్, కెనడా, స్విట్జర్లాండ్, లక్సెంబర్గ్, కొలంబియా దేశాల్లో చట్టపరంగా కారుణ్య మరణానికి అనుమతిస్తున్నారు. కొన్నిచోట్ల పరోక్ష మరణానికి అవకాశం ఉంది. వాటికి చాలా నిబంధనలను కూడా అమలు చేస్తున్నారు.భారత దేశంలో కూడా ఈ అంశంపై ఎన్నో వాదోపవాదనలు తర్వాత భారత్‌లో కూడా కొన్ని రాష్ట్రాలు అంగీకరించాయి. కేరళ, గోవా, మహారాష్ట్రలు ఇప్పటికే ముందడుగు వేసినా శ్రీకారం చుట్టలేదు. తాజాగా కర్ణాటక ప్రభుత్వం పటిష్టమైన న్యాయ నిబంధనలతో రంగంలోకి దిగింది. వైద్యపరంగా ఎలాంటి చికిత్సల ఉపశమనం లేదని, మరణమే శరణ్యమని భావించిన సందర్భంలో ప్రభుత్వాలు అంగీకరిస్తాయి. సుదీర్ఘకాల అనారోగ్యం తర్వాత ఎలాంటి ఊరట కలగని పక్షంలో,ఇకపై ఆ అనారోగ్యానికి ఎలాంటి చికిత్సలు లేవని నిర్ధారణ జరిపే పలు వైద్యసమీక్షలు జరగాలి. ఈ విషయంలో 2018లోనూ, 2023లోనూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీచేసింది. ప్రభుత్వాలు తగిన చట్టాలు చేసేవరకూ ఇవి అమల్లో వుంటాయని ప్రకటించింది.చావుపుట్టుకల సిద్ధాంతం గురించి చెప్పేవారు ఎవరు ఈ విధానాన్ని అంగీకరించడం అయినప్పటికీ సమస్య చాలా జటిలమైనది కనుక న్యాయనిర్ణయం కూడా ఆ అవసరమైంది. మంచానికే పరిమితమైపోయి రోగులు బాధపడుతూ విపరీతమైన నరకం చూస్తుంటారు. వారికి సేవలందించే ఆత్మీయులకు కూడా వారి వేదన అర్థం చేసుకోలేని పరిస్థితి. వ్యాధి నయమయ్యే అవకాశం లేనే లేదని, వైద్య ఉపకరణాల సాయంతో కోమాలో మంచంపై వెళ్లదీయటం తప్ప బతికి బట్టకట్టేందుకు మరో మార్గంలేదని నిర్ధారణ జరిగినా మరింత యాతన పడుతూ ఉంచడం సరికాదన్నా తరువాతనే కారుణ్య మరణానికి అర్హత ఏర్పడుతుంది. లైంగిక హింసకు గురై కోమాలోకి వెళ్లి చావు బతుకుల మధ్య ముంబైలోని కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆసుపత్రి బెడ్ పై కొట్టుమిట్టాడుతూ దాదాపు 42ఏళ్లపాటు జీవచ్ఛవంలా బతికి 2015లో కన్నుమూసిన అరుణా రామచంద్ర శాన్‌భాగ్ కేసు ఉదంతంలో తొలిసారి ఈకారుణ్యమరణం అంశం చర్చనీయాంశమైంది. దశాబ్దాల తరబడి జీవచ్ఛవంలా రోజులు గడుపుతున్న ఆమె దుర్భర ఆరోగ్య పరిస్థితిని గురించి జర్నలిస్టు పింకీ విరాణి 2009లో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమె అనాయాస మరణానికి అవసరమైన ఆదేశాలివ్వాలని విరాణి ఉన్నతధర్మాస నాన్ని కోరినా ఆస్పత్రి నర్సులు ఆమెకు సేవలు చేసేందుకు ముందుకు రావడంలో ఆ పిటిషన్ తిరస్కరించింది. ఇలాంటి స్థితికి చేరుకున్న రోగులకారుణ్య మరణానికిచట్టబద్ధతను కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించింది. అయితే ఆ తీర్పు అరుణకు పునర్జన్మనిచ్చిందంటూ సేవలుచేస్తున్న నర్సులు ఆమె ప్రశాంతంగా కన్నుమూసేవరకు సేవలు చేశారు. కారుణ్య మరణంపైనే కామన్ కాజ్ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పునిస్తూ 2018లో తొలిసారి మార్గదర్శకాలు రూపొందించింది. ఆ మార్గదర్శకాలను మరింత సరళం చేస్తూ 2023లో మరో తీర్పు వచ్చింది. హుందాగా జీవించే హక్కే కాదు. హుందాగా మరణించటం కూడా రాజ్యాంగంలోని 21వ అధికరణం పరిధిలోకే వస్తుందని ధర్మాసనం తేల్చేసింది.తిరిగి కోలుకునే అవకాశం లేదని, కేవలం వైద్యసాయంతో జీవచ్ఛవాల్లా బతుకీడ్చక తప్పదని గుర్తించిన రోగులకు మాత్రమే ఇది వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది. అలాగే చికిత్స తీసుకునేముందే రోగి ఆప్రక్రియలో ఎదురుకాగల ప్రమాదాన్ని గుర్తించి, ఆ పరిస్థితి ఏర్పడిన పక్షంలో వైద్యాన్ని నిలిపేయటానికి అంగీకారం తెలిపే ముందస్తు డిక్లరేషన్ సంతకం చేయాల్సి వుంటుంది. దానిని బతికి ఉన్నప్పుడు ఇచ్చిన మరణ వాఙ్మూలంగా పరిగణించబడుతోంది. ఒకవేళ అదిరోగి ఇవ్వలేని పక్షంలో వైద్యానికి ముందుఆయన తరఫున కుటుంబంలోని వారు ఎవరైనా ధృవీకరించాలి. ప్రాథమిక స్థాయిలో వైద్యచికిత్సా మండలి బోర్డు తన అభిప్రాయం చెప్పాక, ద్వితీయ స్థాయిలో సెకండరీ బోర్డు మరోసారి పరిశీలించాలి. జిల్లా వైద్యాధికారి ఈ నిర్ణయ ప్రక్రియలో పాలుపంచుకుంటారు. దీన్ని ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ధృవీకరించాలి. ఆమోదించిన పక్షంలో ఆ సంగతిని హై కోర్టు రిజిస్ట్రారికి తెలపాలి. ఇలాంటి అంశంలో కుటుంబ సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరని సందర్భంలో వారితో విడివిడిగా మాట్లాడి ఏకాభిప్రాయానకు చర్చ జరుగుతుంది. ఆపైన తుది నిర్ణయం తీసుకుంటారు. దాని ఆధారంగానే రోగికి ఆక్సిజన్ మాస్క్, వెంటిలేటర్, ఇతరేతర ప్రాణావసర ఉపకరణాలను ప్రతి ఆసుపత్రిలోనూ ముగ్గురేసి సీనియర్ డాక్టర్లతో రెండుబోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇలాంటి విధానాలలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఆ ప్రక్రియలు దుర్వినియోగమయ్యే అవకాశం ఎప్పుడూ ఉండనే ఉంటాయి. రోగి పరిస్థితులపై నిర్ధారణ చాలా ముఖ్యమైన అంశం. ఆ తర్వాతనే కారుణ్య మరణం సాధ్యమవుతుంది.

స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.



జాన్ స్టువర్ట్ మిల్

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్ వైల్డ్

# పాలకుల వైఖరిలో మార్పు అవసరం

**ప్రపంచ దేశాలు కూడా అమెరికా మాదిరిగానే పాలకులు, నీతి,నిజాయితీ, పారదర్శక పాలన, చట్టాల అమలపట్ల ,కఠినమైన నియమ నిబంధనలు, ఆశ్రిత పక్ష పాతం లేకుండా పారదర్శక పాలనచేస్తే, ప్రపంచ దేశంలోని ప్రజలు ఎవరు కూడా తమ దేశం నుంచి ఇతర దేశాలకు వలస వెళ్లరు. మేధోసంపత్తిని అంతా కూడా, తమ దేశం కొరకే ఉపయోగిస్తారు. సమస్య అంతా పాలకుల పాలనలో నే ఉన్నది. ఇది గుర్తెరిగి ఆయా దేశాల పాలకులు, తమ దేశం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, ప్రపంచంలోని దేశాలు ఇతర దేశాల మీద ఆధారపడే పరిస్థితి ఉండదు పాలకులలో మార్పు రానంతవరకు, అమెరికా లాంటి దేశాలకు వలసలు ఉంటాయి. ఇది వాస్తవం.**

తరిగోపుల నారాయణస్వామి

నలభై గంటల ప్రయాణంలో పిల్లలకు తప్ప మిగిలిన అందరి చేతులకు బేడీలు, కాళ్లకు సంకెళ్లు వేశారు. కదలడానికి లేదు. టాయ్లెట్కి వెళ్తామన్నా కట్లు విప్పలేదు. పక్కవారితో మాట్లాడటానికీ ఒప్పుకోలేదు. అక్రమ వలసదారులంటూ సైనిక విమానంలో అమెరికా యంత్రాంగం వెనక్కి పంపిన భారతీయులు వెళ్లబోసుకున్న గోడుఇది. వారి దారుణ అనుభవాలకు అద్దం పట్టిన దృశ్యాలు దేశవ్యాప్తంగా అందరినీ కలచివేస్తున్నాయి. ఆమెరికా ఇంత అమానవీయంగా, అవమానకరంగా వ్యవహరించడమేంటన్న ఆగ్రహావేశాలూ వ్యక్తమవుతున్నాయి. బుధవారం అమృత్‌సర్ నుంచి తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లే. ఆస్తులు తాకట్టు పెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి అక్కడికి వెళ్లారు. అలా ఏ దేశంలోకైనా దొడ్డిదారిలో ప్రవేశించడం సమర్థనీయం కాదు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదు. యుద్ధ ఖైదీల పట్ల అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. అంతమాత్రం మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవి! అక్రమ వలసదారులను ఉపేక్షించేది లేదని అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ హోరెత్తించారు. గద్దెనెక్కిన వెంటనే ఆ మేరకు దూకుడుగా చర్యలకు ఉపక్రమించారు. ఆ క్రమంలో బ్రెజిల్ నుంచి చట్టవిరుద్ధంగా వచ్చిన వారిని బేడీలు, గొలుసులతో సైనిక విమానంలోకి ఎక్కిస్తున్న దృశ్యాలు తీవ్ర దుమారం రేపాయి. అది మానవ హక్కుల ఉల్లంఘనేనంటూ బ్రెజిల్ మండిపడింది. అమెరికా ప్రభుత్వం వివరణ ఇవ్వాలని పట్టుబట్టింది. అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపడంలో ట్రంప్ యంత్రాంగం ప్రవర్తనాతీరును మెక్సికో, కొలంబియా సైతం తప్పుపట్టాయి. అయితే, అమెరికా దురుసుతనంపై భారత ప్రభుత్వం వెంటనే పెదవి విప్పకపోవడం విమర్శలకు తావిచ్చింది. వాస్తవానికి అక్రమ వలసలను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని గత నవంబరులోనే కేంద్రం స్పష్టం చేసింది. అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉంటున్న భారతీయులను తిరిగి స్వీకరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాంటప్పుడు సరైన అనుమతుల్లేకుండా తమ దేశంలో ఉన్నవారిని వెనక్కి పంపడంలో అమెరికా అనాగరిక విధానాలను అనుసరించాల్సిన అగత్యమేంటి? దురహంకార ధోరణులు అగ్రరాజ్య ప్రతిష్ఠను పాతాళానికి దిగలాగుతాయి. ఒకప్పటితో పోలిస్తే అమెరికా వీసా నిబంధనలు కఠినతరం అయ్యాయి.అయినా సరే ఎలాగైనా అక్కడికి చేరాలన్న ఆశతో చాలామంది తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్నారు. ప్యూ పరిశోధనకేంద్రం నివేదిక ప్రకారం అమెరికాకు పోటెత్తుతున్న అక్రమ వలసదారుల్లో మెక్సికో, ఎల్సాల్వడోర్ వాసుల తరవాతి స్థానం భారతీయులదే! 2021 నాటికే ఏడు లక్షలకు పైగా భారతీయులు చట్టవిరుద్ధంగా అమెరికాలోకి ప్రవేశించారని అంచనా. దేశ విదేశాల్లో తిష్ఠవేసిన ఏజెంట్లు ఇలాంటి వారి నిమభ్యపెడుతూ లక్షల రూపాయలు దండుకొంటున్నారు. వాళ్లను నమ్మి అక్రమంగా అమెరికాకు పయనమవుతున్న వారెందరో మార్గమధ్యంలో నరకబాధలు అనుభవిస్తున్నారు. తీవ్రప్రతికూల వాతావరణంలో కొండలు, అడవులు, సముద్రాలను దాటే క్రమంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మూడేళ్ల క్రితం కెనడా, అమెరికా సరిహద్దులో ఒక భారతీయ కుటుంబం అలాగే మంచు సమాధి అయ్యింది. స్థానిక చట్టాలకు వ్యతిరేకంగా డాలర్ల వేటకు బయల్దేరే




వారందరికీ ఈ మేరకు అవగాహన కల్పించాలి. తమ స్వార్థ ప్రయోజనాలకోసం అక్రమ వలసలను ప్రోత్సహిస్తున్న దళారీలను ప్రభుత్వాలు ఎంతమాత్రం ఉపేక్షించకూడదు.ఇక రెండోది గాజా భూభాగాన్ని ఖాళీచేసి అక్కడ నివాసముంటున్న పాలస్తీనీయుల్ని వేరేచోటకు తరలిస్తాడట అమెరికా అధ్యక్షుడు. అలా చేయడానికి అదేమైనా అమెరికా సొంతమా? ఒక సార్వభౌమిక దేశం. ఇజ్రాయెల్ దాడిలో నష్టపోతూ,లక్షలాది మంది అన్యాయంగా నిరాశ్రయులైన దేశం. వీలైతే యుద్ధాన్ని ఆపి, అక్కడి ప్రజలకు సాంత్వన కలిగించాలి. క్షతగాత్రులకు, అమాయక ప్రజలకు మానవతా దృక్పథంతో అందుతున్న సాయాన్ని కూడా అందనివ్వకుండా చేస్తున్న ఇజ్రాయెల్‌కు బుద్ధి చెప్పాలి. అలా చేయకుండా, అక్కడున్న స్థానిక ప్రజలందరినీ కట్టగట్టి ఎక్కడికో పంపించేస్తాననడం దురహంకారం. ఇలాంటి చర్యలవల్ల, ఆలోచనల వల్లనే తీవ్రవాదం, ఫాసిజం లాంటివి పెరిగి ప్రపంచం నష్టపోతుంది. అన్ని దేశాలూ ముక్తకంఠంతో ఖండించాల్సిన వ్యాఖ్యలివి. ఒక దేశపు అధినేత అహంకారం, ఆ దేశంతో పాటు,మిగతా దేశాల్ని కూడా ప్రమాదంలోకి నెట్టేస్తున్నప్పుడు, ఇది తప్పు అని గట్టిగా చెప్పగలగాలి. ఎన్ని దేశాలు స్పందిస్తాయో చూడాలి. నిజానికి వలసవాదం మీద ఆధారపడి అగ్రగామిగా ఏర్పడిన దేశం అమెరికా. కానీ నేటి అధ్యక్షులు ఈ వలస వాదాన్ని వ్యతిరేకించడం ఆశ్చర్యం. ఏ దేశమైనప్పటికీ కూడా, ఆ దేశ నియమ నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా ప్రవేశించడం నేరం. కాకపోతే ఈ విధంగా అవమానీయంగా ఉన్నపలంగా తరలించడం, అతి పురాతన ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన అమెరికాకి మంచిది కాదు. ప్రపంచ దేశపు ప్రజలు అందరూ అమెరికాకే ఎందుకు వెళ్లదలచుకున్నారు అనేది ప్రపంచ దేశాలను పరిపాలిస్తున్న అన్ని దేశాల పాలకులు ఆలోచించాలి. భారతదేశాన్ని తీసుకుంటే అమెరికాకు వలస వెళ్లిన జనాభాలో అగ్రగామిగానే ఉన్నది. మరి చెప్పుకోదగిన స్థాయిలో మన దేశం నుంచి ఎందుకు వలస వెళ్లారు అనేది మన దేశాన్ని పాలిస్తున్న పాలకులు ఆలోచించాలి. ముఖ్యంగా అమెరికాకు వలస వెళ్లడానికి కారణాలు అక్కడ ఎక్కువ స్థాయిలో డబ్బులు సంపాదించవచ్చు. ఎంత మేధస్సు ఉంటే అంత ఎక్కువ సంపాదించవచ్చు. ఎంత శ్రమ చేస్తే అంత ఎక్కువ స్థాయిలో డబ్బులు సంపాదించవచ్చు. మెరుగైన సౌకర్యాలను పొందవచ్చు. విలాసవంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఇలా రకరకాల భావనలతో భారతదేశంలోని అనేకమంది భావించి అమెరికాకు వలస వెళుతున్నారు. ఇది భారతదేశాన్ని పాలిస్తున్న పాలకులు గమనంలోకి తీసుకొని, వలసలను నివారించవలసిన అవసరం ఉన్నది. భారతదేశంలో కూడా ఉన్నతమైన మేధస్సు కలిగిన సమూహానికి మెరుగైన వేతనాలు ఇవ్వాలి. అలాగే 90శాతం వద్ద ఉండవలసిన సంపద, 10 శాతం వద్ద మాత్రమే ఉన్నది. ఇది భారతదేశాన్ని తీవ్రంగా కలచి వేస్తున్న నిజం. ఈ సంపదను వికేంద్రీకరించాలి. అమెరికా లాంటి దేశంలో అలా ఉండడానికి ఆస్కారంలేదు. అందుకే అక్కడ సంపదలో అంతరాలు పెద్దగా ఉండవు. ఇక న్యాయపరంగా ఆలోచిస్తే, అక్కడ చట్టాలు అందరికీ సమంగా వర్తిస్తాయి. భారతదేశంలో న్యాయంలో పెద్ద స్థాయిలో అంతరాలు ఉన్నాయి. పెద్ద స్థాయిలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, ఎంత పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చేసినప్పటికీ వారికి శిక్షలు పడటం లేదు. ఇది ఎంతగా ఆలస్యం అవుతున్నది అంటే జీవితకాల సమయం అని చెప్పవచ్చు. అమెరికాలో అధ్యక్షుని పదవీకాలం అయిన తర్వాత, అతను సామాన్య సమూహంలో కలిసిపోయి జీవనం కొనసాగిస్తారు. భారతదేశం లాంటి దేశంలో అది ఊహకు కూడా సాధ్యం కాని పని. ప్రపంచ దేశాలలో అగ్రగామిగా అమెరికా ఉన్నది అని చెప్పడానికి అనేక కారణాలు చెప్పవచ్చు. ప్రపంచ దేశాలు కూడా అమెరికా మాదిరిగానే పాలకులు, నీతి,నిజాయితీ, పారదర్శక పాలన, చట్టాల అమలపట్ల ,కఠినమైన నియమ నిబంధనలు, ఆశ్రిత పక్ష పాతం లేకుండా పారదర్శక పాలనచేస్తే,ప్రపంచ దేశంలోని ప్రజలు ఎవరు కూడా తమ దేశం నుంచి ఇతర దేశాలకు వలస వెళ్లరు. మేధో సంపత్తిని అంతా కూడా, తమ దేశం కొరకే ఉపయోగిస్తారు. సమస్య అంతా పాలకుల పాలనలో నే ఉన్నది. ఇది గుర్తెరిగి ఆయా దేశాల పాలకులు, తమ దేశం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తే, ప్రపంచంలోని దేశాలు ఇతర దేశాల మీద ఆధారపడే పరిస్థితి ఉండదు పాలకులలో మార్పు రానంతవరకు, అమెరికా లాంటి దేశాలకు వలసలు ఉంటాయి. ఇది వాస్తవం. ●

# పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి!

ఈదునూరి మహేష్

తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. స్థానిక ఎన్నికల కోసం ఇంకా నోటిఫికేషన్ విడుదల కాకపోయినా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం చకచకా చేస్తోంది. మరో పక్క రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల్లో సత్తా చాటేందుకు సమాయత్తం అవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీలను స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి సత్తా చాటాలని చూస్తోంది. టీపీసీసీ చీఫ్ తన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఈ మేరకు దిశానిర్దేశం కూడా చేశారు. పీసీసీ చీఫ్ భాధ్యతల అనంతరం మొదటిసారి ఎన్నికలు కావడంతో స్థానిక ఎన్నికలను ఆయనతోపాటు సిఎం రేవంత్, తదితర మంత్రులు, ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు సవాల్‌గా స్వీకరిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు సైతం స్థానికపోరులో ఎలాగైనా అధికార పార్టీని చిత్తుచేస్తూ, గ్రామాల్లో ఆయా పార్టీల జెండాలను ఎగిరేసేందుకు తగ్గట్టుగానే పన్నాగాలు పన్నుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నాయకత్వంపై దృష్టి సారించారు. గ్రామ స్థాయిలో ఆర్థికంగా, సామాజికంగా బలమైన నాయకుడు ఎవరనే విషయంలో సర్వే కూడా చేయిస్తున్నారు. బలమైన నాయకుడు, ప్రజాదరణతోపాటు ఆర్థికంగా బలమైన నేత ఏపార్టీలో ఉన్నా పర్వాలేదనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నారు. గెలుపు గుర్రమని భావిస్తే చాలు వారిని తమవైపు లాక్కోవాలనే ఆలోచనతో పావులు కదుపుతున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పరిస్థితి కొంత దయనీయంగా ఉన్న తమపార్టీ నుంచి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నవారిని అడ్డుకునే ప్రయత్నంలో విఫలమవుతోంది. పార్టీ మారకుండా అడ్డుకునే స్థోమత లేక చేతులెత్తేస్తోంది. అధికారంలో లేనిపార్టీలో ఉంటే ఐదేళ్లపాటు ఏం చేయలేమని, పదేళ్లు వెనకబడిపోతామనే భావనతో సాధారణ కార్యకర్త కూడా ఆలోచిస్తున్నాడు. ఇది బీఆర్ఎస్‌ను దారుణంగా దెబ్బతీస్తోంది. రాష్ట్రంలో అధికారంలో లేని పార్టీతో ఇంకా కొనసాగితే స్థానిక ఎన్నికల అవకాశాన్ని చేజార్చుకున్నట్లే అవుతుందనే భావనతో ఆశావహులున్నారు. ఇంకా బీఆర్ఎస్‌లోనే కొనసాగితే గ్రామస్థాయిలో అధికారం దక్కకుండా పోతుందనే భావనతో పార్టీలు మారేందుకు జంప్ జిలానీలు ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే అవకాశం దక్కితే పోటీ చేయవచ్చని, అదృష్టం బాగుంటేఎన్నికల్లో గెలవొచ్చనే తరహా ఆలోచనలు చేస్తున్నారు. ఒకవేళ పోటీ చేసే అవకాశం రాకపోయినా, పోటీ చేసి గెలవక పోయినా పార్టీలో అభివృద్ధి పనుల కాంట్రాక్టులు, అధికార పార్టీని అడ్డం పెట్టుకుని దందాలు,పైరవీలు, సెటిల్మెంట్లు ఒకటేమిటి అన్నీ చేయవచ్చనే ఆలోచన చేస్తున్నారు. అందుకే చాలా మంది అధికార పార్టీవైపే అడుగులేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చేవారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ముందు ఆచితూచి చేర్చుకోవాలని ఉమ్మడిజిల్లా నాయకత్వం అధిష్టానానికి సూచిస్తోంది. స్థానిక ఎన్నికల సమయంలో కొత్తగా చేరినవారితో అప్పటికే పార్టీలో ఉన్న పాతకేడర్‌తో పడకపోతే లాభంకన్నా నష్టమే ఎక్కువగా ఉంటుందన్న అభిప్రాయాన్ని జిల్లా నాయకత్వం అధిష్టానానికి నివేదిస్తుం ది. ఈ సమస్యలన్నీ అధిగమించి ముందుకెళ్లాలనే ఆలోచనతో కాంగ్రెస్‌పార్టీ దూకుడుగా ముందుకెళ్తోంది. స్థానిక ఎన్నికల్లో గతంలో పోటీ ద్విముఖంగా ఉండేది. కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో మూడు పార్టీలు బలంగానే ఉన్నాయి. దీంతో పోటీ అన్ని చోట్లా త్రిముఖంగా జరిగే అవకాశాలే ఉన్నాయని రాజకీయానుభవం ఉన్న సీనియర్లు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానికంలో పోటీ చేస్తే ప్రభుత్వ వ్యవస్థలన్నీ సహకరిస్తాయనే నమ్మకం కూడా ఆశా వాహకులకు ఉంది. ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లపాటు ఆశావహులు ప్రతి ఎన్నికల్లో ప్రత్యక్షంగా చూసిన సందర్భాలున్నాయి. ఆ అనుభవాన్ని బట్టి వ్యవస్థల సహకారంపై కూడా నమ్మకం పెట్టుకుంటున్నారు. ●

# ప్రజావాక్కు



## ఆచితూచి పరిశీలించాలి

**ముఖ్యమంత్రి** ప్రకటించిన ర్యాంకులు వారి వారి పనితీరుని బట్టి అయితే వాటి నిర్ధారణ ఫైల్స్ క్లియారెన్స్ బట్టి నిర్ణయిస్తే కొన్నిసందేహాలకు దారితీసేఅనుమానం కలుగకమానదు. ప్రధానశాఖలైన అర్థిక, హోమ్,ఐటి పారిశ్రామిక శాఖలకు చాలా విషయాలలో ఆచితూచి పరిశీలించి వనరుల సేకరణ డిసైషన్ తీసుకోవడం, తరువాత,ఈ శాఖలకు వేరొక శాఖలతో సంబంధం ఉండడం వల్ల ఫైళ్ల మూమ్మెంట్‌లో చాలా సమయం తీసుకొనుట జరుగుతుంది. అందువల్ల ఈ ర్యాంకుల నిర్ణయాలలో కొంత ఆయా శాఖమాత్యులకు సరైన పద్ధతులలో జరిపి ర్యాంకులు పెడితే సమంజసమేమో అనునది విద్యావేత్తలలో, రాజకీయ విశ్లేషకులలో అనుమాన బీజంవచ్చి విమర్శల వెల్లువ రావడానికి అవకాశం వుంది.ప్రభుత్వం ఆలోచించాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## వ్యాపార కేంద్రంగా తెలంగాణ

**తమిళనాడు** మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల పోటీని తట్టుకొని తెలంగాణలో పసుపు బోర్డ్ ఫామ్ చేయడం గొప్ప విషయం. ఆ బోర్డ్ సాధించడంలో సంవత్సరాల పోరాట ఫలితం ఉంది. అంత మాత్రమే కాదు దేశంలో పండే పసుపు ఉత్పత్తిలో 30శాతం తెలంగాణనుండే వస్తున్నది. దేశవ్యాప్తంగా చూసినప్పుడు 70 శాతం పసుపు ఉత్పత్తి మన దేశమే ప్రపంచంలో చేస్తుంది. ఇకపోతే ఈ బోర్డ్ రావడంవల్ల పరిశోధన ఎగుమతులు మద్దతుధర స్థిరీకరణ సాధ్యం అవుతుంది. కొత్తవంగడాలు సృష్టి జరుగుతుంది.దానివల్ల ఉత్పత్తిఉత్పాదకత పెరుగుతుంది. ఉత్తర తెలంగాణ ఒక వ్యాపార కేంద్రంగా తయారు అవుతుంది.

- భారత అవినాష్, జనగామ

## ఆర్థిక మోసాలు

**గ్రామాలలో** అమాయకులైన ప్రజలను కొంతమంది ఆర్థిక మోసాలు చేస్తున్నారు. మాయమాటలతో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేల రూపాయలు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండ మాకు ఉంది అని పనులు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు.అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు.ఇట్టి సమస్యలపై పోలీస్ స్టేషన్ లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి.

-కె.రామారావు, నల్గొండజిల్లా

## పల్లెల్లో ఊపందుకోనున్న రాజకీయం

**రాష్ట్ర** ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి.. ఎన్నికల రంగంలోకి దూకేందుకు స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారు.సర్పంచ్,ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఔత్సాహికులు తమవ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన వెంటనే పల్లెల్లో మళ్లీ రాజకీయం ఊపందుకోనుంది. ఒకవైపు ప్రజల్లో ఉంటూ,వారిసమస్యల పరిష్కారానికి నాయకులు, యువకులు చొరవ చూపుతున్నారు. పంచాయతీ, మండల, జిల్లాపరిషత్ ఎన్నికల్లో పోటీకి యువత ఉత్సహంచూపుతోంది.ముఖ్యంగా మొదట జరిగేసర్పంచ్ ఎన్నికలపై ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఆయాపార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు,ఏపార్టీలో సభ్యత్వంలేని వారుకూడా ఆయాపార్టీలమద్దతు కూడగట్టి పోటీ చేయాలనే ఆసక్తితోఉన్నారు.

-సింగు లక్ష్మీనారాయణ, కాటారం, జయశంకర్ భూపాలపల్లి

## ఎన్నాళ్లీ అజ్ఞానం

**నేడు** సినిమాలు, టీవీ చానల్స్, యూట్యూబ్ చానల్స్, పత్రికలు, రేడియో మొదలగు ప్రసారసాధనాలన్నీ కూడా ప్రజలను చైతన్యపరచడానికి,ప్రజలలో ఉన్నఅజ్ఞానాన్ని, మూఢనమ్మకాలను తొలగించి సమాజాన్ని ఎంతో ముందుకు నడపడానికి ఉపయోగపడాలి. అయితే దీనికి భిన్నంగా ప్రసార సాధనాలు అన్నీ వ్యవహరిస్తూ జ్యోతిష్యం, రంగురాళ్ల, యంత్రాలు, తాయెత్తులు, మంత్రాలు,తంత్రాలు,పూజలు, వ్రతాలు,ప్రార్థనలు, దొంగ స్వామీజీల గురించి ప్రచారం చేస్తూ అజ్ఞానాన్ని ప్రజల మస్తిష్కాలకు ఇంజెక్షన్‌గా ఇస్తున్నాయి. సమాజాన్ని ఎంతో వెనక్కి నెట్టేస్తున్నాయి. ఇకనైనా ఈ తీరు మారాలి.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళంజిల్లా

## తప్పుడు ప్రచారం

**సింధూ** నాగరికత 8000 సంవత్సరాలు ప్రాచీనమైనదని 2016 లో ఐఐటి ఖరగ్ పూర్‌కి చెందిన డా. అనింద్య సర్కార్ రేడియో కార్బన్ డేటింగ్ పద్ధతి ద్వారా నిరూపించారు. 900 ఏళ్ల వర్షాభావ పరిస్థితుల వలన సింధూ నాగరికత క్షీణించినది. అయితే సింధూ నాగరికత అంతరించి పోలేదు. ప్రజలు పట్టణాలనుండి గ్రామాలకు వలస వెళ్ళారు. సింధూ నాగరికత 5000 సంవత్సరాలు ప్రాచీనమైనదని పాఠ్య పుస్తకాల్లో తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పాఠ్య పుస్తకాల్లో సరైన సమాచారం అందించాలి.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, తిరుమలగిరి సాగర్, నల్లగొండ జిల్లా

# ఢిల్లీ గెలుపుతో దక్షిణాదిపై కమలం దృష్టి!

సురేష్ కశ్యప్

దేశ రాజధానిలో కమలం వికసించడంతో ఇక యావత్ భారత దేశంలో కాషాయం అంకురించాలని ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో కమలం కల్పవృక్షంగా సుస్థిరస్థానం, 2029నాటికి అధికారపీఠం అధిరోహించి తీరాలని దానికి ఈ ఢిల్లీతీర్పు స్పూర్తిగా ప్రతి కార్యకర్త సమాయత్తం కావాలని కమల దళపతులు ఆశిస్తున్నారు. ఈ పీఠంతో బిజెపి స్వీయ సారథ్యంలో 9రాష్ట్రాల్లో, మిత్రపక్షాల కూటమిగా 12రాష్ట్రాల్లో అధికారం చెలాయిస్తోంది. అయితే ఈశాన్య భారతం, మధ్య భారతంలో బిజెపి పతాకం రెపరెపలాడుతున్నా, దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు,కేరళలో మాత్రం ఉనికి చాటుకోలేక పోతోంది.అందుకే వచ్చే 2029నాటికి ఈ నాలుగు రాష్ట్రాల్లో ఎక్కడో ఒక్క చోటైనా గట్టిగా పట్టుపట్టాలని పీఠం కైవసం చేసుకోవాలని తీవ్రంగా పకడ్బందీగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది. బిజెపికి జాతీయ స్థాయిలో గాట్టిగా పోటీ ఇచ్చే కాంగ్రెస్ అంతర్గత అసమానతల వల్ల బాగా బలహీన పడిపోయిందని ఈ ఢిల్లీ ఎన్నికలు నిరూపించాయి. ఇక స్థానిక పార్టీలలో నెలకొన్న లోపాలు, కొన్ని పాపాలు బిజెపికి బలాన్ని పెంచుతున్నాయి. భాజపాలో చక్రం తిప్పే పెద్దలంతా బలంగాఉన్నారు. ఐనా అక్కడక్కడా ఉన్న అంతరంగిక విభేదాలను బేరసారాలతో బుజ్జగించితమ బరిలోనే గిరిగీసి కూర్చోపెట్టుకున్నారు. అందుకే ఉత్తర భారతానికి ఊతం ఇచ్చే దక్షిణ భారతాన్ని ప్రణాళికా బద్ధంగా పావులు కదుపుతున్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులను, ముగ్గురు గవర్నర్లను,9 మంది ఎం.ఎల్.ఏలను 4 ఎంపిలను వేలాది మంది కార్యకర్తలను సంపాదించుకుంది. ఇక్కడ ఉన్న అధికార పక్షం కాంగ్రెస్‌తో పెద్ద ఇబ్బంది లేదు. కారణం వాళ్ళల్లో వాళ్లకే అనేక లుకలుకలు. ఇక తెలంగాణ సాధించి చరిత్ర సృష్టించిన పదేండ్ల పాటు చక్రం తిప్పిన బిఆర్ఎస్ స్వీయ నిరంకుశత్వం పొరపాట్లతో అధికారానికి దూరమైన కేంద్ర ప్రభుత్వ వలయంలో చిక్కుకుంది. అయినా ప్రజల్లో తిరిగి విశ్వాసాన్ని పొందుతోంది. వచ్చే ఎన్నికల్లో తిరిగి పట్టు సాధించాలంటే భాజపా అండ దండ ఉండాలని భావిస్తోంది. అదే నిజమైతే ఇక్కడ బిజెపి మరింత పెరుగుతుంది. అధికారంలో అర్ధభా గాన్ని అయినా అందుకుంటుంది. ఇక ఆంధ్రాలో బిజెపి పెద్దగా విస్తరించకపోయినా పొత్తులతో తమ విత్తుమొలకెత్తు కుంది. గతంలో పాలించిన వైఎస్ఆర్‌సిపికి కేంద్రంతో సత్సంబంధాలు ఎంతో జాగ్రత్తగా కొనసాగించినా ఆపార్టీ అధికా రంలోకి వచ్చిన మొదటిరోజు నుండే టిడిపిపై అనుసరించిన తీరు వార్ని గట్టిగా దెబ్బకొట్టింది. ఎన్ని ప్రజాసంక్షేమ పథకాలను తీసుకొచ్చినా అధికారానికి బహుదూరం చేసింది. దానికి తోడు తోడ పుట్టిన సోదరి పోరు, జగన్ అండ్ టీమ్‌ను టెర్మినేటర్ చేసింది. ఈ అవకాశాన్ని మూడు పార్టీలు ముఖ్యంగా టిడిపిఅధినేత రాజకీయాల్లో అపర చాణిక్యుడు చంద్రబాబునాయుడు ఎంతో చతురతతో జనసేనను పక్కనే పెట్టుకుని చాలాచక్కగా చక్రంతిప్పి బిజెపితో బంధాన్ని బలీయం చేసి అఖండ విజయంతో తిరిగి అధికారాన్ని సాధించారు బాబు. పవన్ కళ్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రి స్థానం మరి కొంతమందికి మంత్రివర్గంలో స్థానం, భాజపా సభ్యులకు మంత్రివర్గంలో స్థానంకల్పించి తన పీఠానికి గట్టి పట్టు ఉండేలా జట్టుచుట్టుకున్నారు. ఆవిధంగా ఆంధ్రాలో బిజెపి, టిడిపితో, జనసేనతో కలిసిఅధికారంలో భాగమైంది. అయితే అందరూ పైపైకి నవ్వులపువ్వులువిరబూయిస్తున్నా, అంతరంగికంగా అలకలు చురకత్తుల్లా పదునుతో అదను కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ ప్రస్థానంలో జనసేనాని అపర ప్రేక్షకాదరణ ఉన్న నటుడు పవన్‌కళ్యాణ్ ప్రధాని మోడీ మనస్సు దోచుకున్నాడు. ప్రధానికి అత్తంతఇష్టులలో పవన్ రెండోమూడో స్థానంలో ఉన్నాడు అనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. ఈ బంధాన్ని మరింత బలీయం చేయడంకోసం పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని దగ్గరపెట్టుకుంటున్నారు బిజెపిపెద్దలు. ఇప్పటికే ఉత్తరభారతంలో అనేక మంది తెర తారల్ని అమితాబ్, అక్షయ,కంగనా, హేమమాలిని, సైఫ్, సల్మాన్, షారుక్‌ఇలా అనేకమందిని తమదారికి తెచ్చుకున్న బిజెపి దక్షిణాన తమిళనాడులో సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ప్రస్థానం ఆరంభంలోనే తమ అధీనంలోకి ఆహ్వానించారు. కేరళలో సురేష్ గోపికి కేంద్రంలో మంత్రి పదవిఇచ్చారు. ఇకతెలుగు రాష్ట్రాల్లో గతంలోనే తెర తారలతీరు తెన్నులు గమనించి,మోహన్‌బాబు, జూఎన్టీఆర్, నితిన్, ఇలా ఒకళ్లు ఇద్దరితో సంప్రదింపులు జరిపినా ప్రక్కన పెట్టారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ అగ్రజుడు సినీరంగానికి పెద్ద దిక్కుఅయినమెగాస్టార్ చిరంజీవిని తమకు దగ్గర చేర్చుకోవాలని పూర్తిస్థాయిలోచక్రం తిప్పుతున్నారు. చిరంజీవికి రాజ్యసభ సభ్యుడిగా స్థానం కల్పించి కేంద్రమంత్రిగా పదవి కట్టబెట్టాలని లేదా గవర్నర్‌గా నియంచాలని ఆలోచిస్తుందని సమాచారం. అందుకే ప్రధాని మోడీపాల్గొన్న కొన్ని కార్యక్రమాల్లో చిరంజీవి పాల్గొంటున్నారు. ఏదో చేయాలని వచ్చి ప్రజారాజ్యం పెట్టి విఫలమై కాంగ్రెస్‌కు చిక్కి పదవిచేపట్టినా ఆశించిన స్థాయిలో విజయ కేతనం ఎగుర వేయలేదని ఎప్పటినుండో ఆవేదనలో ఉన్న పవన్ తన అన్నను అత్యున్నత స్థానంలో చూడాలన్న కోరిక తీరచవచ్చు. చిరంజీవి రాజకీయాల్లో తిరిగి దేశంలో మరో పెద్దస్థానంలో ఉంటే అది అందరికీ ఆమోదయోగ్యమే. దాదాపు అందరూ ఆయనను అనుసరించేవాళ్ళే. ఇప్పటికే తన మరో అన్న నాగబాబుకు వచ్చేమార్చిలో ఎంఎల్‌సిగా తీసుకొని మంత్రివర్గంలో స్థానం కల్పించడానికి కూటమి ఒప్పుకుంది.అదే జరిగితే జన సేనాని బిజెపి గీసినబరిలో ఉండక తప్ప దు.అలాగే గత మన్ కీబాత్ లో అక్కినేని నాగేశ్వరరావు సినీ రంగానికి చేసిన సేవలను కొనియాడారు మోడీ దానికి కృతజ్ఞతగా నాగార్జున అండ్ ఫ్యామిలీ ప్రధానిని కలిశారు. ఈ దిశగా సినీ రంగాన్ని బిజెపి దగ్గర చేసుకుంటోంది. ●




మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఒత్తిడికి విద్యార్థులు తలొగ్గకండి..

## సమయపాలనతో ముందుకు సాగాలి

## 'పరీక్షాపే చర్చా' గోష్ఠిలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపేందుకు ఏటా ప్రధాన మంత్రినరేంద్రమోడీ నిర్వహించేపరీక్షాపే చర్చా కార్యక్రమం సోమవారం కూడా జరిగింది. ఈ చర్చకు సంబందించిన విడియోను ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ఢిల్లీలోని సుందరవనంలో ఈ పరీక్షాపే చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై వివరించే మోడీ ఈసారి భిన్న రీతిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ చర్చా గోష్టికోసం 3.15 కోట్లమంది రిజిస్టరుచేసుకోగా వారిలో 19.80 లక్షలమంది టీచర్లు, 5.20 లక్షలమంది తల్లితండ్రులున్నారు. నేరుగా మాత్రం 36 మంది మిగిలినవారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. సుందరవనంలో విద్యార్తులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనుషులమని ఒకదగ్గరే గిరిగీసుకుని ఉండకూడదని సూచించారు. ఒత్తిడిమీదకాకుండాచదువుపై దృష్టిసారించాలని స్టేడియంలో వీక్షకులు కేకలు వేస్తూ కేరితలు కొడుతూ ఎంతగా శబ్దాలుచేస్తున్నా బ్యాటర్‌దృష్టిమాత్రం బంతిపైనా ఉంటుంది. అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైన మాత్రమే దృష్టిపెట్టాలని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రతివిద్యార్థికి భిన్నమైన ప్రతిబ ఉంటుందని, కొంతమంది చదువులోఉందుంటారు. మరికొందరికి డ్రెస్సింగ్‌స్టైల్ ఉంటుందని, విద్యసమగ్ర అభివృద్ధికి ఉద్దేశించిందని విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదన్నారు. తమ అభిరుచులవైపు మళ్లేందుకు విద్యార్థులకు స్వేఛ్ఛ అవసరమని పరీక్షలే సర్వస్వం అన్న భావనలో ఉండకూడదన్నారు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదని, వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలని, వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాని చిన్నారులు టీచర్లకు మోడీ సూచించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను ప్రధాని ఉదహరిస్తూ సచిన్‌కు చదువుకంటే ఆటలమీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన ఆతడి తల్లితండ్రులు ఆదిశగా ప్రోత్సహించారని ప్రధాని గుర్తుచేసారు. అన్నింటికంటే సమయపాలన ముఖ్యమని రేపు మీరు ఏంచేయాలనుకుం టున్నారో ఒక కాగితంపై రాసుకోవాలని ఏపనికోసం ఎంత సమయం వెచ్చించాలోకూడా నిర్ణయించుకోవాలన్నారు. ఇష్టమైన సబ్జెక్టుకు ఎక్కువ సమయం ఇష్టంలేనివాటికి తక్కువ కేటాయించకూడదని అందుకు భిన్నంగాపనిచేయాలన్నారు. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించాలని సలహా ఇచ్చారు. స్నేహితుల్లోమంచి లక్షణాలు గమనించాలని దానివల్లప్రతిపనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగు తుందన్నారు. ఇక స్నేహితుల కష్టాలను అర్థంచేసుకునేందుకు వారితోమాట్లాడాలన్నారు. కేరళ విద్యార్థి ఆకాంక్ష ప్రధానిమోడీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావని అడిగారు. నాకు హిందీ అంటే చాలా ఇష్టం నేనొక కవితనుకూడా రాసాననిచదివివినిపించింది. మీరు ప్రధానికాకపోయి ఉంటే ఏమంత్రిత్వశాఖ తీసుకుంటారని ఒక విద్యార్థి మోడీని ప్రశ్నించాడు. అందుకు మోడీ బదులిస్తూ నైపుణ్యాభివృద్ధిశాఖ అంటేనే ఆసక్తి అని బదులిచ్చారు.

## మంచినీళ్లు లేవుగానీ.. సైకిళ్ల కోసం ట్రాక్‌లా?

## మండిపడ్డ సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** సైకిళ్ల కోసం దేశంలో ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ అభ్యర్థనపై కాస్త మండిపడింది. మురికివాడలోని ప్రజలకు తాగేందుకు శుద్ధజలాలు లేవని, అలాంటి సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు కావాలని కోరుకుంటున్నారా అంటూ వ్యాఖ్యానించింది. అనేక రాష్ట్రాల్లో రోడ్లపై సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయని దేశవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని కల్పించాలంటూ ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం ఒకసారి మురికివాడకు వెళ్లి చూడండి. వారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోండి. కనీస సౌకర్యాలు ఉన్నాయో లేవో చూడండి. ప్రజలకు ఇళ్లు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద డబ్బులేదు. తాగేందుకు శుద్ధ జలాలు లేవు. అలాంటి సైకిల్ ట్రాక్‌ల గురించి పగటి కలలు కంటున్నారు అని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. మనం ఎలాంటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. వాటిపై ఒకసారి పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉద్దేశాన్ని గుర్తు చేసుకోండి. తాగేందుకు సరైన నీటి సౌకర్యంలేదు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. కానీ మాకు మాత్రం సైకిల్ ట్రాక్‌లు కావాలా? అంటూ సుప్రీం కోర్టు ప్రశ్నించింది.

# శిథిల గాజా అతిపెద్ద రియల్ ఎస్టేట్ సైట్

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 10:** గాజా అతిపెద్ద రియల్ ఎస్టేట్ సైట్ అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాం శమయ్యాయి. సూపర్ బౌల్ వీక్షించేందుకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'గాజాలోకి ప్రజలను తిరిగి అనుమతించడం అతిపెద్ద తప్పుగా భావిస్తు న్నారు. హమాస్ తిరిగి బలోపేతం కావాలని నేను అనుకోను. గాజాను ఓ పెద్ద రియల్ ఎస్టేట్ సైట్‌గా నేను భావిస్తున్నారు. దానిని అమెరికా స్వాధీనం చేసుకొని.. ఏమాత్రం తొందరల ేకుండా.. మెల్లగా అభివృద్ధి చేస్తుంది. అదే సమ యంలో పశ్చిమాసియాలో శాంతిని తీసు కొస్తుంది' అని పేర్కొన్నారు. ఆ శిథిల ప్రదేశాన్ని చదునుచేసి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఐరాస లెక్కల ప్రకారం ఇజ్రాయెల్ హమాస్‌పై చేపట్టిన యుద్ధం దెబ్బకు దాదాపు 90 శాతం మంది గాజా వాసులు ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. వారి గురించి ట్రంప్ ప్రస్తా విస్తూ పాలస్తీనా వాసులకు పశ్చిమాసియాలోని దేశాలు అందమైన ప్రదేశాల్లో ఇళ్లను నిర్మిస్తాయన్నారు.

అమెరికా గాజాను స్వాధీనం చేసుకోవాలనే ఆలో చనను గత వారం తొలిసారి ట్రంప్ బయట పెట్టారు. నాడు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తో కలిసి మాట్లాడుతూ తాము ఆ ప్రదేశాన్ని స్వాధీనం చేసుకొని సుందరతీరంతో ఉన్న ఓ వెకేషన్ ప్రదేశంగా (రివేర) అభివృద్ధి చేస్తామని వ్యాఖ్యానించారు. నాడు నెతన్యాహు కూడా దీనిని ఓ విప్లవాత్మక, సృజనాత్మక ఆలోచనగా అభివర్ణించారు. మరోవైపు హమాస్ మాత్రం ట్రంప్ ఆలోచనలను తీవ్రంగా తప్పుపట్టింది. 'కొనుగోలు చేసి అమ్మడానికి గాజా స్థిరాస్తి కాదు. అది మా పాలస్తీనాలో విడదీయలేని భాగం' అని పేర్కొంది. నాడు ట్రంప్ ప్రకటనతో వెంటనే శ్వేతసౌధం రంగంలోకి దిగి నష్టనివారణ చర్యలు చేపట్టింది. ప్రతినిధి కారోలైన్ లెవెట్ దీనిపై స్పందిస్తూ ట్రంప్ వ్యాఖ్యల అర్థాన్ని వివరిం చారు. తాత్కాలికంగా మాత్రమే పాలస్తీనీయు లను ఇతర ప్రాంతాలకు మారుస్తామన్నారు. 'మా మిత్రదేశాలైన ఈజిప్ట్, జోర్డాన్‌లు శరణా ర్థులకు ఆశ్రయం ఇస్తాయని ఆశిస్తున్నాను. అప్పుడే వారి ఇళ్లను మేము పునర్నిర్మించగలం. వారిని తాత్కాలికంగా మాత్రమే గాజా నుంచి బయలకు తరలిస్తారు. అలాగని అమెరికా ప్రజల సొమ్మును ఇక్కడ పెట్టుబడిగా పెడతారని అర్థం కాదు. ఈ ప్రాంతంలోని మా భాగస్వాములతో ఆయన ఓ ఒప్పందం చేసుకొంటారు' అని ఆమె వెల్లడించారు. కానీ,ట్రంప్ మళ్లీ గాజాను రియల్ ఎస్టేట్ సైట్‌గా పేర్కొనడం, పాలస్తీనీయులను తిరిగి రానీయమని చెప్పడం గమనార్హం.

## ఇన్వెస్టర్లకు రూ.6 లక్షలకోట్ల నష్టాలు

### సెన్సెక్స్, నిఫ్టీలకు డొనాల్డ్ ట్రంప్ షాక్



**ముంబయి,ఫిబ్రవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్,నిఫ్టీలకు భారీ నష్టాలు ఎదురయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలు రావడంతో వరుసగా నాలుగోరోజు కూడా మార్కెట్లు నష్టపోయాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌చేసిన వ్యాఖ్యలుసెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 700 పాయింట్లునష్టపోయింది. అదేవిధంగా 50 షేర్ నిఫ్టీ కూడా 23,400 దిగువకు చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదయిన కంపెనీల మొత్తం విలువలో సుమారు రూ.6 లక్షలకోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీలతో కలిపి టర్నోవర్ 418 లక్షలకోట్లకు చేరింది. సెన్సెక్స్ ఆదినుంచి నష్టాల్లోనే ప్రారం బించారు. రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 77,106.89వద్ద కనిష్టంకు చేరింది. చివరికి 548.39 పాయింట్లనష్టంతో 77,311.80 పాయింట్లవద్ద ముగిసింది. నిఫ్టీ 178.35 పాయింట్ల నష్టంతో 23,381.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ ఒకపైసామేర బలపడి 87.49వద్ద ముగిసింది. సెన్సెక్స్ సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జొమాటో టైటాన్, బజాజ్ ఫైనాన్స్‌షేర్లు నష్టాల్లో ముగిసాయి.కోటక్ మహీంద్ర బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్,ఐసిఐసిఐ,టెక్‌మహీంద్ర షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు బ్యారెల్‌ధర 75.36వద్ద కొనసాగింది. మరోవైపు పసిడిమాత్రం దూసుకుపోతోంది. ఔన్స్ బంగారం 2929.50 డాలర్లవద్దట్రేడింగ్ జరి గింది. మార్కెట్లకు ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఇచ్చిన షాకులే అని తెలుస్తోంది. అమెరికా స్టీల్ అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తామని ట్రంప్‌ప్రకటించారు. ఈ ప్రభావమే మార్కెట్లపై చూపించింది. సుంకాలు విధించేవారిపైసుంకాలు తప్పవని ఆయనచేసిన వ్యాఖ్యలు కూడా నష్టాలకు కీలకం అయ్యాయి. ఇన్వెస్టర్ల అమ్మకాలు జోరుగా కొనసాగాయి.షేర్లు నగదీకరణ కావడంతో అమెరికా డాలర్ బలపడటం, అక్కడి పదేళ్ల బాండ్ల రాబడులు 4.4.శాతంపైనా రిటర్నులు ఇస్తుండటం ఇందుకు కారణం అయింది. దేశీయంగా కూడా కార్పొరేట్‌త్రైమాసిక ఫలితాలు సైతం నిరుత్సాహకరంగా ఉండటంకూడా మార్కెట్ కరెక్షన్‌కు కారణమని విశ్లేషకులు చెపుతున్నారు.

# జనగణన జరగకపోవడంతో 14 కోట్ల మందికి నష్టం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా జనగణన చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ డిమాండ్ చేశారు. 140 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో యుపిఎ హయాంలో తాము జాతీయ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చామని పేర్కొన్నారు. జనగణన జరగకపోవడంవల్ల 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలు కోల్పోతున్నారని అన్నారు. 2011 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవడం వల్ల ఇలా జరుగుతోందని తెలిపారు. కాబట్టి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం త్వరగా జనగణన నిర్వహించాలని కోరారు. 2013 సెప్టెంబర్‌లో తాము రూపొందించిన ఎన్ఎఫ్ ఎస్ఎ చట్టం దేశంలోని 140 కోట్లజనాభాకు పోషకాహార భద్రత కల్పించడంలో ఓ మైలు రాయిగా మారిందని అన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో ఈ చట్టం లక్షలాది కుటుంబాల కడుపు నింపిందని గుర్తుచేశారు. త్వరగా జనగణన చేపట్టడం వల్ల ఎన్ఎఫ్ఎస్ఎ కింద ఎందరో పేద ప్రజలు లబ్ధి పొందుతారని అన్నారు. ప్రజలకు ఆహార భద్రత ప్రత్యేక హక్కు కాదని, ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశంలో పాల్గొన్న సోనియా గాంధీ జీరో అవర్‌లో ప్రజల ఆహార భద్రత గురించి ప్రసంగించారు. స్వతంత్ర భారతంలో మొట్టమొదటిసారిగా ఎన్డీఎ పాలనలో దేశంలో జనాభా గణన నాలుగేళ్లకు పైగా ఆలస్య మయిందని సోనియా విమర్శించారు. వాస్త వానికి 2021లోనే జనగణన నాలుగేళ్లకు పైగా

### వారికి ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలు అందడంలేదు: సోనియాగాంధీ



ఆలస్యమైందని సోనియా విమర్శించారు. వాస్త వానికి 2021లోనే జనగణన నిర్వహించాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం దానిని విస్మరించిందని అన్నారు. తిరిగి ఎప్పుడు చేపడతారనే విషయం ఇప్పటివరకు స్పష్టత లేదని అసహనం వ్యక్తం చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ ఆహార భద్రతా చట్టం దాదాపు 81.35 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందారని సోనియా తెలిపారు. గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల ఆహారధా న్యాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది.

# ఊరికిచ్చిన మాట కోసం హస్తినకు కాలవ

**డి.హీరేహాళ్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** డి.హీరేహాళ్ ఊరికి ఇచ్చిన మాట కోసం ప్రజలకు ఇచ్చిన హామీ కోసం ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హస్తినాకు చేరి డిల్లీ తలుపు తట్టారు. తనకున్న పరిచయాలతో గ్రామ సమస్యకు ఓ చక్కటి పరిష్కారం మార్గం చూపడానికి ప్రయత్నిస్తున్నారు. అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగళ్లి రాజులతో కలిసి సోమవారం ఢిల్లీలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మెన్ సంతోష్‌కుమార్‌యాదవ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంటనే స్పందిస్తూ బెంగళూరు రీజినల్ ఆఫీస్ అధికారితో ఫోన్‌లో మాట్లాడారని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ప్రజల అవసరాల దృష్ట్యా సంబంధిత ఫ్లై ఓవర్ నిర్మాణం డిజైనింగ్‌లో అవసరమైన మార్పులు చేస్తూ సవరణ నివవేదిక పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజా సమస్యను ఆయన ఎంతో ఆసక్తిగా వినడంతో పాటు వెంటనే చర్యలకు ఆదేశించడం పట్ల ఛైర్మెన్‌కు కాలవ వచ్చారు. అయితే శాశ్విత పరిష్కారం మాత్రం లభించలేదు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సమస్యను ఆ నియోజకవర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ఎమ్మెల్యే ఆద్వర్యంలో మండల కేంద్రంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానికులు ముక్కుమ్మడిగా మట్టి బ్రిడ్జి నిర్మాణాన్ని వ్యతిరేకించారు. సిమెంట్ పిల్లర్లతో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు తమ స్థాయిలో నిర్ణయం తీసుకోలేమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులు తెలియజేశారు. ఢిల్లీలో అత్యున్నతస్థాయి అధికారులు సవరణ ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమస్యను ఢిల్లీ పెద్దత దృష్టికి తీసుకెళతామని సభకు ఆనాడు కాలవ హామీ ఇచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న పార్టీనే అధికారంలో ఉన్నందున గ్రామస్థులు కల నెరవేరవచ్చని ఆశాభావం వ్యక్తపరించారు. గ్రామస్థుల కోరిక మేరకు ఎమ్మెల్యే



ఎన్‌హెచ్‌ఏ ఛైర్మెన్ సంతోష్‌కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ, ఎంపి అంభిక

కృతజ్ఞతలు తెలిపారు.

**వివరాల ప్రకారం...** డి.హీరేహాళ్ మండల కేంద్రం మీదుగా వెళ్లే జాతీయ రహదారి అంశంపై గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. బళ్ళారి–బెంగళూరు ప్రధాన నగరాలను కలిపే ఈ మార్గ మధ్యలో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నారు. సిమెంట్ పిల్లర్స్తో ఫ్లై ఓవర్ లా కాకుండా మట్టితో నిర్మించడం వల్ల గ్రామం రెండు భాగాలుగా విడిపోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఒకే గ్రామంలో స్థానికులను వేరు చేసినట్లు అవుతుందని, గ్రామానికి కూడా మంచిది కాదంటూ విచారం వ్యక్తపరుసూనత వస్తున్నారు. ఈ వివాదంపై గతంలో పలుమార్లు ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. స్థానిక అధికారులు సర్దిచెపుతూ అప్పటికప్పుడు ఆందోళన విరమింప చేస్తూ నేడు ఢిల్లీ వెళ్లడంతో పాటు సానుకూలం నిర్ణయంతో త్వరలో తమ ఆశయం ఫలించవచ్చని స్థానికులు విశ్వాసం వ్యక్తపరుస్తున్నారు.

**కృతజ్ఞతలు తెలిపిన నాయకులు.** ఎమ్మెల్యే, ఎంపి ఎన్‌హెచ్‌ఏ 150ఏ ఫ్లై ఓవర్ అండర్‌పాస్‌ను ప్రజల కోరిక మేరకు మంజూరు చేయించినందుకు డి.హీరేహాళ్ గ్రామ ప్రజలు, కర్ణాటకలోని 20 గ్రామాలకు చెందిన ప్రజల తరుపున ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, తెదేపా మండల కన్వీనర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఢిల్లీలో ఎన్‌హెచ్‌ఏ ఛైర్మెన్‌ను కలిసి తిరిగి అండర్‌పాస్‌కు రీ ఎస్టిమేషన్‌తో పనులు పూర్తి చేయాలని కోరడంతో ఆయన స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఆయనకు కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు.



# రూ.88వేలు దాటేసిన 10 గ్రాముల పసిడి

### మరింత పెరుగుతుందన్న బులియన్ అంచనాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** భారత బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగాపెరిగి సరికొత్త రికార్డులు నమోదుచేస్తున్నాయి. దేశరాజధాని ఢిల్లీలో పది గ్రాముల స్వచ్ఛమైన పసిడిధర ఏకంగా రూ.2430 పెరిగి రూ.88,500 వద్ద జీవితకాల గరిష్ఠస్థాయిలునమోదుచేసింది. గత వారం 99.9 స్వచ్ఛత కలిగిన పది గ్రాముల బంగారంధరలు రూ.86,070వద్ద ఉండగా ఒక్కసారిగా రెండువేలరూపాయలవరకూ పెరిగింది. అంతర్జాతీయ పరిణామాలు, డాలరుతో రూపాయి మారకం విలువల్లో క్షీణత వల్లనే ఈ హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నట్లు బులియన్ నిపుణులు చెపుతున్నారు. అంతర్జాతీయ విపణిలో కూడా స్పాట్‌గోల్డ్ ఔన్నస బంగారం 2900 డాలర్లు మార్కును దాటింది. అమెరికా దిగుమతిచేసుకునే అల్యూమినియం, స్టీల్‌పై 25శాతం సుంకం విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం పసిడి డిమాండ్ ఒక్కసారిగా ఊపందుకోడానికి కారణమైంది. కమోడిటీ ఎక్ఛేంజిలో ఏప్రిల్‌నెల డెలివరీ పసిడి కాంట్రాక్టు రూ.940 పెరిగి రూ.85,828కి చేరింది. వెండిపరంగా కూడా మార్కెట్‌లో కిలో వెండి రూ.97,500కి చేరింది. అంటే సుమారుగా వెయ్యిరూపాయలు పెరిగింది డాలరు పటిష్టంఅయ్యేకొద్దీ ఈ ప్రభావం బులియన్ మార్కెట్‌పై పడుతుందని నిపుణులు అంచనావేస్తున్నారు.

## మహిళకే ఇవ్వాలనుకుంటే..

### ఢిల్లీ సీఎం పదవిపై బిజెపి హైకమాండ్ మల్లగుల్లాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** భారీ మెజార్టీతో అధికార పగ్గాలుచేపట్టబోతున్న బిజెపికి ఢిల్లీ సీఎం అభ్యర్థి ఎంపిక ఇపుడు సవాల్‌గా మారుతోంది. దేశ రాజధాని కావడం, కేంద్ర నాయకులు, మంత్రులు అందరూ ఉండే అత్యున్నతస్తాయి వ్యవస్థలున్న ప్రాంతం కావడంతో మంచి అవగాహన, సీనియర్ ఉండాలన్న డిమాండ్ ఒకవైపు ఉంటేసుష్మస్వరాజ్‌తరహాలోనే ఈసారి కూడా ఢిల్లీక మహిళా సీఎంనే ప్రతిపాదించాలని మరికొంత డిమాండ్ వస్తోంది. ఎమ్మెల్యేలు, హైకమాండ్ కలిసి చర్చలు జరిపిన తర్వాత హైకమాండ్ ఈ నిర్ణయాన్ని ప్రధానిమోడీ, బిజెపి అద్యక్షుడు జెపి నడ్డాకు నివేదిస్తుంది. అయితే ప్రస్తుతం ప్రధాని విదేశీ పర్యటనలో ఉన్నారు. 13వ తేదీ తర్వాతే ఢిల్లీకి వస్తుండటంతో ఈలోపు అభ్యర్థుల పేర్లతోజాబితాను సిద్ధంచేస్తున్నారు.


## డొనాల్డ్ ట్రంప్ బాటలోనే యునైటెడ్ కింగ్‌డమ్

## అక్రమంగా పనిచేస్తున్న 600 మంది అరెస్టు



**లండన్, ఫిబ్రవరి 10:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చీరాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలోకి ప్రవేశించిన వారిని నిర్బంధించడమే కాక.. కొంతమందిని సైనిక విమానాలు ఏర్పాటు చేసి మరీ స్వదేశాలకు తిప్పి పంపారు. తాజాగా యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె) కూడా ట్రంప్ బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించి ఉపాధి పొందుతున్న 600 మందికిపైగా వలసదారులను అరెస్టు చేసింది. దీనిపై తాజాగా దేశ ప్రధాని కీర్ స్టార్మర్ కూడా స్పందించారు. అక్రమ వలసలకు ముగింపు పలుకుతామన్నారు. 'యుకెలో అక్రమ వలసలు పెరిగాయి. చాలా మంది అక్రమంగా ఇక్కడ పని చేస్తున్నారు. ఈ చట్టవ్యతిరేక వలసలను ముగిస్తాం' అని ప్రధాని స్టార్మర్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. వాస్తవానికి గతేడాది జూలైలో బ్రిటన్ లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కీర్ స్టార్మర్ ప్రభుత్వం సరిహద్దు భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఈ యేడాది జనవరిలో ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు వందల మంది అక్రమ వర్కర్లను అరెస్టు చేశారు. వీరంతా చట్టవ్యతిరేకంగా యుకెలోకి అడుగుపెట్టి బార్‌లు, రెస్టారెంట్లు, కార్ వాషింగ్ కేంద్రాలు,ఇతర స్టోర్లలో పని చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దాదాపు828ప్రాంగణాల్లో తనిఖీలు చేపట్టి 609 మందిని అరెస్టు చేశారు. గతేడాది జూలై నుంచి ఇప్పటి వరకు దాదాపు 4 వేల మంది అక్రమ వర్కర్లను అరెస్టు చేసినట్లు యుకె హోంశాఖ గణాంకాలు పేర్కొన్నాయి. ఉద్యోగాల ఆశ జూపి వీరిని కొన్ని క్రిమినల్ గ్యాంగ్‌లు ప్రమాదకర మార్గాల్లో యుకెకు తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కొందరైతే ఇంగ్లీష్ ఛానల్‌కు ఈదుకుంటూ దేశంలోకి వచ్చినట్లు తనిఖీల్లో బయటపడిందన్నారు. వీరిని స్వదేశాలకు తిప్పి పంపే విషయమై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాగా అక్రమ వలసదారుల అడ్డగింత, సరిహద్దు రక్షణ, శరణార్థులకు సంబంధించిన బిల్లుపై యుకె పార్లమెంట్‌లో చర్చ జరగనుంది.

## బంగ్లాదేశ్‌లో ఇంకా 'డెవిల్ హంట్': 1,300 మంది అరెస్టు



**ఢాకా, ఫిబ్రవరి 10:** బంగ్లాదేశ్‌లో యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్ హంట్ పేరిట దాడులు చేపడుతోంది. మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీలీగ్ పార్టీ గుర్తులు, ఆస్తులను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరుగుతున్నాయి. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు కావొస్తున్న నేపథ్యంలో దేశంలో అస్థిరతను సృష్టించేవారిని ఏరివేస్తామని బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలోనే ఆర్మీ, పోలీసులు, ప్రత్యేక భద్రతా యూనిట్లు కలిసి ఈ ఆపరేషన్‌లో పాల్గొం టున్నాయి. ఇప్పటివరకు 1,300 మందిని అరెస్టు చేశాయి. ఇటీవల షేక్ హసీనా కుటుంబ భవనాలపై కొందరు దాడులుచేసి ధ్వంసం చేశారు. బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడికి పాల్పడ్డారు. దాంతో భవనం పూర్తిగా దెబ్బతిని మ్యూజియం కూడా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ మంత్రిపై దాడికి ఈ గ్యాంగ్‌లే కారణమని సమాచారం. ఆపరేషన్ డెవిల్ హంట్‌ను గాజీపుర్‌లో మొదలుపెట్టి దేశం మొత్తం అమలుచేస్తామని హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజల భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించింది.

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి.

# తిరుపతిలో జనసేన నేత కేసులో బిగ్‌ట్విస్ట్

## ఆన్‌లైన్ మోసకారిని అరెస్టు చేసిన జైపూర్ పోలీసులు

**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో జనసేననేత కేసులో పెద్ద ట్విస్ట్ నెలకొంది. తనను మోసం చేశాడని, తననుండి 1.20కోట్ల రూపాయలు నగదు, బంగారునగలు తీసుకుని బెదిరిస్తున్నాడని బాధిత మహిళ లక్ష్మీరెడ్డి ఎస్పీకి ఫిర్యాదుచేసిన గంటలోపే తిరుపతిలో సోమవారం జైపూర్ పోలీసులు వచ్చి స్థానిక పోలీసుల సహాయంతో ఆమెను అరెస్టుచేశారు. ఆమె గతంలో పలు రాష్ట్రాల్లో పలు రకాల మోసాలకు పాల్పడిందని, ఆన్‌లైన్‌లో కొన్ని మోసాలు చేసిందనే ఆరోపణలపై ఆమెను జైపూర్ పోలీసులు అరెస్టుచేసి చెన్నై మీదుగా తరలించారు. ఇప్పుడు ఈ సంఘటన సంచలనంగా మారింది. తెలుగురాష్ట్రాల్లోనే ప్రత్యేకత ఉన్న తిరుపతినియోజకవర్గంలో రాజకీయ రగడతో జనసేననేత కిరణ్‌రాయల్‌ను దెబ్బతీయాలని ప్రత్యర్థి వైసిపి ఫోకస్ చేసిందనే విమర్శలు జనసేననేతలు చెబుతున్నారు. ఏదిఏమైనా తిరుపతి జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ జనసేనాని ,డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు పార్టీకార్యక్రమాలకు దూరం చేస్తూ జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. తిరుపతిలో అటు వైసిపి ఇటు కూటమిలో జనసేనపార్టీలో రాజకీయరచ్చ మొదలైందనేది మాత్రం జనంలో బహిరంగవ్యాఖ్యలే వినిపిస్తున్నాయి.

# టీచర్‌పై ప్రిన్సిపాల్ భౌతిక దాడి

## 24 సెకన్లలోనే 18 చెంపదెబ్బలు!

**భరూచ్, ఫిబ్రవరి 10:** పాఠాలు సక్రమంగా చెప్పడంలేదని ఒక ఉపాధ్యాయుడిపై స్కూలు ప్రిన్సిపాల్ దాడిచేసాడు. కేవలం 25 సెకన్లలోనే 18 చెంపదెబ్బలు కొట్టాడు. అక్కడున్న మిగతా టీచర్లు ఇదిచూసి షాక్ అయ్యారు. జోక్యంచేసుకుని వారిని విడిపించారు. ఈ సంఘటన మొత్తం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గుజరాత్‌లోని భరూచ్‌జిల్లాలో ఈనెల 6వ తేదీ నవయుగ్‌స్కూలు ప్రిన్సిపాల్ హితేంద్ర ఠాకూర్ తన రూమ్‌లో కొందరు టీచర్లతోసమావేశం నిర్వహించాడు. గణితం సైన్స్ ఉపాధ్యాయుడు రాజేంద్ర పార్మెర్ విద్యార్థులకు పాఠవాలు సరిగా చెప్పకపోవడం, ఆయనపై వచ్చిన ఆరోపణలపై నిలదీశాడు. కాగా టీచర్ రాజేంద్ర దురుసుగా సమాధానం చెప్పడంతో ప్రిన్సిపాల్ హితేంద్ర ఆగ్రహంతో రగిలిపోయాడు. తన సీటునుంచి లేచి ఆతడివద్దకువెళ్లి దాడిచేసాడు. 25 సెకన్లలో 18 చెంపదెబ్బలు కొట్టాడు. అక్కడున్న మిగతా టీచర్లు వారిని విడిపించారు. మళ్లీ వారిద్దరిమధ్య వాగ్వాదం పెరగడంతోప్రిన్సిపాల్ హితేంద్ర మరోసారి దాడికి దిగి కుర్చీలో ఉన్న టీచర్ రాజేంద్ర కాలుపట్టుకుని లాగి కిందపడేసి పదేపదే కొట్టాడు. తీవ్రంగా ప్రతిఘటించేందుకు ఆటీచర్‌ప్రయత్నించాడు. అక్కడున్న టీచర్లు మళ్లీ వారిని విడిపించారు. ప్రిన్సిపాల్ రూమ్‌లోని సీసీఇటీవల్లో రికార్డయిన ఈ విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి చేరుకోవడంతో దర్యాప్తుకు ఆదేశించామని నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి వెల్లడించారు.

# 16,000 మెగావాట్లకు చేరువలో విద్యుత్ డిమాండ్

## నేడు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సమీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతుండటం, యాసంగి పంటల ప్రభావంతో రాష్ట్రంలో భారీగా విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. గతేడాది మార్చిలో వచ్చిన అత్యధిక డిమాండ్లు ఈ యేడాది ఫిబ్రవరిలోనే తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఎదుర్కొంటున్నాయి. గత ఏడాది మార్చిలో ఏర్పడిన రికార్డు స్థాయి అత్యధిక డిమాండ్ 15623 మెగావాట్లు కాగా, ఈ నెల 7వ తేదీన అత్యధికంగా 15920 మెగావాట్లు రికార్డయింది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉండటం చూస్తే వేసవి ప్రారంభం నాటికి ఇది 17000 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబో యే వేసవిలో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 17,000 మెగావాట్ల కంటే ఎక్కువ డిమాండ్‌ను తట్టుకునేలా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాయి. డిమాండు తగ్గట్టుగా సరఫరాకు ఏర్పాట్లు చేశాయి. పెరుగుతున్న ఈ డిమాండ్‌ను తీర్చడానికి, పంపిణీ సంస్థలు ప్రస్తుత దీర్ఘకాలిక కాంట్రాక్టుల నుండి విద్యుత్ ఎక్స్ఛేంజీల నుండి విద్యుత్‌ను సేకరించాలని ప్రణాళిక వేసుకున్నాయి.

# గోదావరి బనకచర్ల అనుసంధాన పథకాన్ని విరమించుకోవాలి

## పాలక ప్రభుత్వాలకు విజయవాడ సభ డిమాండ్

**అనంతపురం, ఫిబ్రవరి 10, (ప్రభాత వార్త బ్యూరో)** బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఈ ఏడాది ఫిబ్రవరి 1921 తేదీలలో జరుగనున్న విచారణలో కృష్ణా జలాలపై ఆంధ్రప్రదేశ్ హక్కులను పరిరక్షించాలని, గోదావరి బనకచర్ల అనుసంధాన పథకాన్ని విరమించుకుని, గోదావరి కృష్ణా పెన్నా నదుల అనుసంధాన (పోలవరం సోమశిల) పథకాన్ని చేపట్టాలని, కృష్ణా జలాలపై ఆధారపడి గడచిన మూడున్నర శతాబ్దాలుగా నిర్మాణంలో ఉన్న హంద్రీ నీవా, గాలేరు నగరి, వెలిగొండ, తెలుగు గంగ ప్రాజెక్టులకు 202526 వార్షిక బడ్జెట్ లో రు.10,000 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలను పూర్తి చేయాలని, జి.ఎన్.ఎస్.ఎస్. హెచ్.ఎన్.ఎస్.ఎస్. అనుసంధాన పథకాన్ని విరమించుకోవాలని, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014 మేరకు కృష్ణా యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని హైదరాబాదు నుండి కర్నూలుకు సత్వరం తరలించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సోమవారం విజయవాడలో శ్రీ అక్కినేని భవానీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ టి. లక్ష్మీనారాయణ విడివిడిగా ప్రవేశపెట్టిన తీర్మానాలపై చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించింది. రైతు సేవా సంస్థ, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక, రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో సభ జరిగింది. సభలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానాలపై మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.రామకృష్ణ, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు శ్రీ బొజ్జా ధశరథరామిరెడ్డి, ఆంధ్రపదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీ వై.కేశవ రావు, ఆంధ్రపదేశ్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీ జి. ఈశ్వరయ్య సీపీఐ(యం) రాష్ట్ర నాయకులు శ్రీ. కృష్ణయ్య, శ్రీ బి.నారాయణ, శ్రీ రంగారావు, ఒ.పి.డి.ఆర్. నాయకులు శ్రీ శ్రీనివాసులు, శ్రీ గంగిరెడ్డి, ఆళ్ళవెంకట గోపాల కృష్ణ, రమేష్, నీటిపారుదల రంగ (రిటైర్డ్) ప్రముఖ ఇంజనీర్లు, వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు రాష్ట్ర నాయకులు, సామాజిక కార్యకర్తలు మాట్లాడారు. సభలో సిపిఐ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి అక్కినేని వనజ,

కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ శివాజీ, ఆంధ్రపదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె.వి.వి. ప్రసాద్, ఆజాద్, నార్ల వెంకటేశ్వరరావు, ఖిల భారత యువజన సమాఖ్య, జాతీయ కార్యదర్శి శ్రీ లెనిన్, తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టి లక్ష్మీనారాయణ మాట్లాడుతున్న దృశ్యం.

# ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ - లక్షల్లో ఆస్తి నష్టం

**ఐరాల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు తొండ విద్యుత్ ట్రాన స్ఫార్మర్‌పై పడడంతో సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి కంప్యూటర్లు, ఫ్యాన్‌లు కాలిపోవడంతో లక్షల్లో ఆస్తినష ్టం జరిగిన సంఘటన చిత్తూరు జిల్లా మండల కేంద్రం ఐరాలలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...మండల కేంద్రం ఐరాల శివారు(ఐరాల-చిత్తూరు రహదారి)లో ఎంపీడీఓ, తహశీల్దార్, వెలుగు, హౌసింగ్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు వున్నాయి. సోమవారం గ్రీవెన్స్‌డే కావడంతో ఆయా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది విధుల్లో నిమగ్నమయ్యారు. ఈనేపథ్యంలో ఈకార్యాలయాలకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌పార్మర్ లైన్‌పై తొండ పడడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీనితో ఒక్కసారిగా ఆయా కార్యాలయాల్లోని విద్యుత్ మీటర్లు, ఎంసీబిలు. వైరింగ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలపోయాయి. దీనితో ఆయా కార్యాలయాల్లోని సుమారు 19 కంప్యూటర్లు, ఫ్యాన్‌లు కూడా కాలిపోయి నిప్పురవ్వలు ఎగిసి పడుతూ పొగ పూర్తిగా కమ్మేయడంతో కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఏమి జరిగిందో అంటూ భయంతో బయటకు పరుగులు తీశారు. సంఘటన జరిగిన సమయంలో వ్యవసాయ శాఖకు సంభందించి వీడియో కాన్ఫరెన్స్ జరుగు తుండడంతో వారు కనెక్షన్‌ను తొల గించి బయటకు పరుగులు పెట్టారు. ఈ సంఘటనతో కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది భయంబ్రాంతులకు గురయ్యారు. ఈప్రమాదంలో సుమారు లక్షల్లో ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద సంఘటన గురించి అధికారులు ఐరాల ట్రాన స్కో అధికారులకు సమాచారం అందించడంతో ఏఈ నీరజ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం మినహా మిగిలిన కార్యాలయాలకు మీటర్లు వరకు, వీధి లైట్లుకు విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ ధనలక్ష్మీ మాటా ్లడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కంప్యూటర్లు కాలిపోవడంతో పాటు ఫ్యాన్‌ల నుండి నిప్పురవ్వలు మీదపడడంతో తాము భయబ్రాంతులకు గురైనట్లు తెలిపారు. ప్రమాదంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో భారీ ఎత్తున నష్టం జరిగి వుండ వచ్చునని తహశీల్దార్ మహేష్‌కుమార్ తెలిపారు. నిపుణులు పరిశీలిస్తే ఎంతమేర నష్టం జరిగిందనేది తెలుస్తోందని తెలిపారు. ఈప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.



ప్రమాదంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద దగ్దమైన విద్యుత్ మీటర్

# ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 ప్రారంభం

## - ఆంధ్రలో తొలిసారిగా పోటీలు ప్రారంభించడం ఆనందంగా ఉంది: సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరు

## - విజయవాడ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి నిర్వహిస్తోన్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఘనంగా ప్రారంభమైంది. సోమవారం ఉదయం 9 గం.లకు ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు జెండా ఊపి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, విజయవాడ ఆడిట్ జనరల్ కార్యాలయం సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరి మాట్లాడుతూ నిరంతరం తమ పనిలో నిమగ్నమై ఉంటున్న ఉద్యోగులు ఈ క్రికెట్ పోటీలు ఆటవిడుపుగా ఉంటాయని తెలిపారు.. మంగళగిరిలోని ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రతిష్టాత్మక ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.. విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో తొలిసారి నిర్వహిస్తోన్న సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ ఇది అని అన్నారు. క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరారు. మంగళగిరి స్టేడియం క్రీడలకు అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ స్టేడియంకు వచ్చే అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు చేపడితే మరింత సౌకర్యవంతంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారి రాష్ట్రంలో ఈ మ్యాచ్ లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ మ్యాచ్ ల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు రంజీ, ఐపీఎల్ వంటి టోర్నీల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు. తొలిరోజు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వర్సెస్ కేరళ, తమిళనాడు వర్సెస్ కర్ణాటక మధ్య రెండు మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా జరిగాయి. ఐపీఎల్ తరహాలో క్రీడాకారులు తమ ప్రతిభాపాటవాలను మైదానంలో ప్రదర్శించారు. క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా పోటీల్లో పాల్గొనేందుకు రెండు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్లు, దాదాపు 80 మంది క్రీడాకారులు మంగళగిరి స్టేడియానికి చేరుకున్నారు. టోర్నమెంట్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ టీమ్ ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. కర్ణాటకపై తమిళనాడు జట్టు 3 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత టాస్ గెలిచిన కేరళ టీం మొదట బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 96 పరుగులు చేసింది.. ఆంధ్ర, తెలంగాణ జట్టుకు చెందిన రవితేజ 40, యష్ కొటారి 26 పరుగులు చేశారు. కేరళ జట్టుకు చెందిన బౌలర్ అంకిత్ మిశ్రా నాలుగు ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశారు.



ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 ప్రారంభిస్తున్న సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ భాస్కర్ కల్లూరు

# ప్రశాంత్‌కిశోర్‌తో టివికె చీఫ్ విజయ్ చర్చలు

## అసెంబ్లీ ఎన్నికల్లో వ్యూహరచన కోసం టైఅప్


**చెన్నై, ఫిబ్రవరి 10:** తమిళనాడులో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి కోలివుడ్‌నటుడు టివికె అధినేత విజయ్ పార్టీతో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ కలిసి పనిచేస్తారని వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో కలిసి పనిచేయడానికి ఇరువురి మధ్య ఒప్పందంచేసుకునే అవకాశాలు న్నాయి. త్వరలోనే తమిళనాడు మొత్తం పాదయాత్ర లేదా బస్సు యాత్రచేయడానికి ప్రశాంత్‌కిశోర్ నటుడు విజయ్‌ను సిద్ధంచేస్తున్నట్లుస మాచారం. తమిళ స్టార్ హీరో విజయ్ తమిళగ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. గత ఏడాది ఫిబ్రవరిలో దళపతి విజయ్ తన టివికె పార్టీగురించి అధికార ప్రకటనచేసారు. పార్టీ స్థాపించిన తర్వాత విజయ్ దూకుడుగా కొనసాగు తున్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు.అ ందుకోసమని ఇతర నాయకుల సలహాలుసూచనలు కూడా తీసుకుంటున్నారు. ఈక్రమంలోనే పార్టీబలోపేతంపై చర్చించేందుకు ప్రశాంత్‌కిశోర్‌తో భేటీ కానున్నారు. బీహార్‌లో జనసురక్ష పార్టీని స్థాపించి ముందుకు వెళుతున్న ప్రశాంత్‌కిశోర్ ఎన్నికలపరంగా విజయ్‌కు సహకరించాలని నిర్ణయించుకున్నారని సమాచారం. చెన్నై సబర్బన్‌లో ఉన్న తన నివాసంలోనే విజయ్ కిశోర్‌లు ఇద్దరూ భేటీ అయ్యారు. ఎఐఎడిఎంకెతో ఇప్పటివరకూ పొత్తులు ఉంటాయని భావించిన టివికె సీనియర్ నాయకులు ఇకపై నేరుగాపోటీ ఉంటుందనే చెపుతున్నారు. కాగా ప్రశాంత్‌కిశోర్ విజయ్‌లమధ్య చర్చలు సుమారు రెండున్నరగంటలపాటుకొనసాగాయి. విజయ్ నీలాంకరై నివాసంలోనే ఇద్దరూ కలుసుకున్నట్లు పార్టీనేతలు చెపుతున్నారు. మొత్తం 234 నియోజకవర్గాలకుగాను 120 మంది పార్టీ కార్యదర్శులను నియమించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎన్నికల స్పెషలిస్టు జాన్ ఆరోకియ స్వామితో టైఅప్ అయిన టివికె ఎన్నికల వ్యూహంలో మాత్రం ప్రశాంత్‌కిశోర్‌సాయం తీసుకోవాలని చూస్తోంది. అలాగే తోల్‌తిరుమావలవన్ పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన ఆధవ్ అర్జున కూడా టివికెలోకి వచ్చారు.

# తిరుమల సమాచారం

## తెప్పపై ఉభయదేవేరులతో గోవిందరాజుని అభయం

**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవిందరాజస్వామి తెప్పోత్సవాల్లో నాల్గవరోజు సోమవారంరాత్రి స్వామివారు ఉభయ దేవేరులతో కలసి తెప్పపై విహరించారు. ఆలయ పవిత్రమైన పుష్కరిణిలో శ్రీదేవిభూదేవి గోవిందరాజులు భక్తులకు అభయమిచ్చారు. అర్చక స్వాములు కర్పూరహారతులిచ్చి తెప్పను కదలించారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య పుష్కరిణిలో తెప్పపై ఏడుచుట్లు చుట్టి ఉత్సవమూర్తులు భక్తులకు అభయమిచ్చారు. అన్నమాచార్యకళాకారులు భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు చేపట్టారు.

ఈ తెప్పోత్సవాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# స్వామివారి ఆశీస్సులతో అంతామంచి జరుగుతోంది

## - హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్

**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభా తవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగ ప్రజలందరికీ మంచి జరుగుతుందని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్ తెలిపారు. హైకోర్టుప్రధాన న్యాయమూర్తి కుటుంబంతో కలసి సోమవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. వీరికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న జస్టిస్ ఠాకూర్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు, అనంతరం ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి క్యాలండర్, డైరీలను అందించారు.



# మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిసిన అమెరికాలోని చికాగో రాష్ట్ర ప్రతినిధులు

**విజయవాడ. ఫిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను అమెరికాలోని చికాగో రాష్ట్ర ప్రతినిధులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్ లో చికాగో లో పురుడ్యూ యూనివర్శిటీ, జీఎస్‌పి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే జీఎస్‌పి గ్లోబల్ మిల్లిట్స్ ఎక్స్ పో లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి సవితకు చికాగో ప్రభుత్వ ప్రతినిధి లా షాన్ కె.ఫోర్డ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితతో చికాగో రాష్ట్ర ప్రతినిధులు చర్చించారు. అమెరికాలో చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంపై తమవంతు సాయమందిస్తామన్నారు. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో చేనేత ఎక్స్ పో లు నిర్వహిస్తామన్నారు. పురుడ్యూ యూనివర్శిటీ ఆధ్వర్యంలో చేనేత వస్త్రాల డిజైన్ల తయారీపై ఆంధ్రప్రదేశ్ చేనేతలకు శిక్షణ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, అమెరికాలో చేనేత ఎక్స్ పోల నిర్వహణపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళతామన్నారు. నేతన్నలకు నూతన డిజైనింగ్ శిక్షణివ్వడానికి ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ ప్రభాకర్, డాకర్టర్ రాజీవ్, డాక్టర్ మహ్మద్ తాజ్ ముల్ హుస్సేన్, విశ్వభారతి, కె.కృష్ణమూర్తి, తిరునగరి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పాలనలో సహకార సంఘాలు

## పర్సన్ ఇన్‌చార్జిల నియామకం షురూ

## 16వ తేదీతో ముగుస్తున్న పాలకవర్గాల పదవీకాలం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్) ఇక ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ల నున్నాయి. ఇక నుండి ఈ సహకార సంఘాలు పర్సన్ ఇన్ ఛార్జ్‌ల పాలనలో నడవనున్నాయి. మరో ఐదు రోజుల్లో వ్యవసాయ సహకార పాలకవర్గాల పదవీకాలం ముగియనుండటంతో వాటికి పర్సన్ ఇన్ ఛార్జీలను నియమించేందకు సహకార శాఖ కసరత్తు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 906 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. నామినేటెడ్ కావడంతో రాష్ట్రంలోని 148 వ్యవసాయ మార్కెట్ యార్డుల పాలవర్గాలను దశల వారీగా సర్కార్ నియమించింది. తాజాగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గాలకు పదవీ కాలం ముగియడంతో వాటిని ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ సంఘాల పాలకవర్గాల పదవీకాలం ఈ నెల 16వ తేదీతో ముగుస్తుంది. 2020 ఫిబ్రవరి రెండో వారంలో సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించారు. అనంతరం ఆఫీస్ బేరర్ల, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల పదవులకు ఎన్నిక నిర్వహించారు. ఈ నెలలో వీటి పదవీ కాలం సైతం ముగియనుంది. సాధారణంగా పాలక వర్గాల పదవీ కాలానికి ఆరు నెలల సమయం ఉండగానే ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. కానీ ఇప్పటి వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. దీంతో ఎన్నికలు ఎప్పుడు జరుగుతా యోనన్న చర్చ జిల్లా వ్యాప్తంగా సాగుతోంది. రాష్ట్రంలో ఇప్పటికే గ్రామ పంచాయతీ మండల, జిల్లా పరిషత్తులు, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.

ఇప్పుడు వాటికి ఎన్నికలు జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తాజాగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు కొత్త పాలక వర్గాల ఏర్పాటుపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించేందుకు సహకార శాఖ సిద్ధమైంది. అయితే పాత పాలకవర్గానికే పర్సన్ ఇన్‌చార్జిగా నియమిం చాలనే డిమాండ్ తెరముందుకు వచ్చింది. మరోపక్క ఇటీవల ప్రభుత్వం కొత్త సంఘాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు స్వీకరించింది. అయితే వాటిని ఏర్పాటు చేయకుండా ఆ ప్రతిపాదనలను పక్కనపెట్టింది. గతంలో నష్టాల్లో ఉన్న సంఘాలను మరో సంఘంలో విలీనం చేశారే తప్ప కొత్తవి ఏర్పాటు చేయలేదు. పలు పాత, కొత్త మండల కేంద్రాల్లో సైతం సంఘాలు ఏర్పాటు చేయలేదు.

కొత్త సంఘాల ఏర్పాటు ప్రక్రియ పూర్తయిన తదపరే ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.



### కేంద్ర ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన

# విశాఖ ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ని కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు నిధులు కేటాయించినందుకు విశాఖ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసే చర్యగా మారుతుందని, వేలాది కార్మికుల కుటుంబాలకు కొత్త ఆశను కలిగించిందని ఆయన పేర్కొన్నారు.అలాగే, సాధారణ, మధ్య తరగతి ప్రజలకు 12 లక్షల రూపాయల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించినందుకు కేంద్ర మంత్రిని అభినందించారు. ఈ నిర్ణయం ప్రజల పై ఆర్థిక భారం తగ్గించడానికి దోహదం చేస్తుందని ఎంపీ శ్రీభరత్ అన్నారు.




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

వార్త

మంగళవారం 11 ఫిబ్రవరి 2025








## లోక్‌సభ స్పీకర్ ను కలిసిన ఏపీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు సోమవారం ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నెల 22వ తేదీ నుంచి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ శాసనసభ హాలులో ఎమ్మెల్యేల కోసం నిర్వహించనున్న ఓరియంటేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా ఆయనను కోరారు. ఓరియెంటేషన్ కార్యక్రమం మొదటి రోజు ప్రారంభోత్సవానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరవుతారు. రెండో రోజు ముగింపు కార్యక్రమానికి గౌరవ వెంకయ్య నాయుడు హాజరుకానున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలియజేశారు.

## ముగిసిన నామినేషన్ల గడువు

### 11న పరిశీలన, 13న ఉపసంహరణ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఆఖరి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులు పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావులు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను సోమవారం తన కార్యాలయంలో కలిసి సంబంధిత పత్రాలను అందజేశారు. ఈ క్రమంలో అభ్యర్థుల చేత రిటర్నింగ్ అధికారి ప్రమాణం చేయించారు. ఫిబ్రవరి 03వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది.
సోమవారం
తాజాగా ఇద్దరు

తరువాయి 8లో..



### భూకబ్జాల పట్ల కఠినంగా

## వ్యవహరించాలి

భీమిలికి ప్రతిరోజూ మంచినీరు ఇచ్చేలా ప్రణాళిక

కార్పొరేటర్లతో ఎమ్మెల్యే గంటా సమీక్ష

వివరాలు 8లో..

## విశాఖ పోలీసుల పనితీరు భేష్..

### డిజిపి కితాబ్




**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** విశాఖ పోలీసుల పనితీరును ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అభినందించారు. విశాఖ లో డీజీపీ మూడు రోజులు పర్యటనలో భాగంగా కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఆయన సమీక్షించారు.
ఈ సందర్భంగా నగర పోలీస్

తరువాయి 8లో..

## వి.ఎల్.ఎస్.ఐ సిస్టమ్ డిజైన్‌పై గీతంలో ఎఫ్‌డిపి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇఇసిఇ విభాగం ఆధ్వర్యంలో 'వివిఎల్‌ఎస్‌ఐ సిస్టమ్ డిజైన్ యూజింగ్ ఓపెన్ సోర్సు టూల్స్' అనే అంశంపై రెండు వారాల పాటు జరగనున్న ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) సోమవారం ప్రారంభం అయింది. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజి మంత్రిత్వ శాఖ సహకారంతో ఐఐటి గౌహితి, ఐఐటి జబల్‌పూర్, ఐఐటి రూర్కెలా, ఎన్‌ఐటి పాట్నాలతో కలసి గీతం ఈ కార్యక్రమాన్ని నిర్వహిసోందని ఇఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.భరణీ చంద్ర కుమార్ తెలిపారు. కాగా ఈ కార్యక్రమాన్ని ఐఐటి గౌహతి ప్రొఫెసర్ త్రివేది ముఖ్యఅతిధిగా ప్రారంభించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాటిజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ పాల్గొని అధ్యాపకులు నూతన అంశాలపై అవగాహన పెంచుకోవాల్సిన ఆవస్యకతను వివరించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్. ఆర్.ఫణికుమార్, డాక్టర్ చుక్కా రాజశేఖర్, ల్యాబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మాఘ పౌర్ణమి సముద్ర స్నానాలకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :** ఈ నెల 12వ తేదీన మాఘ పౌర్ణమి పండుగ పురస్కరించుకొని జిల్లాలో ప్రజలు పుణ్యస్నానాలు చేసే ప్రదేశాలలో ప్రజలకు అవరసమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మాఘ పౌర్ణమి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన బుధవారం మాఘ పౌర్ణమి పండుగ సంధర్భంగా అచ్యుతాపురం మండలంలోని పూడిమడక మరియు తంతడి గ్రామాలు, పరవాడ మండలంలోని తిక్కవానిపాలెం గ్రామం మరియు ముత్యాలమ్మపాలెం గ్రామం, ఎస్. రాయవరం మండలంలోని రేవుపోలవరం గ్రామం, పాయకరావు పేట మండలంలోని పెంటకోట గ్రామం లలో

తరువాయి 8లో..



## జి.కోడూరు సర్పంచ్ సస్పెన్షన్

**మాకవరపాలెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మాకవరపాలెం మండలంలోని వైసీపీకి చెందిన జీ.కోడూరు పంచాయతీ సర్పంచ్ బొడ్డేటి అమ్మాజీ లక్ష్మిని మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. 14వ, 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ కావడంతో ఈ చర్య తీసుకున్నట్లు అధికారిక సమాచారం. సర్పంచ్ బాధ్యతల నిర్వహణలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, పంచాయతీ నిధులను వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించినట్లు ఆరోపణలు నమోదయ్యాయి. ఇది గ్రామాభివృద్ధి పనులపై ప్రభావం చూపిందని, నివేదికల ఆధారంగా జిల్లా కలెక్టర్ విచారణ జరిపి చర్యలు చేపట్టారు.

### వైభవ్ జ్యూయలర్స్ ఇప్పుడు యలమంచిలిలో

## ఘనంగా ప్రారంభ వేడుకలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :** కోస్తా ఆంధ్రా, తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆధరాభిమానాలతో విశాఖపట్నం, గాజువాక, గోపాలపట్నం, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం, రాజాం, అనంతపురము, అమలాపురము, దిల్సుక్ నగర్, ఎ.ఎస్.రావ్ నగర్ %ఓ% మంచిర్యాలలో 17 బ్రాంచీలతో వైభవ్ జ్యూయలర్స్ (మనోజ్ వైభవ్ జెమ్స్ 'ఎన్' జ్యూయలర్స్ లిమిటెడ్) ప్రసిద్ధి పొందింది. ఉత్తమ నాణ్యత, అనువైన ధరలతో విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణములు, రత్నాలు, వెండి ఆభరణములు, పూజా వస్తువులుతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే. కాగా సోమవారం మెయిన్ రోడ్, యలమంచిలిలో వైభవ్ జ్యూయలరీ 18వ షోరూమ్ ను ఘనంగా ప్రారంభించారు. విశిష్ట అతిథిలు ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ గా పిల్లా రమాకుమారి షోరూమ్ ను ప్రారంభించారు. వైభవ్ సంస్థల సి.ఎమ్.డి భారత మల్లికా రత్న కుమారి గ్రంధి, హోల్ టైమ్ డైరెక్టర్, సాయి కీర్తన గ్రంధి, సి.ఓ.ఓ గొంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంధర్భంగా విశిష్ట అతిధులు మాట్లాడుతూ వైభవ్ జ్యూయలర్స్ తమ విస్తృతమైన శ్రేణి, అద్భుతమైన పనితనంగల బంగారు ఆభరణాలను ఇప్పుడు యలమంచిలి మరియు చుట్టు ప్రక్కల ఉన్న వినియోగదారులకు అందించటం శుభపరిణామమని, అభినందనీయమని ప్రశంసించారు. వైభవ్ సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, జె. రఘునాథ్ మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుత శ్రేణిషాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916 హాల్మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమండ్స్, 925 స్వచ్ఛత కలిగిన 100 శాతం తిరిగి కొనుగోలు హామీ గల స్టెర్లింగ్ సిల్వర్ వస్తువులను, సాధారణ వెండి వస్తువులు మరియు వెండి వివాహ ఆభరణములు అందించాలనే ఉద్దేశ్యంతో తమ వైభవ్ జ్యూయలరీ 18వ షోరూమ్ను యలమంచిలిలో ప్రారంభించుచున్నామని తెలిపారు. ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణములపై తరుగు 6.9 శాతం నుండి మరియు సాధారణ వెండి వస్తువులు %ఓ% పట్టీలపై తయారీ ఛార్జీలు లేకుండా మరియు ఫిబ్రవరి 10 నుండి మార్చ్ 30 వరకు ప్రతీ రూ. 9999లు కొనుగోలుపై ఒక కూపన్ అందించడం జరుగుతుందని అన్నారు. డ్రాలో 3 హోండా ఎక్టివా 110సిసి స్కూటర్లు ముగ్గురు విజేతలకు గెలుచుకొనే అవకాశం యలమంచిలి షోరూమ్లో అందిస్తున్నామని, వినియోగదారులు తమ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సంధర్భంగా జరిగిన "మన యలమంచిలి గురించి తెలుసుకుందాం కాంటెస్ట్" డ్రాలో గెలుపొందిన 7 మంది విజేతలకి (ఒక్కొక్కరికి 1 గ్రాము 22 క్యారెట్ బంగారు కాయిన్ లను అందజేసారు.





### ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ కి

## మద్దతుగా ప్రణవ గోపాల్ ప్రచారం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని కోరుతూ విశాఖకు చెందిన పలువురు నాయకులు వెళ్లి ప్రచారం చేశారు. తాడేపల్లిగూడెం తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జీ, ఎమ్మెల్సీ ఎన్నికల తాడేపల్లిగూడెం నియోజకవర్గ పరిశీలకులు వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఇతర స్థానిక నాయకులు పలు విద్యాసంస్థలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలను అందజేసి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## ఎన్నికలకోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.. కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరిక



కొయ్యూరు, ఫిబ్రవరి10 ప్రభాతవార్త

కొన్ని ప్రజా సంఘాలు నేడు, రేపు రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్‌కు పిలుపు నిచ్చిన నేపథ్యంలో, ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల నియా మవళి అమలులో ఉన్నందున ఎన్నికల కోడ్ ను ఉల్లం ఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ బంద్ కారణంగా దుకాణాలు మూసివేయాల్సిన పని లేదని, అన్ని వ్యాపార సంస్థలు యధావిధిగా కొనసాగుతాయన్నారు. అలాగే ప్రజా రవాణా సేవలు ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనములు యధావిధిగా నడుస్తాయన్నారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించవద్దని తెలిపారు. ప్రభుత్వ నియమాలను అమలు చేసే ఉద్దేశంతో బిఎన్ఎస్ ఎస్ సెక్షన్ 163 అమల్లోకి తేవడం జరిగి దన్నారు. కాబట్టి అనుమతి లేకుండా గుంపుగా కూడిన వారిని మోహంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపుగా ఉండ కూడదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని పక్కదంగా అమలు చేయడం జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

## నేడు మన్యం బంద్..



పాడేరు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త

1/70 భూ బదలాయింపు చట్ట సవరణ చేయాలని స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యలకు నిరసనగా ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాల వేదిక ఈ నెల 11,12వ తేదీల్లో మన్యం బంద్‌కు పిలుపు నిచ్చింది. బంద్ విజయవంతానికి ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాల వేదిక విస్తృతంగా గిరిజన గ్రామాల్లో,వారపు సంతల్లో ప్రచారం నిర్వహించింది. మన్యం బంద్‌కు అన్నివర్గాల ప్రజలు,వ్యాపారులు,ప్రైవేటు వాహన యజమానులు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం,ప్రతి ఒక్క గిరిజనులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు రెండు రోజులు మన్యం బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని బంద్ నిర్వాహకులు కోరారు.అంతేకాకుండా మన్యం బంద్ ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహకరించేలా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిసి అలాగే 1/ 70 చట్టంపై ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల వేదిక ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. బంద్‌ను భగ్నం చేయాలనీ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను ఆసరాగా చూపుతూ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు..ఎన్నికల నిబంధనలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించరాదని లేదని కానీ ప్రభుత్వం ఆదివాసీల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని వేదిక ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించిన వారిలో ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాల వేదిక ప్రతినిధులు,గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, పి.అప్పలనర్సరెడ్డి ఎల్. ఓ.కేంద్ర కమిటీ సభ్యులు సమర్ది మాణిక్యం, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధా కృష్ణ,ఆదివాసీ సేన చుంచు రామబాబు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రతినిధి వంతాల నాగేశ్వర రావు,డీ ఎల్ ఓ ప్రతినిధి కొండపల్లి కాంతారావు,ఎస్ ఎఫ్ ఐ జీవన్ కృష్ణ,వై సీ పీ నాయకులు కూడా సుబ్రమణ్యం,సిపిఎం నాయకులు ఎల్.సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

**పాడేరులో ర్యాలీలు, రాస్తారోకోలు నిషేధం.. పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబంధు**

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉందని పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ దీనబంధు తెలిపారు. ఈనెల 11,12వ తేదీల్లో పాడేరులో బంద్ నిర్వహిస్తున్న నేపథ్యంలో, కోడ్ నిబంధనలు పాటించాలని ఆయన స్పష్టం చేసారు. అనుమతి లేకుండా ర్యాలీలు, రాస్తారోకోలు చేయకూడదన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించరాదన్నారు. బలవంతంగా దుకాణాలు, వ్యాపార సంస్థలు మూయించకూడదని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటామన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి: ఐటిడిఏ ఇన్చార్జి పిఓ అభిషేక్ గౌడ



పాడేరు, ఫిబ్రవరి10,ప్రభాతవార్త

ఆశ్రమ పాఠశాలల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్, ఐటిడి ఏ ఇన్చార్జి పి.ఓ. డా.ఎం.జె.అభిషేక్ గౌడ ఆదేశించారు. సోమవారం గుత్తులపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. వంటగది, స్టోరూం లను పరిశీలించారు. వంటగది, స్టోరూంలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని పలు సూచనలు చేసారు. అనంతరం విద్యార్థినులతో నులిపురుగుల మందులను మింగించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేతులను శుభ్రంగా కడుగుకోవాలని సూచించారు. పరిశుభ్రంగా లేకపోతే సూక్ష్మ క్రిములు చేసి వ్యాధులు దరి చేరతాయన్నారు. 6వ తరగతి, 10వ తరగతులను సందర్శించారు. హిందీ పాఠ్యపుస్తకాలలోని ప్రశ్నలను వేసి విద్యార్థుల సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేసారు. పది, ఇంటర్ తరువాత సరైన చదువులకు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు మేనేజర్ నిర్వాకం : మండల మహిళా సమాఖ్య ఆగ్రహం

### వి.ఓ.ఏ తొలగింపుకు ఆదేశం...ఏపి.డి. దేగలయ్య, మండల సమాఖ్య ప్రతినిధులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు మేనేజర్ నిర్వాకంపై రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు పప్పుల బాలమ్మ, సాగిన దేవి, ఆగ్రహం వ్యక్తం చేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. దూసరపాము గ్రామ పంచాయితీ సుబ్బంపాడు విఓ పరిధిలో అరుణ, స్రవంతి గ్రూపు సభ్యులుకు తెలియకుండా వారి తీర్మానం, సి,సి, ఏపీఎం సంతకాలు లేకుండా ఒక్కో గ్రూపుకు రూ. 20 లక్షలు వారి ఖాతాల్లో జమ కావడం పై ఇప్పటికే వెలుగు ఏ పి. యం రామాంజనేయులు ఆదే శాలు సీసీలు విచారణ చేసిన విషయం తెలిసిందే. సోమవారం మండల సమాఖ్య ప్రతినిధులు బాలమ్మ, దేవి, సమక్షంలో ఏ.పి.డి. దేగలయ్య రెండు గ్రూపులు వారిని వెలుగు కార్యాలయంలో విచారణ నిర్వ హించారు. మాప్రమేయం లేకుండా రూ.40 లక్షలు అప్పులు ఉన్నా నగదుని వేశారని వెల్లడించారు. ఏ.పి.డి దేగలయ్య సూచనలతో ఏ.పి.యం రామాంజనేయులు, బ్యాంక్ లింకే జి యాంకర్ పర్సన్ కిషోర్, మండల సమాఖ్య ప్రతినిధులు, 11 మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరలక్ష్మి, మహి ళా సంఘాల సభ్యులుతో బ్యాంకుకు వెళ్లి అడుగగా వి.ఓ.ఏ చెప్పడం వల్లే రూ.40 లక్షలు వేయడం జరిగిందని, ఇక ముందు అలా జరుగదని మేనేజర్ అన్నట్లు మండల సమాఖ్య ప్రతినిధులు బాలమ్మ, దేవి, అరుణ, స్రవంతి గ్రూపు ప్రతినిధులు బుజ్జమ్మ, సరోజినీ, రమణ, శ్రీదేవి లు తెలిపారు. మహిళా సంఘ నిబంధనలకు వ్యతిరేకంగా తప్పుడు పద్ధతులు అవలంభించిన వి.ఓఏను తొలగించాలని మండల సమాఖ్య నుండి రెండు గ్రూపులకు తీర్మానంను పంపడం జరిగిందని ఏ.పి.డి. దేగలయ్య వెల్ల డించారు. బ్యాంక్ మేనేజర్‌పై పోలీసులకు పిర్యాదు చేస్తున్నట్లు అరుణ, స్రవంతి ప్రతినిధులు అన్నారు. సంఘాలకు తెలియకుండా తీర్మానాలు లేకుండా రూ.40 లక్షలు రెండు గ్రూపులు బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అదే సంఘాలు బ్యాంకు లావాదీవీలు స్టేట్‌మెంట్ అడిగితే మేనేజర్ తీర్మానం లేకుండా ఇవ్వ నని తిరస్కరించడం కొసమెరుపు. ఏ.పి.డి దేగలయ్య, ఏ.పి.యం రామాంజనేయులు, 11 మండలాల మండల సమాఖ్య అధ్యక్షురాలు వరలక్ష్మి, మండల సమాఖ్య ప్రతినిధులు బాలమ్మ, దేవి, సీసీ సుధాకర్, బ్యాంకు లింకేజి యాంకర్ పర్సన్ కిషోర్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## భూకబ్జాల పట్ల కఠినంగా వ్యవహరించాలి

### భీమిలికి ప్రతిరోజూ మంచినీరు ఇచ్చేలా ప్రణాళిక

### కార్పొరేటర్లతో ఎమ్మెల్యే గంటా సమీక్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ, భీమిలి తదితర ప్రాంతాల్లో భూ ఆక్రమణల పట్ల కఠినంగా వ్యవహరించాలని కార్పొరేటర్లకు సూచించారు. దీని వల్ల ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి అస్తవ్యస్తంగా తయారవుతుందని, కబ్జాల విషయంలో ఉక్కుపాదం మోపాలన్నారు. భీమిలి నియోజవర్గం పరిధిలోని జీవీఎంసీ వార్డుల్లో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం సమీక్షించారు. భీమిలి జోన్ పరిధిలో రోజు విడిచి రోజు మంచినీరు ఇస్తున్నారని కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. రూ.25 కోట్లతో ట్రీట్మెంట్ ప్లాంట్ తదితర పనులు మాట్లాడితే సమస్య పరిష్కారమై ప్రతి రోజూ నాణ్యమైన నీటిని భీమిలి ప్రజలకు ఇవ్వవచ్చని తెలిపారు. ప్రస్తుతం మిగిలిన ప్రాంతాలకు జీవీఎంసీ రోజూ మంచినీరు ఇస్తున్నారని, భీమిలి జోన్ లో కూడా అదే స్థాయి సరఫరా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తామని ఎమ్మెల్యే గంటా హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల గురించి జీవీఎంసీ సీఈ శివప్రసాద్ తో మాట్లాడి, వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల మంజూరులో ఏక రూపత ఉండేలా చూడాలన్నారు. బిల్లాలమెట్ట కాలనీలో ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర నివేదిక తీసుకుని, నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చూస్తానని గంటా తెలిపారు. భీమిలి రోడ్ల విస్తరణ వెడల్పు ఏ మేరకు ఉండాలనేది స్థానికులతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. భీమిలి, మధురవాడ జోన్ లలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ తదితర విభాగాల్లో సమస్యలను కార్పొరేటర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. టీడ్కో ఇళ్ల కేటాయింపును త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. సింహాచలం టీవీ టవర్ కాలనీలో జీవీఎంసీ రోడ్ నిర్మాణాన్ని దేవస్థానం అడ్డుకోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై ఈఓ వి.త్రినాథరావుతో మాట్లాడి అభివృద్ధి పనులు అడ్డు కోవద్దన్నారు. కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, పి.వి.నరసింహం, దాడి రమేష్ నాయుడు, పార్టీ నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల గడువు

### 11న పరిశీలన, 13న ఉపసంహరణ

(7వ పేజీ నుంచి తరువాయి)

అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఆఖరి రోజు దాఖలైన రెండింటితో కలిపి ఇప్పటి వరకు మొత్తం 10 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో పోటీకి దిగేందుకు ఆసక్తి కనబరుస్తూ వివిధ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో పది మంది నామినేషన్లు వేశారు. అయితే వీరి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ 11న, ఉప సంహరణ 13న ఉంటుంది. పరిశీలన, ఉపసంహరణ పూర్తయిన తర్వాత బరిలో ఎంత మంది నిలుస్తారన్నది తేలుతుంది. దాని తర్వాత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తుల కేటాయింపు, ఇతర ప్రక్రియలు కొనసాగుతాయి.

**నామినేషన్లు వేసిన అభ్యర్థులు**

కోసూరు రాధాకృష్ణ, పాకలపాటి రఘువర్మ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, కోరెడ్ల విజయ గౌరి, నూకల సూర్యప్రకాశ్, రాయల సత్యనారాయణ, గాదె శ్రీనివాసులు నాయుడు,పోతల దుర్గారావు, పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావు ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి నామినేషన్ల గడువు ముగిసే వరకు మొత్తం ప్రక్రియను ఆర్వో ఆదేశాల మేరకు ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ పర్యవేక్షించారు. నోడల్ అధికారి దయానిధి, ఎన్నికల సెల్ అధికారులు ఇతర సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేశారు. అభ్యర్థులకు పూర్తి సహాయ, సహకారాలు అందజేశారు.

## మాఘ పౌర్ణమి సముద్ర స్నానాలకు ఏర్పాట్లు చేయాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

సముద్ర తీరాలలో పవిత్ర స్నానాలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ప్రమాదాలు జరుగకుండా రక్షణ ఏర్పాట్లు, మౌలిక సదుపాయలు, రవాణా, వైద్య సౌకర్యాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటుచేయాలని తెలిపారు. భక్తులు స్నానం చేసేటప్పుడు సముద్రంలోకి లోతుగా వెళ్లకుండా సముద్రంలో దాదాపు దూరం వరకు స్తంభాలతో ఫిషింగ్ నెట్ బారికేడ్లను ఏర్పాటు చేయాలని, మహిళలు తడి బట్టలు మార్చుకోవడానికి తాత్కాలిక షెడ్లు, సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈతగాళ్లకు నియమించాలని వారికి గుర్తింపు జాకెట్లు / డ్రెస్ కోడ్ అందించాలని, పోలీస్ రక్షణ మరియు పార్కింగ్, ట్రాఫిక్ క్లియరెన్స్ కు సిబ్బందిని నియమించాలని తెలిపారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరవుతున్నందున అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సిబ్బంది అప్రమత్తతతో ఉండాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని, ప్రజలను అప్రమత్తం చేయడానికి సరైన ప్రకటనల కోసం పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, ఆరోగ్య శాఖ ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణకు పంచాయతీ సిబ్బందిని నియమించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సేవలందించుటకు అంబులెన్సును సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. సంబంధిత మండలాల తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, పర్యవేక్షణ, సమన్వయం కోసం బాధ్యులైన అధికారులను నియమించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

## విశాఖ పోలీసుల పనితీరు భేష్.. డిజిపి కితాబ్

(7వ పేజీ నుంచి తరువాయి)

కమిషనర్ సంకబ్రత బాచి గణాంకాలతో సహా డిజిపి కి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం డిజిపి హరీష్ కుమార్ గుప్త మాట్లాడుతూ పోలీసుల పనితీరును అభినందిస్తూ వారి విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించాలని , మౌలిక సదుపాయాలు కలిగి ఉండాలని సూచించారు. విశాఖలో నేరాలు పెరిగితే ఉపేక్షించేది లేదని డ్రగ్స్ ఇతర మారకద్రవ్యాలు అక్రమ రవాణా వినియోగంపై ఉక్కు పాదం మోపాలని తెలిపారు. నగరంలో రౌడీయిజానికి తావు లేకుండా చూడాలని ఆదేశించారు. పోలీసులు విధులతో పాటు కుటుంబాన్ని కూడా చూసుకోవాలని, ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు. సెల్ కాన్ఫరెన్స్ సమయం అడిగి తెలుసుకున్నారు. గ్రీవెన్స్ ఏమైనా ఉంటే చెప్పాలని అడగగా అధికారులు తెలిపిన విషయాలను ఆయన రాసుకున్నారు. సిబ్బంది సమస్యలను త్వరలోనే పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీసీపీ , ఏ డి సి పి లు, ఏసీపీ లు, సీఐ లుపాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ



ఆనందపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని గుడిజాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం నంది ఫౌండేషన్ సంస్థ క్రీడ పరికరాలను పంపిణీ చేసింది. నాన్ హి కలి ప్రాజెక్ట్ లో భాగంగా 104 మంది విద్యార్థులకు క్రీడా పరికరాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎల్ ఎస్ ఎన్ పాత్రుడు, స్కూల్ కమిటీ చైర్మన్ సినగం శశి, స్కిల్ అసోసియేట్ ఎం. పుష్ప, ట్రైనర్ బి.జగదీష్ పాల్గొన్నారు.

## ప్రమాదల నియంత్రణకు సహకరించండి




మాధవధార :ఫిబ్రవరి 10ప్రభాతవార్త

వాహనదారులు రహదారి భద్రతపై దృష్టి పెట్టి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఇంచార్జ్ ఉప రవాణా కమీషనర్ ఆర్. సి. హెచ్ . శ్రీనివాస్ అన్నారు. కోరడమైనది. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం ఆనందపురంలో ఎలమర్తి ఫార్మసీ కాలేజి విద్యార్థులకు రహదారి పద్ధతి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారి యం.బుచ్చి రాజు పాల్గొన్నారు.18 సంవత్సరాలు నిండిన తరవాతనే డ్రైవింగ్ లైసెన్సు పొందాలని,లైసెన్సు తీసుకునే విధానం,గుడ్ సమారిటన్ గైడ్ లైన్స్ పాటించాలని,మైనర్లు వాహనాలు నడపరాదని అతివేగం మరియు రాంగ్ రూట్లో వెళ్ళడం వలన 70% పైగా ప్రమాదాలకు జరుగుతున్నాయన్నారు.యువత ద్విచక్ర వాహనం పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని,సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనం నడిపి ప్రమాదాలకి గురి కాకూడదని, రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఇతర అంశాల పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ వేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మోటార్ తనిఖీ అధికారులు మరియు కాలేజ్ సిబ్బంది, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు

## ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు

### ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన బడ్డీలను వెంటనే తొలగించాలి..

### ద్వారకా ట్రాఫిక్ సీఐ కె ఎన్ ఎస్ వి ప్రసాద్




ఆరిలోవ , ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

పెదగదిలి జంక్షన్ వద్ద ఈ మధ్యకాలంలో పదుల సంఖ్యలో రోడ్డు ఇరువైపులా ఇష్టానుసారంగా బడ్డీలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, రెండు రోజుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బడ్డీలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్కు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని ద్వారకా ట్రాఫిక్ సిఐ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయిబాబా టెంపుల్ మీదుగా వెళ్లే దారిలో అదేవిధంగా పెదగదలి జంక్షన్ నుండి తోటగరువు కి వెళ్లే బ్రిడ్జ్ పక్కన ఉన్న బడ్డీలు కారణంగా తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యను సీఐ ప్రసాద్ తో పాటు ఎస్ఐ సీమల శ్రీకాంత్ కలిసి పర్యవేక్షించారు. రోడ్లు ఇరువైపులా పెద్ద పెద్ద బడ్డీలు ఏర్పాటు చేయడం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. చిరు వ్యాపారాలు ఇష్టానుసారంగా రోడ్లపై వ్యాపారాలు కొనసాగించడంతో వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతూ.. ప్రమాదాలకు గురవుతున్నారని, అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారాలు వెంటనే బీ అర్ టీ ఎస్ రోడ్డు పైన వ్యాపారాలు ఆపాలని లేని యెడల వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గందవరం గ్రామంలో విజయవంతంగా భూముల రీసర్వేను నిర్వహించాలి.

పద్మనాభం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండలంలో గందవరం గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న భూముల రీసర్వేను సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర అశోక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ గ్రామంలో భూమల రీసర్వే ఎలాజరుగుతుందని అడిగారు. దీనిపై రైతులు మాట్లాడుతూ పూర్వం గ్రామంలో జరిగిన బారీ అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోవడంతో తమ వద్ద భూమలకి సంబందించి ఆధారాలు లేవని వారు చెప్పారు. అయితే ఈ ఆధారాలు ఉంటే సర్వేచేస్తామని అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని వారు చెప్పడంతో జె.సి.మయూర అశోక సర్వే సిబ్బంది, వి.ఆర్.ఒ.పైన మండిపడ్డారు.భూముల రీసర్వేను విజయవంతంగా చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఒ.సంగీతమాదూర్, తహాశీల్దారు ఆనందరావు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో వాసుపల్లి సతీష్ కాంస్య పథకం



విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

న్యూ ఢిల్లీలో ఇటీవల జరిగిన 4వ ఓపెన్ ఇండియా ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నగరానికి చెందిన వాసుపల్లి సతీష్ కాంస్య పతకాన్ని సాధించి సత్తా చాటాడు. సోమవారం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఫౌండేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కిక్ బ్యాకింగ్ లీగ్ ప్రెసిడెంట్ టెంకి దుర్గ ఆధ్వర్యంలో సతీష్ ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఈ నెల 1 నుండి 5 వరకు జరిగిన ఛాంపియన్ షిప్ లో 18 దేశాలు పోటీ పడ్డాయని తెలిపారు. ఏపీ నుండి ప్రాతినిధ్యం వహించిన వాసుపల్లి సతీష్ సూపర్ హెవీ వెయిట్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించాడని తెలిపారు. కాంస్య పతకాన్ని సాధించిన సతీష్ మాట్లాడుతూ ఈ విజయం సాధించేందుకు ఎంతో కృషి చేశానని, పతకం అందుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని సతీష్ పేర్కొన్నారు. ఏప్రిల్ లో థాయ్ లాండ్ లో జరగనున్న అంతర్జాతీయ పోటీల్లో బంగారు పతకం సాధించడమే లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో కోచ్ వాసుపల్లి అప్పలరాజు, కిక్ బాక్సింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు జి.వి.రామచంద్ర రావు,ఆనంద్ బాలు, ఎం.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం బంద్‌కు యు.టి.ఎఫ్.సిఐటియు ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



11,12 తేదీల్లో జరిగే మన్యం బంద్‌కు యుటిఎఫ్, ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని ఆయా సంఘాల నాయకులు సోమవారం తెలిపారు. రాజవొ మ్మంగిలో యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు కారం రాంబాబు సమక్షంలో అధ్యక్షులు పి.వి సుబ్బారావు అధ్యక్షతన అత్యవసర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఆదివాసీల హక్కులను సవరించాలని శాసన సభ స్పీకర్ సూచించడం అన్యాయం దానికి నిరసనగా 11,12 తేదిల్లో జరిగే మన్యం బంద్‌కు అల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ అలాగే సీఐటీయూ, ప్రజాసంఘాలు, రాజవొమ్మంగి మండల శాఖ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు, యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కారం రాంబాబు, అధ్యక్షులు పి.వి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, సహధ్యక్షులు జి శ్రీను, మహిళా సహధ్యక్షురాలు కోడూరి లోవ రాజు, కోశాధికారి ఆవూరి సతీష్,పత్రికా కార్యదర్శి టీవీఎల్ఎన్ మూర్తి ఆడిటర్ మఠం శేఖర్ బాబు,జిల్లా కార్యదర్శులు మిరియాల రమేష్ బాబు, తీగల బుజ్జియ్య,జిల్లా కౌన్సిలర్లు మఠం ఉదయ్, బీరబోయిన వెంకటలక్ష్మి, పొట్టబోయిన రమణ, దాసరి పైడిమల్లి, మిరియాల సత్యవతి, బీరబోయిన మురళి, ఈక గోపి నీలాద్రి రాజబాబు తదితర యుటిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## 12న రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బంద్‌పై కలెక్టర్‌తో చర్చించిన జేఏసీ బృందం



పాడేరు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త

ఈ నెల 12న జరగబోయే రాష్ట్ర వ్యాప్త ఏజెన్సీ బంద్ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను జేఏసీ బృందం సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. బంద్ విషయాలను కలెక్టర్‌కు వివరించారు. ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, శతక బుల్లి బాబు (కాంగ్రెస్ పార్టీ పాడేరు జిల్లా అధ్యక్షులు)సుర్ల అప్పారావు (బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు), గిరిజన విద్యార్థి సంఘం (జి ఎస్ యు )రాష్ట్ర సమన్వయకర్త వర కిషోర్ కిరసాని, పెదబయలు డివిజన్ అధ్యక్షులు మణుగూరు బాబుజి తదితరులు పాల్గొన్నారు.


**మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గాజువాక వారి కోర్టులో**
**O.S. 179/2024**

బిట్వీన్
శ్రీ గల్లా రమేష్ ...వాది
అండ్
శ్రీ నల్లమోతు సరేంద్ర మరియు ఇతరులు ...ప్రతివాదులు

**సమన్స్**

To,
ప్రతివాది నెం. 2:
శ్రీ పడాల శ్రీధర్ రెడ్డి, S/o. వెంకటరెడ్డి,
నివాసం: డోర్ నెం. 58-24 -31/1,
జయప్రకాష్ నగర్, బుచ్చిరాజుపాలెం,
విశాఖపట్నం-530 027.

పైదావా నెంబరు నందు పైన తెలిపిన వాది గారు మీపై మరియు ఇతరులపై పర్మినెంట్ ఇంజంక్షన్ కొరకు పై దావాను దాఖలు చేసియున్నారు. కావున పైదావాలో శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు మీరు అందుకొనని కారణంగా మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క హాజరు కొరకు **తేది. 27-02-2025**న వాయిదా అయి వున్నది. ఆ దినమున మీరు ఉ॥ గం॥10.30 ని॥లకు స్వయంగాగానీ, వకీలు గారి ద్వారాగాని పై తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియ పర్చవలెను. లేనియెడల పైదావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

**M. GAYATHRI**, Advocate
# 32-6-1/12A, Nathayyapalem, BHPV Post,
Gajuwaka, Visakhapatnam.**Cell:92904 85412**



**మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గాజువాక వారి కోర్టులో**
**I.A. 322/2024 in O.S. 179/2024**

బిట్వీన్
శ్రీ గల్లా రమేష్ ...పిటీషనర్/వాది
అండ్
శ్రీ నల్లమోతు సరేంద్ర మరియు ఇతరులు ...రెస్పాండెంట్/ప్రతివాది

**నోటీసు**

To,
రెస్పాండెంట్ నెం. 2:
శ్రీ పడాల శ్రీధర్ రెడ్డి, S/o. వెంకటరెడ్డి,
నివాసం: డోర్ నెం. 58-24 -31/1,
జయప్రకాష్ నగర్, బుచ్చిరాజుపాలెం,
విశాఖపట్నం-530 027.

పైపిటీషన్ నెంబరు నందు పైన తెలిపిన పిటీషనర్/వాది గారు మీపై మరియు ఇతరులపై టెంపరరీ ఇంటెర్మ్ ఇంజంక్షన్ కొరకు దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌పై శ్రీ కోర్టువారు తేది. 17-05-2024న టెంపరరీ ఇంటెర్మ్ ఇంజంక్షన్ మీపైన మరియు ఇతరులపైన ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై పిటీషన్‌లో శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకొనని కారణంగా మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీయొక్క హాజరు కొరకు **తేది. 27-02-2025**న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు ఉ॥ గం॥10.30 ని॥లకు స్వయంగాగానీ, వకీలు గారి ద్వారాగాని పైతెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనియెడల పై పిటీషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలులేవని భావించి శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

**M. GAYATHRI**, Advocate
# 32-6-1/12A, Nathayyapalem, BHPV Post,
Gajuwaka, Visakhapatnam.**Cell:92904 85412**

## అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ

అనకాపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ చేతుల మీదుగా బాబాసాహెబ్ అంబేద్కర్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కేకును కట్ చేసారు. ఎస్.చంద్రశేఖర్ (ఆర్ఇసిఎస్) ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఈశ్వరరావు, ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా అధ్యక్షులు బోని గణేష్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మైలపల్లి పోతురాజు, కోనపల్లి సత్యనారాయణ, బీఎస్పీ నాయకులు సూదికొండ మాణిక్యాలరావు, కోన సంతోష్, బండి అప్పారావు, రామచంద్రరావు, శ్రీనివాసరావు, కారు శాంతి కుమార్ పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల రామాయణ ఘట్టాలు

అనకాపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



తిమ్మరాజుపేట శ్రీరామాలయ పున: నిర్మాణ ముగింపు వేడుకల్లో భాగంగా ఆ గ్రామానికి చెందిన చిన్నారులు సుమారు 85 మంది బాల బాలికలు రామాయణ ఘట్టాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన గ్రామస్తులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్మాణ కమిటీ మెంబర్ శరగడం జగదీష్, గురువులు మళ్ళ రాజేశ్వరి, శరగడం ఇందు, కాండ్రేగుల సంధ్య, ధన, గాయత్రి, భవ్య, మొల్లేటి సూరిబాబుని గ్రామస్తులు సత్కరించారు.

## ఎంపీ సాన సతీష్‌ను సత్కరించిన తోట



నక్కపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

ఎంపి శానా సతీష్‌ను జనసేన నాయకులు మాజీ ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ ఘనంగా సత్కరించారు. రాజమహేంద్రవరంలో జరిగిన అభినందన కార్యక్రమంలో తోట ఎంపీ శానా సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఆయనతో పాటు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇందుకూరు సుధారాజు ఉన్నారు.

## కెవిపిని కలిసిన జనసేన నేత తోట

నక్కపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మాజీ రాజ్యసభ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెవిపి రామచంద్ర రావును ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన నాయకులు తోట నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో తోట నగేష్ కెవిపిని కలిసి విశాఖ, అనకాపల్లి జిల్లాలకు సంబంధించిన పలు రాజకీయ విషయాలు ఆయనతో మాట్లాడారు.



## కోడిపందాల శిబిరంపై దాడి.!

నక్కపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండలంలోని సిహెచ్ఎల్ పురం గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న శిబిరంపై ఎస్సై సన్నీబాబు ఆధ్వర్యంలో సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద 1250 నగదు, రెండు కోళ్లు స్వాధీనుపరచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా నులిపురుగుల దినోత్సవం

నక్కపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం నక్కపల్లి మండలం గుడిచర్ల ఎస్.రాయవరం మండలం పెనుగోలు పీహెచ్సీల ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రలను అన్ని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం వారికి వేయించారు. ముందుగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు చేతుల మీదుగా ఈ నులిపురుగుల నివారణ మాత్రలను ఆయా ఆయా ఏఎన్ఎంలకు అందజేశారు. అవగాహన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేష్, ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శి పివిపి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## నామినేషన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన బుద్ద

అనకాపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ నామినేషన్ ర్యాలీని శాసనమండలి మాజీ సభ్యులు, ఎన్నికల పరిశీలకులు బుద్ద నాగ జగదీశ్ జెండా ఊపి ప్రారంభించారు. భీమవరం నియోజవర్గం వీరవాసం మండలం నుండి సుమారు 50 కార్లలో స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ తోట సీతామాలక్ష్మి భీమవరం పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు ఇందుకూరి సుబ్రమణ్యం రాజు, ఏలూరు కూటమి నాయకులు జండా ఊపి బయలుదేరారు.

## దేశీయ పసుపు సాగును ప్రోత్సహిస్తాం:జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్


పాడేరు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త




గిరిజన రైతులు పండిస్తున్న సాంప్రదాయ దేశీయ పసుపు సాగును ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. డిజిటల్ గ్రీన్ సంస్థ, మిలిండా గేట్స్ ఫౌండేషన్ సౌజన్యంతో సోమవారం స్థానిక విఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన పసుపు కొనుగోలు దారులు, విక్రయదారులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు వర్కుషాపుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పసుపు సాగులో అల్లూరి సీతారామరాజు జిల్లా 60 శాతం వాటాను ఆక్రమించిందన్నారు. గిరిజన వ్యవసాయ ఉత్పత్తులపై డిల్లీలో చర్చ జరుగుతోందన్నారు. గిరిజన రైతులు సేంద్రీయ పసుపును సాగు చేస్తున్నారని చెప్పారు. పసుపు సాగులో గిరిజన రైతులకు మెళకువలపై అవగాహన కల్పిస్తే మంచి దిగుబడులు సాధిస్తారని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ పసుపు పంటలో గిరిజన రైతులు సాగు చేస్తున్న పసుపుమేటిని పేర్కొన్నారు. పసుపు పంటను దళారులకు విక్రయించకుండా నేరుగా వాణిజ్య సంస్థలకు విక్రయిస్తే గిట్టుబాటు ధర పొందవచ్చన్నారు. కర్కుమిన్ ఉన్న పసుపును సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. స్పైసెస్ బోర్డు రాయితీపై గిరిజన రైతులకు పసుపు ఉడకబెట్టే యంత్రాలను సరఫరా చేయాలని స్పైసెస్ బోర్డు అధికారులకు సూచించారు. ఆసుపును ఉడకబెట్టి ఆరబెట్టేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాల న్నారు. ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు డా.ఎం.జి.మునిరెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.సంద్, జిల్లా సెరీ కల్చర్ అధికారి అప్పారావు, స్పైసెస్ బోర్డు సహాయ సంచాలకులు వి.విజీషా, ఉద్యాన శాస్త్ర వేత్త సి.హెచ్. బిందు, ఇమిర్చా ప్రాజెక్టు మేనేజర్ డా.జ్యోతి, స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర అధికారి బి.కల్యాణి, వ్యవసా యాధికారులు, ఉద్యానవన అధికారులు, 15కొనుగోలు సంస్థలు, 350 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు : ఎస్సై వెంకటేశ్వరరావు

చింతపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



నేడు, రేపు రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల నియామవళి అమలులో ఉన్నందున ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బంద్ కారణంగా దుకాణాలు మూసివేయాల్సిన పని లేదని అన్ని వ్యాపార సంస్థలు యధావిధిగా కొనసాగుతాయి అన్నారు. అలాగే ప్రజా రవాణా సేవలు ఆర్టీసీ బస్సులు ఇతర వాహనములు యధావిధిగా నడుస్తాయని అన్నారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించ వద్దని తెలిపారు. ప్రభుత్వ నియమాలను అమలు చేసే ఉద్దేశంతో బిఎంఎస్ఎస్ సెక్షన్ 163 అమల్లోకి తేవడం జరిగిందన్నారు. కాబట్టి అనుమతి లేకుండా గుంపుగా కూడిన వారిని మోహంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపుగా ఉండకూడదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అమలు చేయడం జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



పిల్లలందరూ నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా అనకాపల్లి పట్టణంలో గల నర్సింగరావుపేట జి.వి.ఎమ్.సి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలన్నారు. 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు లోపల ఉన్న విద్యార్థులందరూ ఒక అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని, మాత్రల వలన ఏ విధమైన ఇబ్బందులు ఉండవని, ఒకవేళ ఏవైనా ఇబ్బందులు తలెత్తినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా స్కూల్ కి రాకపోతే వారికి మరలా ఈ నెల 17వ తేదీన మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. నులి పురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోకుండా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాలలోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఉంటాయని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్లు ఉపయోగించిన తరువాత చేతులు సబ్బుతో కడగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి.రవి కుమార్, జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ జె. ప్రశాంతి, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, అనకాపల్లి జి.వి.ఎమ్.సి. జోనల్ కమీషనర్ బి.వి.రమణ, మండల విద్యాశాఖ అధికారి ఎస్ కోటేశ్వరరావు, పాఠశాల హెడ్ మాస్టర్ జి.బ్రాహ్మజీ, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం: ఎండిఓ దెందుకూరి




నక్కపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

విజృంభిస్తున్న పలు రకాల క్యాన్సర్ వ్యాధి నివారణకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించి కృషి చేద్దామని ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు పిలుపునిచ్చారు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు వెలుగు కార్యాలయం నందు విఓఏలకు, ఈసి సభ్యులకి రెండవ దఫా క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి నక్కపల్లి సిహెచ్ డా.అనూష, గైనకాలజిస్ట్ ఐసిటిఎస్ కౌన్సిలర్ రమణమ్మలు పాల్గొని బెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్(నోటి క్యాన్సర్)పై పూర్తి అవగాహన కల్పించారు, ఏ విధంగా లక్షణాలు ఉంటాయి అనేది వివరించారు.అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్య పరచాలని గ్రామాల్లో ఉన్న వైద్య సిబ్బందికి సూచించారు, ఎంపిడిఓ సీతా రామరాజు మాట్లాడుతూ అన్ని పంచాయతీలో, సచివాలయం సిబ్బంది విజయవంతంగా జరిగేటట్లు చూసుకోవాలని కోరారు. ప్రతిరోజు ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామాల్లో జరిగే అవగాహన కార్యక్రమాలు ఇంటింటికి జరిగే ప్రచార కార్యక్రమాన్ని నేరుగా జిల్లా కలెక్టర్ పరిశీలిస్తారని తెలిపారు. ఏపీఎం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెలుగు సిబ్బంది ఉన్నారు.

## అట్టహాసంగా భావన ఋషి వార్షిక కళ్యాణం..

### తరలివచ్చిన భక్తులు... ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు...





నక్కపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మండలంలోని సిహెచ్ఎల్ పురం గ్రామంలో పద్మశాలీ మార్కండేయ సంక్షేమ సంఘం, భావనారుషి ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో సోమవారం భద్రావతి సమేత భావనారుషి వార్షిక కల్యాణోత్సవం అట్టహాసంగా వేలాది మంది భక్తులను నిర్వహించారు. ప్రతీ ఏటా శూలాల సంబరంలో భాగంగా మొదటగా స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించడం పూర్వం నుంచి ఆనవాయితీగా వస్తోంది. రాజమహేంద్రవరానికి చెందిన ఆమంచి ఆంజనేయ గురుస్వామి వేదమంత్రాలు నడుమ కల్యాణ తంతు కన్నులు వైభవంగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ్ ఉత్సవాల సందర్భంగా రంగురంగుల అలంకరణతో ఆకట్టుకున్న విద్యుత్ అలంకరణలు చూడ ముచ్చటగా కనిపించాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని కట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ధర్మనిధిలో భక్తులను భాగస్వామ్యం చేయాలి: ఎస్ఎస్ఎఫ్ జిల్లా మహిళా ధర్మప్రచారక్ లలిత

నక్కపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామూహిక పూజలతో పాటు, ధర్మనిధి సేకరణలో కూడా భక్తులను భాగస్వామ్యం చేస్తే, కార్యక్రమాలు మరింత విజయవంతమవుతాయని సమరసతా సేవా ఫౌండేషన్ (ఎస్ఎస్ఎఫ్) జిల్లా మహిళా ధర్మ ప్రచారక్ కలిగట్ల లలిత అన్నారు. సోమవారం మండలంలోని ఉద్దండపురంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఆదివారం సూర్యనమస్కారాలు ఆలయాలు కేంద్రంగా చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గం ధర్మ ప్రచారక్ మైలపల్లి శ్రీను, మండల కన్వీనర్ శ్రీమంతుల సాంబ, గౌరవ అధ్యక్షుడు దవరసింగి రాంబాబు, విజయ్, మండల మహిళా కన్వీనర్ కృష్ణకుమారి, కో-కన్వీనర్ వెదుళ్ల నాగలక్ష్మి,శివ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నర్సీపట్నం,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు సోమవారం తెలిపారు. మాకవరపాలెం మండలం చంద్రయ్య పాలెం గ్రామానికి చెందిన వంటాకుల గంగాధర్ (28) నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో జరిగిన పండుగకు వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి రాత్రి 1.20 గంటలకు వస్తూ సుబ్బారాయుడుపాలెం వద్ద చెట్టును ఢీకొట్టినట్లు చెప్పారు. దీంతో తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందినట్లు చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమావేశాలు, ర్యాలీలు,ధర్నాలు నిషేధం..

పాడేరు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, అల్లూరి సీత రామరాజు జిల్లా పాడేరు సబ్ డివిజన్ పరిధిలో ముందస్తు అనుపతి లేకుండా ఎటువంటి, సమావేశాలుగాని, ధర్నాలు గాని, ర్యాలీలు గాని నిర్వహించుట నిషేధించామని అల్లూరి జిల్లా పాడేరు డీఎస్పి ఎస్.కె.సహబజ్ అహ్మద్ వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ద్వంసం చేయుట, దుకాణాలను, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసి వేయించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించుట, బస్సులు అపివేయుట, అత్యవసర సర్వీస్ లకు మరియు ప్రజా జీవనానికి అంతరాయం కలిగించే చర్యలకు పాల్పడిన యెడల అటువంటి వ్యక్తులపై పోలీసు శాఖ చట్టరీత్యా తీసుకుని చర్యలకు బాధ్యులు అవుతారని డిఎస్పీ హెచ్చరించారు.ఈ చర్యలను ప్రజలందరూ అర్ధం చేసుకొని పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

## పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత

హుకుంపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఉంటే నులిపురుగుల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థి నులకు మాత్రలు వేయించారు. విద్యార్థినులకు నులుపురుగులు ఏ విధంగా వస్తాయి దాని మూలంగా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి విద్యార్థినులతో పాటు కలెక్టర్ మాత్రలు వేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు వ్యాధులు బారిన పడకుండా ముఖ్యంగా కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, రక్తహీనత, ఆకలి వేయకపోవడం, వంటి వ్యాధులు కలిగించే నులిపురుగులును పూర్తిగా నిర్మూలించాలని సూచించారు. విద్యార్థిలు, తప్పక ఈ మాత్రం వేసుకోవాలని లేనిచో ఒక విద్యార్థిని నుంచి మరొక విద్యార్థికి సంక్రమించే, అవకాశాలు ఎక్కువగా ఉందని కావున తప్పక ఈ నులిపురుగులు మాత్రలను వేసువాలని కోరారు. జిల్లాలో మూడు లక్షల 35వేల మంది పిల్లలు ఉన్నారని అందరికీ మాత్రలు వేయించాలన్నారు. ఈ మాత్రలు వేయించుకోకుండా గ్రామాలలో ఉండిపోయిన వారికి తప్పకుండా వేసేటట్టు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్యాధికారి జమాల్ బాషా, ఎస్-ఎస్పిఓ స్వామి నాయుడు, ఆర్‌బిఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రతాప్, డిడి రజిని, వైద్యధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దుర్గమ్మ వారి ఆలయ పదవ వార్షికోత్సవం... ఘనంగా ఏర్పాట్లు .!

నక్కపల్లి,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ఉపమాక దుర్గాదేవి ఆలయం పదవ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఏకాహం (భజన) కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం ఉదయం 6 గంటలకు ఏకాహం ముగుస్తుంది. పలు గ్రామాల నుండి భజన సమాజ బృంద సభ్యులు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంతంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకటరమణ తెలిపారు.ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి పూల అలంకరణ చేపట్టారు. మంగళవారం అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకునేందుకు రానున్నారు. ఈ మేరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

సైబర్ నేరాల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు. సోమవారం మునగపాక స్టేషన్‌ను అకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై పలు సూచనలు చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కూడళ్ల వద్ద, ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు, రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వ హించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేం దుకు, ప్రధాన కూడళ్ల వద్ద, ఇతర కీలక ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ట్రాఫిక్ నియంత్రణను కఠినతరం చేయాలని తెలిపారు. స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. స్టేషన్ ప్రాంగణంలో ఉన్న సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకుని, వాటికి సంబం ధిత కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారు ప్రస్తుతం ఏ పనులు చేస్తున్నారో గమనించాలని సూచించారు. దొంగతనాలు ఇతర నేరాలను అరికట్టేందుకు గస్తీ విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలని, రాత్రిపూట గస్తీని మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఎలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ధనుంజయ రావు, మునగపాక ఎస్సై పి.ప్రసాదరావు సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్ పై పోలీసు విచారణ

గొలుగొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



జోగంపేట సచివాలయం పరిధిలో ఉన్న సాలిక మల్లవరం గ్రామపంచాయతీలో పింఛన్ సొమ్ము స్వాహా చేసిన వెల్ఫేర్ అసిస్టెంట్ మామిడి రాజశేఖర్ పై ఎస్సై వి.రామారావు సోమవారం విచారణ చేప ట్టారు. జోగంపేట పంచాయతీ కార్యదర్శి అందిం చిన ఫిర్యాదుపై నిజం చేస్తున్నామని వెల్ఫేర్ అసిస్టెంట్ పింఛను దారులు సొమ్మును కాజేసి పరారీపై అం దులో ఫిర్యాదుతో గ్రామంలో విచారిస్తున్నామన్నారు. 3న పొగచెట్లపాలెం గ్రామంలో పది మంది నుండి బయోమెట్రిక్ సహకరించి పింఛన్ సొమ్ము ఇవ్వ కుండా రూ.40 వేలు స్వాహా చేశాడని అన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. గ్రామంలో పింఛన్ దారులతో సమావేశమై వివరాలను నమోదు చేసుకుంటున్నామని విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.. జీకేవీధి సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ప్రజా సంఘాలు వివిధ పార్టీల నేతలు నేడు,రేపు రాష్ట్రవ్యాప్త మన్యం బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జీకేవీధి సబ్ ఇన్స్పెక్టర్ అప్పల సూరి హెచ్చరించారు.సోమవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ బంద్ కారణంగా దుకాణాలు మూసివేయాల్సిన పని లేదని, అన్ని వ్యాపార సంస్థలు యధావిధిగా కొనసాగుతాయన్నారు. అలాగే ప్రజా రవాణా సేవలు ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనములు యధావిధిగా నడుస్తాయన్నారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించవద్దని తెలిపారు. ప్రభుత్వ నియమాలను అమలు చేసే ఉద్దేశంతో బిఎంఎస్ ఎస్ సెక్షన్ 163 అమల్లోకి తేవడం జరిగిందన్నారు. కాబట్టి అనుమతి లేకుండా గుంపుగా కూడిన వారిని మోహంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసు కుంటామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపుగా ఉండకూడదన్నారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుం దని, అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## పెళ్లి పేరుతో వంచన..!!

### మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారం -ఇన్స్టా ద్వారా ట్రాప్ చేసిన యువకుడు -ప్రేమ, పెళ్లి పేరుతో మోసం -పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు -నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

నేడు సోషల్ మీడియాను మంచి కంటే చెడుకే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఎక్కడ చూసినా సోషల్ మీడియా బాధితులు పెరుగుతూనే ఉన్నారు. కొందరు బాధితులు డబ్బు పోగొట్టుకోగా మరి కొందరు తమ ఆస్తులను సైతం అమ్ముకుంటున్నారు. కేటుగాళ్లు అసాంఘిక కార్యకలాపాలకు ఈ సోషల్ మీడియాను ఉపయోగిస్తూ ఉండటం వల్ల చాలామంది బాధితులుగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొందరు పరువు ప్రతిష్టల కోసం పోలీసుల వరకు వెళ్లడం లేదు.ఇలా పోలీస్ స్టేషన్లకు రాని కేసులు ఎన్నో ఉన్నాయి. ఇటీవల ప్రేమ పేరుతో మైనర్ బాలికలను, మహిళలను వేధిస్తున్న కేసులు కూడా చోటు చేసుకుంటున్నాయి. తాజాగా విశాఖలో కూడా ఇటువంటి ఒక ఘటన చోటుచేసుకుంది. ఇన్స్టా రిల్స్ చేసుకునే ఓ మైనర్ బాలికను ప్రేమ పేరుతో ట్రాప్ చేసిన ఓ ప్రబుద్ధుడు,పెళ్లి అనే నాటకంతో ఆమెను లోబరుచుకున్నాడు. ఇలా పలు మార్లు ఆమెపై అత్యాచారానికి తెగబడ్డాడు.విషయం బాధ్యత మైనర్ బాలిక కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు వివరాల ఆరా తీయగా తమ కుమార్తె మోసపోయిందని తెలుసుకున్నారు. వెంటనే పోలీసులను ఆశ్రయించి నిందితుడిపై ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఇక పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తాటిచెట్లపాలెంలో మైనర్ బాలిక (15) తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటుంది.మైనర్ బాలిక ఇంటిలోనే ఉంటూ రీల్స్ అలాగే ప్రమోషన్స్ చేస్తూ వస్తుంది.ఈ క్రమంలోనే ఇటీవల అక్కయ్యపాలెం లోని కెవి స్కూల్ సమీపంలో నివాసం ఉంటున్న యువకుడు (19) ఆ బాలిక ఇన్స్టా గ్రామ్ ను ఫాలో అవుతూ వస్తున్నాడు.గత నెల జనవరిలో ఆమెకు ఇన్స్టా ద్వారా మెసేజ్ చేసి తనను పరిచయం చేసుకున్నాడు. ఇలా తన కోసం పూర్తి వివరాలు ఆమెకు తెలిపాడు. అయితే ఆ బాలిక అతను కోసం ఆరా తీయగా అతను తన సోదరుడు ఫ్రెండ్ అని తెలుసుకుంది. అప్పటినుంచి అతనితో ఫ్రెండ్లీగా మెసేజ్ చేస్తూ వస్తూ ఉంది. ఒకసారి ఆమె ఫోన్ నెంబర్‌ను అడగగా అందుకు ఆమె తిరస్కరించింది. అర్జెంట్గా ఆమెతో మాట్లాడాలని చెప్పి ఏదో విధంగా ఆ బాలిక నుంచి ఫోన్ నెంబర్ సంపాదించాడు భార్గవ్. అక్కడితో ఆగకుండా ఆ బాలికతో తరచుగా ఫోన్లో మాట్లాడుతూ ఉండడం చేసేవాడు. ఆ బాలిక సోదరుడు, ఆ బాలిక, నిందితుడు కలిపి బయటకు వెళ్లి ఒక రిల్స్ కూడా చేయడం జరిగింది. ఈ విధంగా ఆమెకు మరింత దగ్గర అయ్యాడు.నిందితుడు ఒకరోజు సడన్గా ఆమెను ప్రేమిస్తున్నట్లు తన అభిప్రాయాన్ని తెలియజేశాడు. అలాగే ఆమె ఒప్పుకుంటే పెళ్లి కూడా చేసుకుంటానని చెప్పాడు. ఇద్దరు కులాలు వేరని అలాగే తాను ఇంకా మైనర్ అని తాను పెళ్లికి ఒప్పుకోనని ఆమె తెగేసి చెప్పింది.తన ప్రపోజల్ ఒప్పుకోకపోతే చనిపోతా అంటూ ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. తప్పని పరిస్థితిలో ఆ బాలిక అతనితో కలిసి కైలాసపురం వద్ద గల వెంకటేశ్వర స్వామి టెంపుల్ వివాహం చేసుకున్నట్లు సమాచారం!! అప్పటికి ఆ బాలిక తాము చేసింది తప్పని అతనితో చెబుతూ ఉండేది. ఒకసారి ఆమె ఇంట్లో ఎవరు లేని సమయంలో అక్కడికి వచ్చిన నిందితుడు ఆమె ఇష్టం లేకున్నా సరే బలవంతంగా అత్యాచారం చేసాడు. ఆమె తనను పూర్తిగా నమ్మడం లేదని భావించి మళ్లీ సింహాచలం వెళ్లి రెండోసారి ఆమెకు తాళి కట్టి పెళ్లి చేసుకున్నాడు. అక్కడ కూడా ఆమెపై అత్యాచారం చేశాడు. అయితే ఈ విషయం ఆ బాలిక తల్లిదండ్రులకు తెలిసింది. తమ కుమార్తెను నిలదీయడంతో ఆమె జరిగిందంతా చెప్పింది. నిందితుడు కోసం ఆమె తల్లిదండ్రులు ఆరా తీయగా అతను డ్రామా పెళ్లి పేరుతో బాలికను లైంగికంగా వాడుకున్నాడని తెలుసుకున్నారు. ఆ బాలికను అతను మోసం చేసినట్లు గ్రహించి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి అతనిపై ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడు పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

### నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

మైనర్ బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో వంచించి ఆమెను శారీరకంగా లోబరచుకున్న నిందితుడు ను కఠినంగా శిక్షించాలని పలు మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని ఇటువంటి కేటుగాళ్లు మైనర్ బాలికలను, మహిళలను వేధిస్తున్నారని ఆరోపించారు. వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టా ఇలా పలు సోషల్ మీడియా వేదికగా మహిళలను వేధిస్తున్న వారి సంఖ్య పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు కూడా సోషల్ మీడియాపై దృష్టి సారించి ఇటువంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మైనర్ బాలికను మోసం చేసిన భార్గవ్ మాత్రం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఖాదర్ బాబాను దర్శించుకున్న ప్రముఖులు



విజయనగరం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి

హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా వారి 66వ ఉరుసు మహోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన పులువురు ప్రముఖులు ఖాదర్ బాబాను దర్శించుకున్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, జనసేన నాయకుడు గురాన అయ్యలు తదితరులు బాబాను దర్శించుకున్నారు. వీరికి దర్బార్ సంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో, ఫకీరు ఖవాలీ నడుమ సాదరం పలికారు. బాబా దర్శనం అనంతరం సదరు ప్రముఖులు భారీ లంగర్ ఖానాలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. సోమవారంతో ఈ ఉరుసు మహోత్సవాలు ముగిశాయి.

## గురుకులాలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

చీపురుపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



గురుకులాల కోఆర్డినేటర్ రూపవతి గురుకుల పాఠశాలల్లో రానున్న పదోతరగతి ఫలితాలు శాతశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని విజయనగరం, మన్యం జిల్లాల గురు కులల సమన్వయ అధికారిణి ఎస్.రూపవతి అన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల చీపురుపల్లిని ఆమె సందర్శించారు. గురుకుల పాఠశాలలోని ఏటిల్, ల్యాబ్స్ స్టోర్ రూమ్, తదితర ప్రాంతాలను ఆమె పరిశీలించారు. కళాశాలలో చదుకవుకుంటున్న పదోతరగతి ఇంటర్ విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ త్వరలో రాయనున్న పరీక్షలలో విద్యార్థులు శతశాతం మార్కులను సాధించాలని టన్త్, ఇంటర్ విద్యార్థులకు ఆమె సూచించారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలను విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను ఆమె చేతుల మీదుగా పంపిణీ జరిపారు. చీపురుపల్లి గురుకుల పాఠశాల ఐఐటి, నిట్‌లకు ఎంపిక అయినందు పాఠశాలలోని మౌలిక వసతులను ఈ సందర్భంగా ఆమె పరిశీలన చేశారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనాన్ని ఆమె ఆరగించారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో ప్రత్యక సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాలలో శతవాతం ఉత్తీర్ణత శాతానికి ప్రతీ ఒక్కరూ కృషి జరపాలని ఆమె సూచనలు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రాణి శ్రీ, ఉంగరాడ మెట్ట ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, గురుకుల జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రసాద్ సాహూ, పాఠశాల సిబ్బంది తదతరులు ఆమెకు పుష్పగుచ్ఛాలను అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.

## ఆటలే ఆరోగ్యానికి మూలం



గరివిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఆటలు విద్యార్థుల్లో చురుకుతనానికి, ఆరోగ్యానికి అనివార్యమని శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ జె.వి రమణ అన్నారు. విద్యార్థులు మధ్య క్రీడా పోటీలు వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. ప్రతీ విద్యార్థి చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని ఆయన ఉద్బోదించారు. ఆటల్లో పాల్గొన్న వారందరూ విజేతలేనని ఆయన స్పష్టం చేశారు. క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని ఆయన కోరారు. గరివిడి పశువైద్య కళాశాల, గరివిడి వెటర్నరీ పాలిటెక్నిక కళాశాలల క్రీడా మైదానంలో 12వ అంతర్ జిల్లాల వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఆటలు, సాంస్కృతిక పోటీలు గరివిడి వేదికగా సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీలను వైస్ చాన్సలర్ డాక్టర్ జె.వి.రమణ, ఫేకర్ సిఈ ఎం.ఎస్.ఎస్.శర్మ, పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర మక్కెన శ్రీను, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీవెంకటేశ్వర పశువైద్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర జె.వి.రమణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఆటలు పోటీలకు గరివిడి వేదిక అవడం ముదవహమన్నారు. అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను, ప్రిన్సిపాల్ రవిలకు ఈ సందర్భంగా విసి అభినందించారు.

## క్వారీ వలన ప్రజలకు ఇక్కట్లు



మెరకముడిదాం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలో రాచగుమడాం క్వారీ వలన ప్రజలు తీవ్ర ఇక్కట్లుకు గురవుతున్నారు. క్వారీ వలన దూళి, దుమ్మి భరించలేక కొన్ని సంవత్సరాలు నుంచి బీమ వరం, రాచగుమడాం ప్రజలు అవస్థలకు గురవుతున్నా పట్టించుకునే నాదుడు కరువయ్యాడు. అలాగే క్వారీ దుమ్ము‌వల్ల చుట్టూ ఉన్న వ్యవసాయ పంటలు, తోట లు పండకపోవడంతో రైతులు ఆందోళనకు గురవు తున్నారు. అంతేకాకుండా నిత్యం లారీలు రాకపోకలు వల్ల రోడ్లు పూర్తిగా మరమ్మతులు గురయ్యాయి. ఇలా క్వారీ వల్ల ఇన్ని సమస్యలు తలెత్తుతున్నా కనీసం క్వారీపై కన్నెతి చూసిన నాదుడు కరువయ్యాడు. ఇదే అదునుగా క్వారీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్న విమర్శలు బలంగా వినిపి స్తున్నాయి. క్వారీ నుంచి వచ్చిన కొవ్వు రాయి క్రషర్ ఆడటం వల్ల మరింత దుమ్మి, దూళి అధికమవు తుంది. వాస్తవంగా క్రషర్ అడిన ప్రాంతం అంఆ రోజూ నీటితో దూళి రాకుండా తడపాల్సి ఉంది. అలా ఏ ఒక్క రోజూ కూడా యజమాన్యం చేసిన పాపాన పోలేదు, క్వారీ, క్రషర్ వలన రాచగుమడాం, బీమ వరం గ్రామాలు ప్రజలు అనేక ఇక్కట్లుకు గురువుతున్నారు. అయినప్పటికీ రెండు గ్రామాలు ప్రజలు బయటకు కక్కలేక మింగలేక సతమవుతున్నట్లు తెలుస్తుంది. ఈ రెండింటి వలన దూలి విపరీతంగా వ్యాపించటం ప్రజలకు వ్యాధులు సంభవించే అవకాశం ఉంది. కాబట్టి సంబందిత అధికారులు స్పందించి దూళి, దుమ్మి లేకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగుచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి



దత్తిరాజేరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

దత్తిరాజేరు ఏడు నెలలు నుంచి 18 సంవత్సరాల వయస్సు గల వారందరికీ అల్బెండజోల్ మాత్రలు వేసుకుంటే నులిపురుగు నివారణ జరుగుతుందని ఎంపిడివో వై.వి.రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరోగ్య వైద్యాధికారి ఆనంద్ కుమార్‌తో కలిసి విద్యార్థులకు అల్బండ్‌జోల్ మాత్రలు పంపిణీ చేశారు. కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి.స్రవంతి రఘు ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు పాఠశాలకు కాలేజి విద్యార్థులకు మాత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ విద్యార్థులకు చేతులు శుభ్రతపై వేడి ఆహారం తీసుకోవడం శుభ్రమైన ఆహారం తీసుకోవడం వేడి నీరు వంటి విషయాలు చెప్పడం జరిగిందన్నారు. మండలంలో 90 శాతం మాత్రలు పంపిణి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శివాజి, స్కూల్ ప్రిన్సిపాల్ ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు



గుర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మాదకద్రవ్యాలు వాడటం వల్ల విద్యార్థులు జీవితాలు నాశనం అవుతాయని గుర్ల ఎస్.ఐ నారా యణరావు తెలిపారు. సోమవారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు, యువత, ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా సంకల్పరథంతో ఫిబ్రవరి 10 నుంచి ప్రచారం చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్ నందు సంకల్ప రథంతో ప్రచారం చేపట్టామని ఎస్.ఐ తెలిపారు. మాదక ద్రవ్యాల అనర్థాలను వివరిస్తూ లఘు చిత్రాల ను, వీడియోలను ప్రదర్శించి మత్తు మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్.ఐ కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్ ఏ విధంగా నాశనం అవుతుంది, సరదా గా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్‌పై ఏ విధంఆ చెడు ప్రభావాన్ని చూపిస్తుందన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. విద్యార్థులు విద్యపైన దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఉననత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగిం చుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## భవిష్యత్ జనసేన పార్టీదే : గురాన అయ్యలు

విజయనగరం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి

జనసేన పార్టీ భవిష్యత్‌లో దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తుందని ఆ పార్టీ నేత గురాన అయ్య లు స్పష్టం చేశారు. విజయనగరం నియోజకవర్గంలో కోరుకొండ గ్రామం నుంచి సిరిపురం దేముడు, నాగులపల్లి ప్రసాద్ నేతృత్వంలో 30 కుటుంబాలకు చెందిన వాళ్లు జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో సోమవారం వైకాపా నుంచి జనసేన పార్టీలో చేరారు. అయ్యలు వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాజకీ యాలతో పాటు దేశ రాజకీయాల్లో అసలు సిసలు గేమ్ చేంజర్‌గా నిలిచారన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయ సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జన సైనికులకు భద్రత, భరోసా జనసేన లక్ష్యమన్నారు. కల్మషం లేకుండా పార్టీ కోసం పనిచేస్తూ, పవన్ కల్యాణ్ వ్యక్తిత్వాన్ని స్ఫూర్తిగా తీసుకున్న జనసైనికులంతా కష్టపడి పని చేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకూ అందరితో మమేకమై పార్టీని బలోపేతం చేయడానికి సమిష్టిగా పని చేద్దామన్నారు. జనసేన నేతలు చిన్ని కిశోర్, ఎంటి రాజేష్, పాండ్రంకి బార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం




గజపతినగరం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన ఎంతో అవసరమని విశాఖ మహాత్మగాంధీ క్యాన్సర్ హాస్పటల్ వైద్యులు ఉమాశంకరరావు, డాక్టర్ మృత్యుంజయరావు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా స్థానిక పంక్షన్ హాల్‌లో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం మహాత్మగాంధీ క్యాన్సర్ హాస్పటల్, విజయనగరం మహేంద్ర హాస్పటల్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ వ్యాధిని గుర్తిస్తే ప్రమాద స్థాయి నుంచి బయటపడవచ్చున్నారు. దీనిని ఎలా గుర్తించవచ్చనే అంశాలపై అవగాహన కల్పించారు. మహాత్మగాంధీ కల్పిస్తున్న అత్యాధునిక చికిత్సలపై వివరించారు. మహేంద్ర హాస్పటల్ మహేంద్రగిరి మాట్లాడుతూ లాప్రోసో ్కపిక్, గ్యాస్ట్రో ఎంట్రాలజి సేవలు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఆర్ఎంపిలు, అద్యక్షులు ఎల.ఎస్.నాయుడు, వైద్యులు డాక్టర్ మహేంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో డీవార్మింగ్ డే కార్యక్రమం

కురుపాం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



డీవార్మింగ్ డే కార్యక్రమాన్ని వైద్యరోగ్యశాఖ జిల్లా పోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు కురుపాంలో అంగన్వాడీ కేంద్రాలు, కేజీబీవీ పాఠశాలలో సోమవారం పరిశీలించారు. పిల్లలకు, విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు సిబ్బంది వేస్తున్న తీరు, తాగునీరు, పిల్లల హాజరు వివరాలు పరిశీలించారు. కొంతమంది పిల్లలు, విద్యార్థులకు ఆయన స్వయంగా మాత్రలు దగ్గరుండి వేశారు. మాత్రలు బాగా నమిలి మింగించారు. ఏవైనా కారణాలచే హాజరు కాని వారికి 17న జరిగే మాప్ ఆప్ కార్యక్రమంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమ వివరాల నివేదికలను ఆరోగ్య కార్యాలయానికి సమర్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ పిల్లలో నులిపురుగుల సంక్రమణ నివారణ డీ వార్మింగ్ డే కార్యక్రమం ద్వారా ఏడాది నుంచి 19 ఏళ్ళ వయసుస వరకు వారికి అల్బెండజోల్ మాత్రలు వేయించడం జరుగు తుందన్నారు. నులిపురుగుల వల్ల పోషకాహార లోపం, రక్త హీనత, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారం నిరసం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డెమో వై.యోగేశ్వరరెడ్డి, ఎపిడెమిక్ ఈఓ ఎల .సత్తిబాబు, కెజిబివి ప్రిన్సిపాల్ యు.ఉమ, వైద్య సిబ్బంది ప్రత్యూష, పద్మ, మరళీకృష్ణ, అంగన్వాడీ సిబ్బంది, సూర్యకుమారి, శోభారాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై గడ్డి కత్తిరించే యంత్రం పంపిణీ



లక్కవరపుకోట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని మార్లాపలి గ్రామానికి చెందిన సబ్బవరపు రాము అనే పాడి రైతుకి ప్రభుత్వం 40 శాతం రాయితీతో మంజూరు చేసిన గడ్డి కత్తిరింపు యంత్రాన్ని ఎల .కోట వెటర్నరీ డాక్టర్ కె.గాయత్రి పంపిణీ చేశారు. ఆమ మాట్లాడుతూ 33,970 విలువ గల యంత్రాలను రూ.13,588 రాయితీతో రూ.20,382లకు ఆర్బీకేలలో దరఖాస్తు చేసుకున్న పాడి రైతులకు అందజేయడమైందని ఈ యంత్రాల వల్ల పశు గ్రాసం వృదా తగ్గించి గడ్డిని పూర్తిస్థాయిలో పశువులకు ఉపయోగించవచ్చున్నారు. ముదురు గడ్డిని సైతం ముక్కలు చేసి పశువులకు వేయడంఓ పాలలో కొవ్వుశాతం పెరుగుతుందన్నారు. అలాగే ఈ యంత్రాల తో పాతర గడ్డి తయారు చేసుకోవచ్చునని ఈ యంత్రం పాడి రైతులకు ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు.

## ముగిసిన కల్యాణ ఉత్సవాలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



చినతిరుపతిగా ప్రసిద్ధి గాంచిన తోటపల్లి వెంకటేశ్వర కోదండరామ దేవస్థానాల్లో స్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ నెల 5 నుంచి 8 వరకు నూతన విగ్రహ పున: ప్రతిష్టతో పాటు నూతన ఆలయాల ప్రారంభం అత్యంత వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వి.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 12న పవిత్ర నాగావళి నదీ తీరంలో వెంకటేశ్వరస్వామివారి శ్రీ చూర్ణోత్సవం, శ్రీ చక్ర తీర్థ స్నానం నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో తెలిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో రావాలని కోరారు. స్వామి వారిని ప్రశాంతంఆ దర్శించుకున్నామని భక్తులు తెలిపారు.

## పల్లెలకు విస్తరిస్తున్న గంజాయి యువత పాత్రే కీలకం



శృంగవరపుకోట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

గంజాయి అనే మాట ఏ నోట చూసిన ప్రస్తుతం ఇదే మాట వినిపిస్తోంది. గంజాయి అనే మాట గతంలో ఎప్పుడో ఎక్కడో వార్తల్లో వినిపిస్తుండేది. అయితే ప్రస్తుతం గంజాయి మన దగ్గరలోనే కనిపిస్తుండటం విశేషం. గంజాయి కనిపించడమే కాకుండా ఇప్పుడు గ్రామాల్లో విస్తరించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. మొన్నటి వరకు పట్టణ ప్రాంతాల్లోనూ ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి విస్తరిస్తోంది. దీంతో ముఖ్యంగా యువకులు గంజాయి బారిన పడుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల జిల్లా కేంద్రంలో పలువురు యువకులు గంజాయి పీలుస్తూ పట్టుబడిన సంఘటనలు విన్నాం. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయి. ఇటీవల కొత్తవలసలో గంజాయితో పలువురు యువకులు పట్టుబడ్డారు. పోలీస్‌శాఖ గంజాయి రావాణాను అరికడుతున్నా మరోపక్క పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి విస్తరిస్తుండటం గమనార్హం. ఏది ఏమైనా ప్రస్తుత జిల్లా నలుమూలల్లో గంజాయి పల్లె బాట పడుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై పోలీశాఖ అప్రమత్తమై మరింత నిఘాను ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే యువత పూర్తిగా గంజాయి బారిన పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 150 కేజీలు గంజాయి పట్టివేత

రామభద్రపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని కొట్టక్కి గ్రామం పోలీస్ చెక్‌పోస్టు వద్ద సోమవారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీల్లో భాగంగా 150 కేజీల గంజాయి పట్టుకున్నట్లు సి.ఐ కె.నారాయణరావు తెలిపారు. సాలూరు వైపు నుంచి రామభద్రపురం వైపు వస్తున్న కారు అనుమానస్పందంగా తప్పుల్లో ఉండటంతో గంజాయి దొరకడంతో నిందితులు పరారయ్యారన్నారు. డ్రగ్స్ గంజాయి వ్యాపారానికి పాల్పడినట్లయితే 20సం.లు కఠిన కరాగార శిక్ష, దీనిపై సంపాదించిన ఆస్తులపై ప్రభుత్వానికి అటాచ్‌మెంటు చేస్తామన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలను దూరంగా ఉండాలని ప్రజలను కోరుతున్నామన్నారు. నిషేదమైన ప్రతీ వస్తువులను నిరోదిస్తున్నామని సిఐ అన్నారు. సిఐతో పాటు ఎస్.ఐ ప్రసాదరావు, ఎఎస్ఐ అప్పారావు పాల్గొన్నారు.

## మక్కువ విద్యార్థినికి రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు

మక్కువ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఎడ్యుకేషనల్ ఎంపనీ ఎన్‌జివో సంస్థ ద్వారా నిర్వహించిన ఈఈఎటి ప్రతిభా పరీక్షలో రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకును మక్కువ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని జ్యోత్స్న సాధించింది పదోతరగతి చదువుతున్న విద్యార్థిని ఆర్.జ్యోష్నకు రూ.25 వేలు, దృవపత్రంతో పాటు బహుమతిని సంస్థ సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య విజయవాడలో ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం.హేమలత ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. జోత్స్న గతంలో ఎన్ఎంఎంఎస్లో జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది.

## పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

రామభద్రపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండోజోల్ మాత్రలు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు పంపిణీ చేశారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ దిలీప్‌కుమార్, డాక్టర్ ఎ.ఎల్.జి శిరీషల ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.రత్నం చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి ఎ.తిరుమల ప్రసాద్, ప్రదానోపాధ్యాయుడు కె.కామేశ్వరరావు, వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు నిర్వహించాలి : కలెక్టర్

పార్వతీపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త




జిల్లాలో పదోతరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబందిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహణకు ముందుస్తు ఏర్పాట్లలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాల యంలో సంబందిత శాఖాధికారు లతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 17 నుంచి ఏప్రిల్ 31 తేదీ వరకు పదోతరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 10,455 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్న నేపథ్యంలో ప్రతీ పరీక్షా కేంద్రంలో పక్కా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన పనులను అధికారులందరూ సమన్వయంతో పని చేసి సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేవంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, సంబందిత శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలమాంబ హుండీల లెక్కింపు

మక్కువ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



శంబర పోలమాంబ అమ్మవారి దేవాలయం చదురుగుడి వద్ద ఉన్న ఆరు శాశ్వత హుండీలను తెరచి లెక్కించగా 14,62,984.00, వనంగుడి వద్ద గల ఆరు శాశ్వత హుండీలను తెరచి లెక్కించగా 4,53,199.00లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యర్వాహక అధికారి వి.వి సూర్యనారాయణ తెలిపారు. మొత్తం హుండీలు ఆదాయం 19,16,183.00 రూపాయలు వచ్చిందన్నారు. ఈ హుండీలు ఆదాయం గత ఏడా 2024 నవంబర్ 3 నుంచి ఈ ఏడాది 2025 ఫిబ్రవరి 10వ తేదీ వరకు మూడు నెలల ఏడు రోజులకు సంబందించిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది, ఉత్సవ కమిటీ ఛైర్మన్ నైదాన తిరుపతిరావు, మాజీ ట్రస్టు బోర్డు ఛైర్మన్ పూడి దాలినాయుడు, ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, గ్రామ పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు మారు జాతర ..

పోలమాంబ అమ్మవారి మారు జాతర నేడు జరగనుంది. మారుజాతరకు సంబందించి ఆలయ కార్యనిర్వాహక అధికారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. గత వారం కంటే ఈ వారం అమ్మవారి దర్శనానికై పెద్దఎత్తున భక్తులు వస్తారని అంచనా వేసుకుంటున్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



నెల్లిమర్ల,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ప్రతి రైతు తమ పొలం వివరాలతో భూ ఆధార్, ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఎం.పూర్ణిమ సూచించారు. మండలంలోని చంద్రంపేట గ్రామంలో సోమవారం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు వర్తింపజేసేందుకు ఈ రిజిస్ట్రేషన్ ఉపయోగపడు తుందని ఆమె వివరించారు. భూ ఆధార్ రిజిస్ట్రేషన్ ఉన్న వారికి పిఎంకిసాన్ వంటి పదకాలు వర్తింపజేస్తారని తెలిపారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు నమోదు కోసం రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ లింకు ఉన్న ఫోన్ నంబరులతో రైతు సేవా కేంద్రానికి వెళ్ళి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వేణుబాబు,రైతులు పాల్గొన్నారు.

## 1/70 రద్దుకు కూటమి సర్కార్ కుట్రలు : మాజీ డీసీఎం

సాలూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



గతంలో గిరిజన ప్రాంతాల రక్షణ కోసం సుప్రీ కోర్టు 1/70 చట్టాన్ని తీసుకువచ్చిందని అలాంటి చట్టాన్ని కూటమి ప్రభుత్వం తొక్కి పెట్టి గిరిజను ప్రాంతాలను వ్యాపారులకు పారిశ్రామిక వేత్తలకు అప్పుజెప్పాలని ప్రయత్నం చేస్తుందని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు 1/70 చట్టాన్ని రద్దు చేయాలని ప్రయత్నం చేశారని విమర్శించారు. అలాగే ఇప్పుడు కూటమి సర్కార్ గిరిజన ప్రాంతాలు లేకుండా చేస్తుందన్నారు. అందువల్ల ఈ నె 11 అలాగే 12వ తేదీలలో గిరిజన ప్రాంతాలలో బంద్ నిర్వహిస్తున్నామని అందరూ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు.

## నులిపురుగుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి నులి పురుగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అచ్చుత కుమారి అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అదే గ్రామంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించారు. నులి పురుగుల వల్ల కలిగే నష్టాలతో పాటు నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, డాక్టర్ సాయి రామ్, డా.అనిల్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. నెల్లిమర్లలోని కస్తూరి బా గాంధీ విద్యాలయంలో సోమవారం జరిగిన జాతీయ నులిపురుగుల నివారణోత్సవంలో ఎంఇఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, విద్యాలయం ప్రత్యేక అధికారిణి బి.ఉమ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎస్‌జిటిలకు ఓటు హక్కు కల్పించాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఎంఎల్‌సి ఎన్నికల్లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కూడా ఓటు హక్కు కల్పించాలని ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.భాస్కరరావు, వి.రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఎల్‌ఎ లోకం నాగమాధవికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతి పత్రాలు పంపించారు. ఈ సందర్భంగా భాస్కరరావు, రమణ నెల్లిమర్లలో సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ 1950లో చేసిన ఎంఎల్‌సి ఓటు హక్కు చట్టం ప్రకారం అప్పటి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు విద్యార్హతలు తక్కువ ఉన న్నందున మాత్రమే ఓటు హక్కు కల్పించలేదని, కేవలం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రమే ఓటు హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. కాలానుగుణంగా ఎన్నో చట్టాలు సవరణ జరిగినా ఎంఎల్‌సి ఓటు హక్కు అర్హతలపై సవరణ జరగకపోవడం వల్ల ఎస్‌జిటిలకు అన్యాయం జరుగుతున్నదని అన్నారు. ఎంఎల్‌ఎలు, ఎంపీలు వత్తిడి తెచ్చి పార్లమెంటులో చట్ట సవరణ జరిగేలా చూడాలని, ఫలితంగా ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎస్‌జిటిలకు ఓటు హక్కు కలి ్పంచాలని భాస్కరరావు, రమణ కోరారు.

## మొయిదలో రెండు సిసి కెమేరాలు ఏర్పాటు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని మొయిద విజయరాంపురంలో రెండు సిసి కెమేరాలను సోమవారం ఏర్పాటుచేశారు. ఎస్ఐ బి.గణేష్ అభ్యర్ధన మేరకు ఆ గ్రామానికి చెందిన చందక రామకృష్ణ, భవిరెడ్డి శంకరరావు ఇందుకు ఆర్థిక సాయం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీటిని ఎస్ఐ బి.గణేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి వకుల్ జిందల్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో సిసి కెమేరాలను ఏరా ్పటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల వారికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సిసి కెమేరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, నేరాల తగ్గుముఖం పడతాయని అన్నారు. నేర సంఘటనల విచారణకు సిసి కెమేరాలు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు రామకృష్ణ, శంకరరావులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



కవిటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

సోమవారం డీవార్మింగ్‌డే సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంపీపీ స్కూల్, అంగన్వాడీ సెంటర్, కవిటిలో నులిపురుగుల మాత్రలు ఎంపీడీఓ కె.శ్రీనివాస్‌రెరడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజపురం పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ శశిధర్, ఈఓ జి.వీరభద్రస్వామి, హెచ్‌ఎం శ్రీమల్లేశ్వర రావు, మెడికల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ షాపులు తనిఖీ



కవిటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలం జగతి, బెజ్జిపుట్టుగ గ్రామాల పరిధిలోని రేషన్ షాపులను సిఎస్‌డిటి కె.సంతోష్‌కుమార్ సోమవారం తనిఖీలు చేశారు. షాపుల్లో స్టాకు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టరీత్యా నేరమని అన్నారు. తమ తనిఖీల్లో భాగంగా ఆదివారం సాయంత్రం కొజ్జిరియా జంక్షన్ వద్ద 70 బస్తాల రేషన్ బియ్యం (3380 కేజీలు) పట్టుకుని బండిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ రూ.1,53,790 లక్షలుగా ఆయన తెలిపారు. ముఖ్యంగా రేషన్‌కార్డుల లబ్ధిదారులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

## ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు వేయించండి

సీతంపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు వేయించాలని ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి కెఆర్‌పి కుమార్ స్పష్టం చేశారు. డీవార్మింగ్ డే సందర్భంగా సోమవారం స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఈ మాత్రలు వేయించాలన్నారు. = పాఠశాల హెచ్‌ఎం టి.చంద్రరావు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

కంచిలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలో గల విజ్డాన్ స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ ఎన్‌డిడి (నేషనల్ డీవార్మింగ్ డే)న పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులకు నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ఎంపీడీఓ వి.తిరుమలరావు, ఎంఈఓ 1 శివరాంప్రసాద్, వైద్యాధికారి టి.హరిబాబు ప్రారంభించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలో గల అన్ని అంగన్వాడీ కేంద్ర, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరుగుతుందని, 1-19 ఏళ్ల లోపు వయస్సున్న వారికి వీటిని వేయనున్నట్లు తెలిపారు. ఇవాళ స్కూల్ లేదా కాలేజీలకు హాజరు కాని వారికి ఈ నెల 17వ తేదీన మరల అందించనున్నట్లు తెలిపారు.ఆయా స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



కంచిలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలో గల జాడుపూడి గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమం ద్వారా ఎంజిఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో అంచనా విలువ సుమారు రూ.7.2 లక్షలతో సుమారు 180 మీటర్లతో నిర్మితమవుతున్న సిసి రోడ్డును ఎంపీడీఓ వి.తిరుమలరావు, సిహెచ్. ఈశ్వర రావు పంచాయతీ కార్యదర్శి, జి.కృష్ణవేణి ఇంజనీరింగ్ అసిస్టెంట్, జాడుపూడి గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి పరిశీలించారు.

## సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ప్యాకేజీ

టెక్కలి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

సమాజంలోని వయోధికుల వినూత్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రత్యేకమైన బ్యాంకింగ్ ఉత్పత్తులు మరియు సేవలను ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఆవిష్కరించింది. ఈ ఆఫర్‌లలో సీనియర్ సిటిజన్ సేవింగ్స్ ఖాతా మరియు సీనియర్ సిటిజన్ ఫిక్స్‌డే డిపాజిట్లు ఉన్నాయి. ఈ ముఖ్యమైన కస్టమర్ విభాగానికి ఉన్నతమైన, సురక్షితమైన మరియు అనుకూలీకరించిన ఆర్థిక పరిష్కారాలను అందించడానికి బ్యాంక్ నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుంది. ఈ కార్యక్రమం కింద బ్యాంక్ తమ మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లో సీనియర్ సిటిజన్స్ స్పెషల్స్ అనే ప్రత్యేక ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ సీనియర్ సిటిజన్లకు ఈ దిగువ ప్రయోజనాలను అందిస్తుంది.

## ఏఐ టెక్నాలజీతో ఎస్25 రూపకల్పన

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన సామ్‌సంగ్, భారతదేశంలో తమ ప్రతిష్టాత్మక గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌కు రికార్డ్ స్పందనను పొందిందని సామ్‌సంగ్ ఇండియా ఎం.ఎక్స్ డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ అన్నారు. ఫలితంగా 43000 కంటే ఎక్కువ ప్రీ ఆర్డర్‌లు వచ్చాయని ఈ రోజు తెలిపారు. భారతదేశంలో గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో పోలిస్తే గెలాక్సీ ఎస్ 25 సిరీస్ కోసం ప్రీ ఆర్డర్‌లు 20 శాతం ఎక్కువగా వచ్చాయన్నారు.

## ఆటోల ఫిట్‌నెస్ స్థానికంగా చేయాలి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఆటోలకు ఫిట్‌నెస్ మరియు ఇతర రవాణా కార్యకలాపాలు స్థానికంగానే చేయాలని భగవతి స్వేచ్ఛావతి ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆటోయూనియన్ ప్రతినిధులు ర్యాలీగా వెళ్లి ఎంవిఐ ఆర్.గోవిందరాజుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన నిబంధనలు ప్రకారం ఆటో రికార్డులు, లైసెన్స్, ఫిట్‌నెస్ ఎచ్చెర్లలో నిర్వహించేందుకు షరతులు విధించారని చెప్పారు. గడచిన 25 ఏళ్లుగా స్థానిక ఎంవీఐ కార్యాలయంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని 150 కిలోమీటర్లు దూరం ఉన్న ఎచ్చెర్లకు వెళ్లి రావడం ఇబ్బంది అవుతుందని 300 కిలోమీటర్లు ప్రయాణం భారంగా మారుతుందని చెప్పారు. స్థానిక ధృవీకరణ ఉన్న ఆటోలకు 60 కిలోమీటర్లు మాత్రమే రూట్ పర్మిట్ ఉంటుందని అన్నారు. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట, బారువ మరియు మందస వాహనాలకు మినహాయింపు నివ్వాలని కోరారు. అధ్యక్షులు బి.మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.హరికుమార్, ఉలాసి ఎర్రయ్యరెడ్డి వినతిపత్రం అందజేశారు.

## నులిపురుగులు నివారణ మాత్రలు పంపిణీ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

నులిపురుగుల నివారణ మాత్రలను అన్ని పాఠశాలల్లో పంపిణీ చేశారు. శాంతినికేతన్ స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ చేశారు. కేసీపురం, సురేఖ, పద్మజ, శాంతి, జయలక్ష్మి, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నరేంద్రనాధ్ పట్నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. విద్యార్థులు అవగాహన కల్పిస్తూ ఆకృతిలో కూర్చున్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ 2 మరియు హెచ్‌ఎం ఎస్.విశ్వనాథం నులిపురుగు నివారణ మాత్రలను అందజేశారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో 900 మంది విద్యార్థులకు నులిపురుగు మాత్రలు పంపిణీ చేశారు. ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషిదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, ఏఓ సయ్యద్ సుల్తానా, ట్రాన్స్‌ఫోర్ట్ మేనేజర్ అలీంఖాన్ పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి కలెక్టర్‌కు ఆహ్వానం

పాలకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలోని ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీసీతారామస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్‌కు సోమవారం కలెక్టర్ వారి కార్యాలయంలో పాలకొండలో దేవాలయ ప్రధాన అర్చకులు చామర్తి శేషాచార్యులు (శేషుబాబు) మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఈ నెల 19, 20, 21, 22 తేదీలలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం కొత్త కలశస్థాపనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొనవల్సిందిగా కలెక్టర్‌ను ఆహ్వానించారు. అందుకు సానుకూలంగా కలెక్టర్ స్పందించారు.

## పలు పాఠశాలల్లో నులిపురుగు నివారణ దినోత్సవం



సంతకవిటి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని చుట్టుప్రక్కల పాఠశాలల్లో సోమవారం నులిపురుగులు నివారణ దినోత్సవం కార్యక్రమం సంతకవిటి పీహెచ్ సిబ్బందితో చేపట్టడం జరిగింది. అలాగే సంతకవిటి జెడ్పి హైస్కూల్‌లో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్ కొందరు విద్యార్థులకు టాబ్లెట్‌ను వేయడం జరిగింది. అలాగే వైద్య అధికారి డాక్టర్ నాగేంద్రప్రసాద్ దగ్గరుండి హైస్కూల్ విద్యార్థులందరికీ టాబ్లెట్‌లను వేయడం జరిగింది. అలాగే డాక్టర్ విద్యార్థుల గోళ్లను శుభ్రం మరియు పొట్టిగా కత్తిరించమని చెప్పారు. ఎల్లప్పుడూ శుభ్రమైన నీరు తాగాలని వివరించారు. ఆహారంపైన మైతపెట్టి ఉంచాలని, పండ్లను మరియు కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, ప్రత్యేకంగా తినడానికి ముందు మరియు టాయ్‌లెట్ ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులను కడుక్కోవాలని, ఎల్లప్పుడూ మరుగుదొడ్లు వాడాలని బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నాగేంద్రప్రసాద్ విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డాక్టర్ నాగేంద్రప్రసాద్, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెట్టంగిలో ఘనంగా శ్రీనివాసుని కళ్యాణమహోత్సవం

వీరఘట్టం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలంలోని తెట్టంగి గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీమహాలక్ష్మి పేరంటాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీశ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీనివాస కళ్యాణ వైభోగం కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త గుజ్జల నారాయణరావు, జయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని దంపతులచే భారీగా కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోత్సవాలతో కళ్యాణాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం దీపారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించి భక్తులు పేరంటాలపై తమకున్న భక్తిభావాలను చాటుకున్నారు. ఈ కార్యక్రమం మాజీ ఏంసీ వైస్‌చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు, గ్రామపెద్దలు పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని నడిపించారు. ఈ నెల 11వ తేదీతో ఉత్సవాలు ముగియనున్నాయి.

## ఘనంగా కొత్తమ్మతల్లి తృతీయ వార్షికోత్సవం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మండలం కన్నేవలస గ్రామంలో శ్రీకొత్తమ్మతల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం సోమవారం ఆలయ ధర్మకర్త, మాజీ సర్పంచ్ కాళ్ల గణపతిరావు దంపతులు గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ పురోహితులు త్రినాధపండా, సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమపూజలు, ముగ్రాటలతో తిరువీధి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుంచి సుమారు 3వేల మందికి మహా అన్నదానం నిర్వహించారు. సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.

## తాను చనిపోతూ మరొకరికి కంటిచూపు నిచ్చిన బాలుడు

### అవయవ దాతకుఘన వీడ్కోలు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస గ్రామానికి చెందిన పదేళ్ల బాలుడు తాను చనిపోతూ పదుగురికి సాయపడిన సంఘటన ఇది. కాపుగోదాయవలస గ్రామానికి చెందిన వాతాడ చిరంజీవి రోజా రెండో కుమారుడైన యువంత్ బ్రెయిన్ డెడ్‌తో చనిపోయాడు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు తన కొడుకు చనిపోయిన పదుగురికి సాయపడాలని ముందుచూపుతో అవయవ దానం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు కళ్లు, గుండె, లివర్‌తో పాటు అన్ని అవయవాలు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో దానం చేసి శభాష్ అనిపించుకున్నారు. అవయవదాత వాతాడ యువంత్‌కు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. చుట్టుప్రక్కల గ్రామస్తులతో పాటు తోటి విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించి స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించారు. యువంత్ అమర్‌రహే అంటూ ప్లేక్సీలు పట్టుకుని ఊరేగింపుగా వెళ్లారు. మృతుడు తండ్రి చిరంజీవి దహన సంస్కారాలు చేశారు. మరోపక్క తల్లి రోజా, బంధువుల రోధనలతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## గ్రామాల్లో దివ్యాంగులను గుర్తించాలి

### జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలో ఒక్క గ్రామాన్ని కూడా విడిచిపెట్టకుండా ఆయా గ్రామాల్లో ఉన్న దివ్యాంగులను, మానసిక వికలాంగులైన బాలబాలికలను గుర్తించి ఆ వివరాలను ఏ రోజుకారోజు మండల న్యాయసేవా సంఘంకు అందించాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బీఎంఆర్ ప్రసన్నలత సోమవారం తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 24వ తేదీ వరకు రెండు వారాల పాటు కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు మండలాల్లో గల అన్ని గ్రామాల్లో విభిన్న ప్రతిభావంతులు, మానసిక రుగ్మతలు కలిగినబాలబాలికలను గుర్తించి వారికి అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, ఏమైనా సహాయ సహకారాలు అవసరమా అనే విషయంపై రెండు వారాల పాటు డోర్ టు డోర్ క్యాంపైన్లు అనగా ఇంటింటికి కూడా సేవలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి మూడు టీమ్‌లుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## కిశోరి వికాసం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



వీరఘట్టం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

కిశోరి వికాసం కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి, అల్లు సత్యనారాయణ మరియు సీడీపీఓ బి.సిమ్మాలమ్మలు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో వారు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లా బాలల సంరక్షణ అధికారి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి బయట వున్న పిల్లలను తప్పకుండా గుర్తించాలని ఏ పిల్లవాడు తప్పకూడదని, అలాగే బడి బయట ఉన్న పిల్లలతో గ్రూపులు ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలు పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సీడీపీఓ బి.సిమ్మాలమ్మ మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమంలో ప్రతి స్కూల్‌లో బాల్య వివాహాలు, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, పౌష్టిక ఆహారం, ఆరోగ్యం, మేనస్ట్రల్ హైజీన్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ ప్రోహిబిషన్ ఆఫీసర్ పి.శ్రీధర్, సూపర్‌వైజర్స్ పి.దశారత్నం, మెరి, రాజేశ్వరి, జ్యానమ్మ, పి.త్రివేణి, ఎస్.పల్లవి, వన్‌స్టాప్ సెంటర్ మరియు ఎ.రమ్య, సోషల్ వర్కర్, శిశు గృహ, డిఈఓ అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను రైతులు నమోదు చేసుకోవాలి : వ్యవసాయాధికారి గోవిందరావు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రైతులు వారి వారి గ్రామంలో గల రైతు సేవా కేంద్రాలను సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు అన్నారు. ఆయన సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాల లబ్ధి కోసం భూమి ఉన్న ప్రతి రైతు ఈ గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకుంటే వారు రైతుకు 11 అంకెలతో కూడిన ఒక నెంబర్ ఇస్తారని ఆయన సూచించారు. దీని కోసం రైతు ఆధార్‌నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకుని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవల్సి ఉంటుందని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రెవెన్యూ సమస్యలపై నిర్లక్ష్యం తగదు -రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష

బూర్జ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

రెవెన్యూ సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మండల కేంద్రమైన బూర్జ టీటీడీ కళ్యాణ మండపంలో సోమవారం శ్రీకాకుళం డివిజన్ 13 మండలాలకు సంబంధించి రెవెన్యూ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహిం చారు. మండల వారీగా ఆయన సుధీర్ఘంగా సమీక్షించారు. ఇటీవల మండలంలో వివిధ గ్రామాల్లో జరి గిన గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను ఆయన పరిశీలించారు. రెవెన్యూ సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులలో ధరఖాస్తులు ఇవ్వనివారు కూడా వీటికి సంబంధించి ఏమైనా సమస్యలుంటే తహశీల్దార్ కార్యాలయంలో, సచివాలయంలోను భూహక్కు సర్వే నెంబర్లుతో సహా సరైన ఆధారాలతో ధరఖాస్తు చేస్తే వాటిని పరిశీలించి 15 రోజుల్లో సమస్య పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు వచ్చిన ధరఖాస్తులలో సరైన ఆధారాలు లేని ధరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయన్నారు. తహశీల్దార్ అందించిన నివేదిక మేరకు ధరఖాస్తుదారులకు వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, శ్రీకాకుళం ఆర్డీఓ జి.సాయిప్రత్యూష, డీఆర్ఓ జి.సూర్యప్రకాష్, శ్రీకాకుళం డివిజన్ తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు

పాలకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని పాల్గొన్న నగర పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్ల కొండలరావు అన్నారు. వికలాంగుల కోటాలో గుంటూరు, తెనాలిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో వికలాంగుల కోటాలో పాల్గొని ప్రథమస్థానంలో నిలిచిన శివ దుర్గాప్రసాద్‌ను సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యం దేనికి అడ్డు రాదని పట్టణంలోని 13వ వార్డుకు చెందిన బెహరా శివప్రసాద్ నిరూపించాడని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధించి పాలకొండ ప్రపంచానికి చాటి చెప్పాడని ఆయన అన్నారు. మరెన్నో నేషనల్ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని దుర్గాప్రసాద్‌కు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు 13వ వార్డు పొట్లూరు సంతోష్‌కుమార్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రేగిడిలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

రేగిడి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా స్థానిక రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అలాగే బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు అసిరి నాయుడు, రీనా చౌదరి, చలమయ్య ఆధ్వ ర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.వరప్రసాద రావు చేతుల మీదుగా నులిపురుగుల మాత్రలు విద్యా ర్థులకు వేయించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ పిల్లలలో నులిపురుగుల సంక్రమణ నివారణకు డీవార్మింగ్ డే కార్యక్రమం ద్వారా ఏడాది నుంచి 19 ఏళ్ల వయస్సు వరకు వారికి అల్బెండజోల్ మాత్రలు వేయించడం జరుగుతుందన్నారు. నులిపురుగుల వల్ల పోషకాహార లోపం, రక్తహీనత, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారం, నీరసం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారన్నారు. ఎప్పటికప్పుడు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం, త్రాగునీరు, ఆహారం పరిశుభ్రంగా ఉండడం, ఆరుబయటకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించడం ద్వారా నులిపురుగుల సక్రమణను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరాడ, రేగిడి పిహెచ్‌సిల వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజం ఎదుగుదలలో కళాకారుల పాత్ర ముఖ్యం

### కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు -రెండు కోట్లతో కళా ప్రాంగణం

ఆముదాలవలస, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



సమాజం ఎదుగుదలతో, నాగరికత సాధించడంలో కళాకారులు పాత్ర ముఖ్యమైనదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. రంగస్థల కళాకారుల సంఘం ఆముదాలవలస వారి ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక పోటీలు మూడు రోజులకు జరుగుతున్న విషయం తెల్సిందే. మూడో రోజు కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు ఎమ్మెల్యే రవికుమార్, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ కళాకారులు సమాజ నాగరికతలో తమదైన పాత్ర ఉంటుందని చెప్పారు. కళా విప్లవం నిశ్చయంగా సాగాలని ప్రతి ఒక్కరిలోనూ మంచి ఆలోచన నడవడికతో ముందుకు నడిపించేది కళారంగానికి ఉందని అన్నారు. కళాకారులను ప్రోత్స హించవల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. అందుకే కలలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనిస్తున్నాయని చెప్పారు. కలలు అభివృద్ధికి చిరునామాలుగా నిలుస్తుందన్నారు. కలలు సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని చెప్పారు. పిల్లలకు కలల పట్ల అవగాహన ఉండే విధంగా చేయాలని చెప్పారు. ఆముదాలవలసలో ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ అవగాహన గల నాయకుడని ఆయన లాంటి అవగాహన కలిగిన వ్యక్తి రాష్ట్రంలో ఎవరూ ఉండరని కొనియాడారు. ఆయనకు మంచి అవకాశం వచ్చిందని ఇరువురు కలిసి అభివృద్ధి పథంలో జిల్లాను తీసుకెళ్తామన్నారు. నాయకులు అనేవారు ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అప్పుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందని చెప్పారు. వేదికపై ఉన్న పెద్దలు, వేదిక ముందున్న ప్రజలు సహాయ సహకారాలతో తాము ఈ స్థాయిలో ఉన్నామని మంత్రి చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కలలు విశ్వవ్యాప్తంగా గుర్తింపు నిస్తాయని అన్నారు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత, చిరంజీవి, పవన్‌కళ్యాణ్ లాంటివారు కళారంగం నుంచి రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని చెప్పారు. స్వాతంత్ర ఉద్యమ కాలంలో కలలు ఎంతో పోరాటస్ఫూర్తినిచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాటకాలు, కలలు పట్ల ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని భారతదేశం పుణ్య భూమిని గుర్తు తెచ్చింది కళారంగమేనని చెప్పారు. ఆముదాలవలస కళాకారుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వ స్థలంలో రెండు కోట్ల వ్యయంతో ఆడిటోరియం నిర్మించనున్నట్లు అందుకు మంత్రి రామ్మోహన్‌నాయుడు సహకారం అందించినట్లు తెలిపారు. పలువురు కళాకారులను సన్మానిచండంతో పాటు నాటిక పోటీలకు జడ్జిలుగా వ్యవహరించినటువంటి పి.పరమేశ్వర రావు, అన్నమనేని ప్రసాదరావు, ఎల్.రుద్రమూర్తిని మంత్రి, ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించారు. నాటిక పోటీల్లో పాల్గొన్న సమాజాలకు వీరిద్దరి చేతుల మీదుగా నగదు పారితోషకాలను అందించారు. ఈ కార్యక్రమంలో కిల్లి కృపారాణి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కాలింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, పాత్రుని పాపారావు, సనపల అన్నాజీరావు, పేడాడ వెంకట ప్రతాప్‌కుమార్, కూన రాములనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న నాటిక పోటీలు..

మూడు రోజులుగా పాలపోలమ్మ గుడి ఆవరణలో నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర నాటిక పోటీలు సోమవారంతో ముగిశాయి. ప్రథమ ప్రదర్శనగా అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే ఇంద్రప్రస్థం నాటిక ప్రదర్శించారు. ప్రేమ పేరుతో యువత ఎలా విడిపోతున్నారు తల్లిదండ్రులకు ఎలా కన్నీరు పెడుతున్నారు అన్న ఇతివృత్తంగా నాటిక ప్రదర్శన నిర్వహించారు. ఆద్యంతం రాక్షకల్ నాటిక ఆకట్టుకుంది. ద్వితీయ ప్రదర్శనగా ఈపు అప్పలస్వామి స్మారక నాటక సేవా సమాజం విజయనగరం వారిచే 8వ అడుగు నాటకను, మూడవ ప్రదర్శనగా తెలుగు కళా సమితి విశాఖపట్నం వారిచే నిశ్శబ్ధమా నీ ఖరీదు ఎంత నాటిక ప్రదర్శించారు. ఈ నాటికల్లో ప్రతి సన్నివేశం ప్రేక్షకుల హృదయాలను అందుకుంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఇతివృత్తంగా చేసుకుని నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈనాటికి పోటీలను ప్రజలు ఆద్యంతం తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.

## నులిపురుగులను నిర్మూలిద్దాం : ఎంపీడీఓ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



అధికారులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సమన్వయంతో కృషి చేసి నులిపురుగుల నిర్మూలకు కృషి చేయాలని ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో గల కేజీబీవీ, జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల, నలంద, బ్లూమింగ్ బ్రడ్స్ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఒక సంవత్సరం పిల్లలు మొదలుకుని 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఆదేశించారు. ఈ మాత్రలతో పిల్లల్లో నులిపురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంధ్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎల్‌వి.ప్రతాప్, వైద్యాధికారులు డాక్టర్ అమృత, నితీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కరాటేలో కాంస్య పతకం సాధించిన దీపిక



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

విజయవాడ చెన్నుపాటి రామకొట్టాము మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 9న జరిగిన 26వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కరాటే చాంపియన్ షిప్‌పోటీలు స్టోర్స్ కరాటే అసోసియేషన్ దూ ఆధ్వర్యంలో (కె10) సెక్షన్ నిర్వహించిన పోటీల్లో మండలం ఉప్పరపేట గ్రామానికి చెందిన చెన్నంశెట్టి దీపిక 30 కేజీల కరాటే విభాగంలో (కటా)లో కాంస్య పతకం దక్కించుకుంది. ఈమె శ్రీకాకుళం జిల్లా నుంచి విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ దూ ఇండియాకు చెందిన మాస్టర్ గౌతమ్‌కుమార్ వద్ద శిక్షణ తీసుకుంటుంది. విఎస్‌కెఏఐ ఫౌండర్ కె.మల్లికార్జునగౌడ్, కళింగకోమటి అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, జిల్లా రైస్‌మిల్లర్ల అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, గ్రామపెద్దలు విజేత దీపికకు కోచ్ గౌతమ్‌కు అభినందించారు.

# సమకోణాసనం వేసి గిన్నిస్ రికార్డు



మహిళల సమస్యలైన అధికబరువు, థైరాయిడ్, పీసీఓడీ, పీసీఓఎస్‌కు యోగాతో పరిష్కారాన్ని చూపిస్తున్నారు. మూడున్నర గంటలపాటు సమకోణాసనం వేసి తాజాగా గిన్నిస్ రికార్డు సాధించిన వెంకటగిరికి చెందిన 38 ఏళ్ల సీహెచ్. మాది చేనేత కుటుంబం. ఉన్నత చదువులు చదవాలనేది నా కల. అయితే ఇంటర్ తర్వాత హేమధర్తో వెళ్లింది. బాబు పుట్టాక తిరిగి చదువు కొనసాగించండి. తిరుపతిలో డిగ్రీ హిందీ పండిట్ కోర్సు పూర్తిచేసిన తర్వాత హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగంలో చేరారు. ఇల్లు, ఆఫీసులతో బాధ్యత తీవ్ర ఒత్తిడికి గురయ్యేదాన్ని. దీన్ని అధిగమించేందుకు 2013లో స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌లో యోగాలో చేరారు. ఇది నా జీవితంలో పెద్ద మలుపైంది. ఇందులో ఎమ్మెస్సీ, సెంట్రల్ గవర్నమెంట్ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్



ఇండియా(క్యూసీఐ) సర్టిఫికెట్ కోర్సు చేశాను. నిజామాబాద్‌లో గురువు రామచంద్ర వద్ద అడ్వాన్స్‌డ్ యోగాలో ఆరు నెలలు శిక్షణ తీసుకున్నా. ఆపై జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాలను సాధించాను. 'వసంత యోగా అకాడమీ' ప్రారం భించి తరగతులు నిర్వహిస్తారు. అధికబరువు. పీసీఓడీ, పీసీఓఎస్, థైరాయిడ్, వెన్నునొప్పి... వంటి సమస్యలకు సంబంధించి మహిళలకు యోగా ద్వారా పరిష్కార మార్గాలు చూపుతున్నా, అంతేకాదు, రాజకీయ, వ్యాపార ప్రముఖులకూ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు శిక్షణ ఇస్తున్నా, చిత్తూరులోని అరగొండసహ 252 గ్రామాల్లో ఈ శిక్షణతోపాటు అవగాహన కార్యక్రమాలు, 100కిపైగా థెరపీ క్లాస్‌లను నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ సమయంలో ఆన్లైన్ తరగతులు నిర్వహించడం మొదలు పెట్టి, ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా యోగాలో శిక్షణ ఇస్తున్నారు. 12 ఏళ్లలో వేలమంది మహిళలకు యోగాపై అవగాహన అందిస్తూ, 'యోగా వసంత' నయ్యా. సీఎం బదులిచ్చారు.... కాళ్లు, చేతులూ సమానంగా 180 డిగ్రీలో ఉండేలా సమకోణాసనాన్ని 3గంటల 42 నిమిషాలపాటు వేసి గిన్నిస్ రికార్డులో స్థానాన్ని దక్కించుకున్నా ఈ రికార్డును చేతులమీదుగా అందుకోవాలనేది నా అభిలాష, అదే ట్వీట్ చేస్తూ ఆయనకు లేఖ రాస్తే, దానికి సీఎం స్పందించారు. నన్ను ప్రశంసిస్తూ, ఇది చాలా గర్వించదగ్గ విషయం. త్వరలో నిన్ను కలుస్తాను. అంటూ రీట్వీట్ చేయడం సంతోషాన్ని కలిగించింది. ఈ రికార్డుకు సంబంధించిన ధ్రువపత్రాన్ని తెలంగాణా గవర్నరు జిష్ణుదేవ్వర్మ చేతులమీదుగా అందుకున్నా. 28 నిమిషాల్లో 52 ఏళ్లలోపు వయసున్నవాళ్ళు 45 మందితో డిసెంబరులో 108 సూర్య నమస్కారాలు వేయించా. దీనికి 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్' 'నోబెల్ వరల్డ్ రికార్డ్', 'తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్'లు అందుకున్నా. నిరుపేద విద్యార్థులకు ఆర్థికచేయూత ఇవ్వడంతోపాటు మహిళాసాధికారతకూ కృషి చేస్తున్నా. భవిష్యత్తులో యోగా ఆశ్రమం ప్రారంభించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి చేయాలని ఉంది. □

# ఆమె స్వర్ణ పతకాల విజేత



స్వర్ణ పతక విజేత ఎం.ఆర్.భూమిక... అని చెప్పగానే మైసూరు విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవం జరుగుతోన్న క్రాఫర్డ్ హాల్ కరతాళధ్వనులతో మార్మోగిపోయింది. బంగారు పతకం ఆమె లక్ష్యం మాత్రమే కాదు, ఆ కుటుంబ శ్వాస. దాని కోసం ఎనిమివేళ్లపాటు అహర్నిశలూ కష్టపడిం దామె ఫలితం.. ఆ యూనివర్సిటీ 105వ స్నాతకోత్సవంలో... ఏకంగా 18 స్వర్ణా లను అందుకుంది. ఆ సమయంలో తన కళ్లలో చెమ్మ... కన్నీళ్లు అనాలో, ఆనందభాష్పాలు అనుకోవా లో తనకీ అర్థంకాలేదు.. ఎందుకో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం....

మైసూరులోని హెబ్బాళ మాది చిన్నపాటి ఫైనాన్షియర్ అయిన నాన్న రవికుమార్ సంపాదనతో మా కుటుంబం పెద్దగా ఇబ్బందులు పడింది. అమ్మ నేత్రావతి గృహిణి. వాళ్లకు తమ్ముడు, నేను నాన్న ఫ్రెండ్ కొడుకు డిగ్రీపట్టా అందుకుంటుంటే. మైసూరు విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవానికి అమ్మానాన్నల తోపాటు వెళ్లా. మా అమ్మాయి కూడా బాగా చదువు తుంది. ఏదోరోజు ఇక్కడ ఏకంగా బంగారు పతకమే తీసుకుంటుంది అని నాన్న ఆరోజు తన స్నేహితుడితో చెప్పగా విన్న అప్పటికి బంగారు పతకం ఎందుకు ఇస్తారో కూడా తెలియదు. ఆ సంవత్సరమే పదో తరగతి పరీక్షల్లో 10 సీజీపీఏతో పాసయ్యా, ఢిల్లీ నుంచి మెరిట్ సర్టిఫికెట్, రెండు బంగారు పతకాలు అందుకున్నారు. అప్పుడు అనుభవమైంది బంగారు పతకం విలువేంటో:

అదే ఉత్సాహంతో చదువు కొనసాగించాలనుకున్నా. మైసూరులోని శేషాద్రిపురం ఇండిపెండెంట్ పీయూ కళాశాల నుంచి పీసీఎంబీలో ఇంటర్ పూర్తిచేసి, తర్వాత అక్కడే బీఎస్సీ (సీబీజెడ్)లో చేరారు. చదువుల్లో నేను రాణించడం చూసి మురిసిపోయేవారు అమ్మా నాన్న. బంగారు భవిత గురించి కలలుకంటూ డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలకు సిద్ధమవు తున్నారు. ఆ సమయంలో ఓ పెద్ద కుదుపు... గుండెపోటుతో నాన్న మరణించారు. అమ్మనీ, తమ్ముడినీ ఓదార్చటం నావల్ల కాలేదు. పరీక్షలు కూడా రాయకూడ దనుకున్నా. బాగా చదువు తున్నావ్ పరీక్షలు అమ్మ నచ్చజెప్పడంతో కష్టమైనా పరీక్షలకు హాజరయ్యా. 9.5 సీజీపీఏతో కాలేజీ టాపర్‌గా నిలిచా. లైబ్రరీలోనే చదువులు నాన్న చనిపోయాక ఇల్లు గడవడమూ కష్టమైంది. నాన్న కొన్న రెండు ఇళ్లకు వచ్చే అద్దెలే ఆదాయం. మా చదువుల కోసం ఓ ఇల్లు అమ్మేయాలని అమ్మ నిర్ణయించుకుంది. అలా చేస్తే డబ్బుకి మరింత కష్టమైపోతుందేమోనని భయం మొదలైంది. చదువు ఆపేసి ఏదైనా ఉద్యోగం చేస్తానని అమ్మతో చెబితే ఒప్పుకోలేదు. నువ్వు మైసూరు విశ్వవిద్యాలయం నుంచి బంగారు పతకం తీసుకుంటానని నాన్న చెబుతుండే వారు. ఆయన కోరిక నెరవేర్చాలంటే చదువొక్కటే నీ లక్ష్యమవ్వాలి అని చెప్పింది. అదే మా కుటుంబానికి అతి పెద్ద ఉపశమనమని అర్థమైంది. డిగ్రీలో మార్కుల వెయిటేజీకితోడు యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు రావటంతో నేను కోరుకున్న ఎమ్మెస్సీ జనరల్ కెమిస్ట్రీలో సులభంగా సీటు దొరికింది. ఫీజు ఎలాగూ తప్పదు, పుస్తకాల కోసమైనా అమ్మను డబ్బు అడిగి ఇబ్బంది పెట్టకూడద నుకున్నా. క్లాసులు పూర్తయ్యాక లైబ్రరీలో దొరికే పుస్తకాలతోనే ఎక్కువ సమయం చదివేదాన్ని. మొదటి రోజునుంచీ ఒక్కటే లక్ష్యం. మంచి మార్కులు వస్తాయి నాన్న కోరిక నెరవేర్చ గలనన్న విశ్వాసం వచ్చింది. పీజీ పూర్తయ్యేసరికి మొత్తంగా 9సీజీపీఏతో 18 స్వర్ణపతకాలు, మరో నాలుగు నగదు పురస్కారాలు అందుకున్నారు. నాన్న కల నెరవేరిందన్న సంతోషం ఒకవైపు, నన్ను అక్కడ చూసేందుకు ఆయన లేరన్న బాధ మరో వైపు! ఇప్పటికే కెఎస్ఈటీ పూర్తి చేసి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత సాధించా. తమ్ముడిని ఉన్నత చదువులు చదవాలను కుంటున్నా. నేను ఐఏఎస్ అవ్వాలంటూ కొత్త లక్ష్యం నిర్దేశించింది అమ్మ. నాన్న కల నెరవేరింది... ఇక నా లక్ష్యం అమ్మ కలని నిజం చేయడమే! తల్లిదండ్రులకు పిల్లలిచ్చే బహుమతి కంటే ఎక్కువ ఉంటుంది! □

# గర్భధారణలో చర్మ సంరక్షణ

గర్భందాల్చినప్పుడు చర్మంపై పలురకాల మార్పులు కనిపిస్తాయి. హార్మోనుల్లో మార్పులే ఇందుకు కారణం. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వీటిని ముందస్తుగా కొంత నివారించొచ్చు. వ్యాధిని ప్రసవనంతరం తగ్గించుకోవచ్చు. అవేంటో చూద్దాం.



**పిగ్మెంటేషన్...** కడుపు పైభాగంలో, జననేంద్రియాలవద్ద, మెడ, నుదురు, ముక్కు, గడ్డం, బాహుమూలల్లో చర్మం నల్ల బడుతుంది. ఈస్ట్రోజన్ స్థాయులు పెరగడమే ఇందుకు కారణం.

**స్ట్రెచ్ మార్క్స్:** బిడ్డ పెరుగుదల నిండి పొట్ట, ఛాతీవ చర్మం సాగి చీలుతుంది. దీనితో చర్మం మధ్యలో ఏర్పడిన చీలికల మధ్య గీతల్లా ఏర్పడతాయి. ఇవే స్ట్రెచ్ మార్క్స్, పొట్ట, ఛాతీ, తొడలవద్ద ముదురు ఊదారంగులో ఉంటే ఈ గీతాలు ప్రసవం తర్వాత లేత రంగులోకి మారతాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే కొందరికి ఇవి శాశ్వత మచ్చలుగానూ ఉంటాయి.

**మొటిమలు..** స్వేద గ్రంథులు మరింత చురుగ్గా మారడంవల్ల చెమట ఎక్కువగా పడుతుంది. మూడోనెల దాటినప్పటి నుంచి తైల గ్రంథుల పనితీరు వేగంగా ఉండి నూనె ఉత్పత్తి అధికంగా ఉంటుంది. దీనివల్ల మొటిమల సమస్య మొదలవుతుంది. అయితే ప్రసవం తర్వాత క్రమేణా ఇది తగ్గుతుంది. అలాగే ప్రసవానికి ముందు ఈస్ట్రోజన్ స్థాయులు పెరగడంతో శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. బిడ్డ పుట్టిన తర్వాత జుట్టు రాలడం మొదలవుతుంది. ఈ సమస్య ప్రసవించిన ఆరునెలల తర్వాత తగ్గుముఖం పడుతుంది.? ముఖచర్మం ఎక్కువ నల్లబడకుండా ఉండటానికి ఎండ ప్రభావం పడకుండా జాగ్రత్తపడాలి. స్నానానికి రసాయనాలున్న సబ్బులు కాకుండా సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ సబ్బు వాడటం మంచిది. బయటకెళ్లేటప్పుడు ఎస్పీఎఫ్20 మాయిశ్చరైజర్ను ముఖానికి రాయాలి. బిగుతైనవి కాకుండా, చర్మం ఉంటే మెటర్నిటీ ప్యాంటీలు ధరిస్తే చీలికలు తక్కువగా ఉంటాయి. దీంతో అధికంగా స్ట్రెచ్‌మార్కులు రాకుండా నిరోధించొచ్చు. అలాగే గర్భిణిగా ఉన్నప్పుడు కొబ్బరి లేదా ఆలివ్‌నూనెతో

పొట్టపై మృదువుగా మర్దన చేసుకున్నా కూడా మార్క్స్ తక్కువగా ఏర్పడతాయి. యాంటీబయాటిక్ లోషన్స్ మొటిమలను కూడా తగ్గిం చొచ్చు. ఉదర కండరాలు దృఢంగా ఉండటానికి వైద్యుల సూచనలతో తేలికైన వ్యాయామాలు చేయడం మంచిది. దీనివల్ల సుఖప్రసవం అవుతుంది. ఇలాపాటు శుభ్రత పాటించడం అత్యంత ముఖ్యం. కనీసం ఏడెనిమిది గంటల నిద్ర విశ్రాంతితోపాటు తగినంత నీటిని తీసుకోవడంవల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగవుతాయి. ముఖచర్మం ఎక్కువ నల్లబడకుండా ఉండటానికి ఎండ ప్రభావం పడకుండా జాగ్రత్తపడాలి. స్నానానికి రసాయనాలున్న సబ్బులు కాకుండా సహజసిద్ధమైన మాయిశ్చరైజింగ్ సబ్బు వాడటం మంచిది. బయటకెళ్లేటప్పుడు ఎస్పీఎఫ్ 20 మాయిశ్చరైజర్ను ముఖానికి రాయాలి. బిగుతైనవి కాకుండా, చర్మం ఉంటే మెటర్నిటీ ప్యాంటీలు ధరిస్తే చీలికలు తక్కువగా ఉంటాయి. దీంతో అధికంగా స్ట్రెచ్‌మార్కులు రాకుండా నిరోధించొచ్చు. అలాగే గర్భిణిగా ఉన్నప్పుడు కొబ్బరి లేదా ఆలివ్‌నూనెతో పొట్టపై మృదువుగా మర్దన చేసుకున్నాకూడా మార్క్స్ తక్కువగా ఏర్పడతాయి. యాంటీ బయాటిక్ లోషన్స్ మొటిమలను కూడా తగ్గించొచ్చు. ఉదరకండరాలు దృఢంగా ఉండటానికి వైద్యుల సూచనలతో తేలికైన వ్యాయామాలు చేయడం మంచిది. దీనివల్ల సుఖప్రసవం అవుతుంది. ఇలాపాటు శుభ్రత పాటించడం అత్యంత ముఖ్యం. కనీసం ఏడెనిమిది గంటల నిద్ర విశ్రాంతితో పాటు తగినంత నీటిని తీసుకోవడంవల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగవతాయి. □

# అందాన్ని తగ్గించే ఆందోళన !

ఆరోగ్యకమైన ఆహారం తీసుకుంటే బాలు, అందం మన సొంతం అనుకుంటున్నారేమో. కాచేశారు. దీనికి తోడు ప్రశాంతత కూడా ముఖ్యమంటున్నారు పరిశోధకులు. అలాకాకుండా నిత్యం ఆందోళన, ఒత్తిళ్లతోనే ఉంటున్నాం అంటే మాత్రం. చర్మసంబంధిత సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. పరిశోధన జరిపిన అధ్యయనం ఇంకా. ఏం చెబుతోందంటే... ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ సైన్స్ అండ్ రీసర్స్‌లో ప్రచురించిన పరిశోధన నివేదిక ప్రకారం ఆయా వయసులనుబట్టి ఒత్తిడికి సంబంధించిన పలు సమస్యలకు గురి అవుతున్నారు. పంజాబ్, హరియాణ, హిమాచల్ ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో వెయ్యి మంది కిపైగా మహిళలను ఈ అధ్యయనానికి ఎంచుకుని నాలుగు విభాగాలుగా విభజించారు. 30 ఏళ్లలోపు, 3050, 5060, 60 ఏళ్ల పైబడిన వారిగా విడదీశారు. వీరి జీవనశైలి, ఒత్తిడి, ఆందోళన స్థాయులను గుర్తించి, దీనివల్ల ప్రభావితమైన విధానాలను పరిశీలించారు. 30 ఏళ్లలోపువారిలో నెలసరి సమస్యలతోపాటు మిగిలిన మూడు విభాగాలవాళ్లతో కలిసి శిరోజులు రాండం, చర్మసంబంధిత సమస్యలు, రక్తపోటు, మధుమేహం వంటివాటితో బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇక మిగిలిన మూడు విభాగాల్లో అచరంగా అర్థరైటీస్ తోనైందట. ఒత్తిడికి గురైనప్పుడు శరీరం నుంచి కార్టిసాల్ విడుదల అవుతుంది. ఇది వద్మ, జుట్టురాలే సమస్యలకు కారణమవుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి



శరీరానికి కావాల్సినంత నీటిని అందించాలి. విటమిన్లు, ఆక్సిడెంట్లతోకూడిన సమతులహారాన్ని తీసుకోవాలి. దినసరి వ్యాయామాలు, ధ్యానం, నడక ఒత్తిడిని దరికి రాని వ్వవు. రోజువారీ సవాళ్లను దాట దానికి మనసును దృఢంగా ఉం టుంది. అలాగే రోజుకి కనీసం ఏడుగంటల నిద్ర మనసును ప్రశాంతంగా ఉండేలా. చేస్తుంది. మరి వీటిని పాటించి ఒత్తిడిని దూరం చేసుకుంటే ఆరోగ్యంతోపాటు అందం కూడా మీ సొంతమవుతుంది. □

# వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యంగా..

వయసు పెరిగే కొద్దీ వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడుతుంటాయి. మధుమేహం, అధిక బరువు, హార్మోన్లలో మార్పులు, యాంగ్జీ, డిప్రెషన్.. వాటిలో కొన్ని. అయితే ఇవి దరిచేరకుండా ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ పదార్థాలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.



!! రక్తహీ చేపల్లో

ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ కొవ్వులు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అంతేకాదు మెదడు, గుండె పనితీరు మెరుగుపరుస్తుంది. సాధారణంగా మెనోపాజ్ దశలోకి ప్రవేశించిన మహిళల్లో వేడి ఆవిర్లతో పాటు రాత్రిపూట చెమట పట్టడంతో సాధారణంగా ఫీలవుతుంటారు. ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే చేపలను ఆహారంలో భాగం చేసుకుంటే ఇలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవ్చు. అన్ని సీజన్లలో అందుబాటులో ఉండే యాపిల్ను సూపర్ ఫుడ్గా పరిగణిస్తాం.

ఇందులో సి, బి,కె విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. యాపిల్‌లోని పీచు పదార్థం కారణంగా అజీర్తి సమస్యలు దూరమవుతున్నాయి. జీర్ణక్రియ రేటు వేగవంతమవుతుంది.



**పెరుగు:** పెరుగులో ప్రొబయోటిక్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరంలోని శక్తిని ప్రోత్సహిస్తాయి. అలాగే ఇందులో అధిక మొత్తంలో లభించే ప్రొటీన్, విటమిన్ 'ఎ', జింక్... వంటి పోషకాలు శరీరానికి అవసరమైన శక్తినిస్తాయి. □

# మూఢ భక్తి ముగ్ధ భక్తి

చాలా మంది వ్యక్తులలో భక్తి ఉంటుంది కాని అది ఆచరించే పద్ధతి తెలియదు. పదే, పదే భగవంతుని తలచు కోవడం, అదే నోటితో దురుసుగా మాట్లాడటం, పైకి మేమే భక్తి పరులు అని చెప్పుకోవటం. మేమే దానాలు చేస్తున్నాం మాకు పుణ్యం దక్కుతుంది అను కునే వాళ్ళు కోకొల్లలు. నిజానికి అటువంటి వి భగవంతుని దరి చేరవు. మనసు నిర్మలంగా ఉంచుకునే వ్యక్తులు, మనసు లోనే భగవం తుని ధ్యానించే వ్యక్తులలో, అమాయకత్వం గోచరించే వ్యక్తులలో ముగ్ధ భక్తి ఉంటుంది. కన్నప్ప ఈ కోవకు చెందిన వ్యక్తే. ముగ్ధ భక్తి అందరికీ అలవడదు. అది కొన్ని చర్యల వలన సిద్ధిస్తుంది. కొందరు పదే, పదే భగవంతుని తలుస్తూ ఉంటారు. డబ్బు ఉంటుంది. కాని మనసు ప్రశాంత ఉండదు. ప్రార్థన ఎప్పుడూ కూడ మన కోసం కాకుండ, ఇతరుల కోసం, తరువాత మన పిల్లల కోసం ప్రార్థన చేయాలి, భగవంతుని అదే కోరాలి. మూఢ భక్తి ఉన్న వాళ్ళు వాళ్ళ సుఖమే కోరుకుంటారు. ఇతరుల కొరకు ప్రార్థించరు. వారి ఆనందమే, మేమే బాగుండాలి అనే తత్వం ఉన్న వాళ్ళు. వీరికి కోరికలు ఎక్కువ. కుటుంబ అవస రాలు వీరికి పట్టవు. భగవంతుని పై ఎక్కువ ఆధారపడతారు. వారి సుఖమే కోరుకుంటారు. అయిన వాళ్ళకు ఏమి ఉదారత చూపరు. పైకి సజ్జనుల వలె కనపడినా, భక్తి భావం పొంగుకొచ్చిన అటువంటి వారిపై భగవంతుడు ఎప్పటికి కనికరం చూపడు. వారు చేసే దానాలు, ధర్మాలు అన్నీ నిష్ప్రయోజనమే. లేమిలో కూడ వున్నంత దానం చేస్తే చాలు. బైబిలు లో ఓ పేద రాలు వున్నంతలో దానం చేసిన సంఘటన ఉంది. ఆమెలో ఉన్నది ముగ్ధ భక్తే. దైవం కు కావాల్సింది ముగ్ధ భక్తి కాని, ఆడంబరాలు చేసే మూఢ భక్తి కాదు.

- కనుమ ఎల్లారెడ్డి.

# అరటిపువ్వు పచ్చడి



అరటికాయ వేపుడూ, కూరా, పులుసుల గురించిఅందరికీ తెలిసిందే. ఇంకా అరటిదదూటను అవపెట్టి కూడా వండుతుంటారు. ఒకసారి అరటిపువ్వుతో పచ్చడి ప్రయత్నించాను. ఇది ఇంటిల్లిపాదికీ ఎప్పుడు అప్పుడప్పుడూ చేస్తున్నాను. ఒకసారి రుచి చూస్తే మీకూ బాగా నచ్చేస్తుంది. **కావలసినవి** : అరటిపువ్వు ఒకటి ధనియాలు, మినపప్పు, జీలకర్ర, మెంతులు, నువ్వులు టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి పది చింతపండు చిన్న నిమ్మకాయంత, తగి నంత నూనె, ఉప్పు సరి ఇంగువ కొద్దిగా పోపు కోసం ఆవాలు శనగపప్పు, మినపప్పు టీస్పూన్ చెప్పున, ఎండుమిర్చి రెండు, వెల్లుల్లి రెబ్బలు నాలుగు, వెల్లుల్లి రెబ్బలు నాలుగు,


**తయారీ** జరదెవ్వువ్వును శుభ్రంగా కడిగి ముక్కలు కోసుకోవాలి. పైన చెప్పిన పదార్థాల నూనె లేదా వేయించి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో కొద్దిగా నూనె పోసి ఎండుమిర్చి.. తర్వాత అరసవప్పుడు వేయించాలి. చల్లారిన తర్వాత మెత్తగా మిచ్చి పట్టాలి. కడాయిలో నూనె పోసి పోపు కోసం సిద్ధు చేసుకున్న దినుసులను వేసి వేయించి పచ్చడిలో కలపాలి. వేడి వేడి అన్నంలో ఈ పచ్చడి. ఆపైన కాస్త నెయ్యి వేసుకుని తింటే అద్భుతం అనకుండా ఉండలేరు. □

# పసిపిల్లలతో ప్రయాణం చేస్తున్నారా?



ఒక్క రోజు ఊరెళ్లన్నా మోయలేనంత లగేజీ తయారవుతుంది. అలాంటిది పసి పిల్లల్ని వెంట పెట్టుకెళ్లాలంటే బ్యాగుల కొద్దీ లగేజీ సర్దుకోవాల్సిందే! ఈ అవసరం వారికి అవసరం ఉన్నవే కాదు.. అవసరం లేనివీ ముందు జాగ్రత్తగా బ్యాగులో పెట్టుకోవాల్సివస్తుంది. ఇక పసిపిల్లలతో ప్రయాణించాలంటే చాలామంది తల్లులు ఉండేందుకు ఉంటారు. ఈ అవసరం అత్యవసరం కాకపోతే ప్రయాణాలు మానుకునే వారూ లేకపోలేదు. అయితే కొన్ని సింపుల్ చిట్కాలు పాటించడం వల్ల పసి పిల్లలతో పాటు ప్రయాణాలు చేయవచ్చని నిపుణులు అంటున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి...

- పసి పిల్లల్ని వెంట తీసుకెళ్తున్నప్పుడు ఒకటి లేదా రెండు జతల దుస్తులు అదనంగా బ్యాగులో పెట్టుకోవడం మంచిది. అలాగే అన్నీ లగేజీ బ్యాగులో సర్దేయకుండా.. ఒక జత మీకు అందుబాటులో ఉండేలా హ్యాండ్‌బ్యాగ్ ఉంచుకుంటే. వెంటనే మార్చడానికి వీలుగా ఉంటుంది.
- దుస్తులతో పాటు డైపర్లు, వైప్స్, చర్మ సంరక్షణ ఉత్పత్తులు.. తీసుకెళ్లడమూ మర్చిపోవద్దు. దూర ప్రయాణాలైతే క్లాత్ డైపర్లు వాడడం ఉత్తమం అంటు న్నారు నిపుణులు. ఇవి ఎక్కువ తేమను పీల్చుకొని అధిక సమయం పాటు పొడితనాన్ని అందిస్తాయి. అలాగే సౌకర్యంగానూ ఉంటాయి.
- . కొంతమంది అవసరం ఉన్నా, లేకపోయినా.. పిల్లల ఆట వస్తువులన్నీ బ్యాగులో సర్దుతుంటారు. దానివల్ల లగేజీ బరువు తడిసి మోపెడవుతుంది. కాబట్టి ఈ బరువు తగ్గించుకోవాలంటే పిల్లలు ఎక్కువగా ఆడుకునే రెండు మూడు ఆట వస్తువులను తీసుకెళ్లడం మంచిది.
- లాంగ్ డ్రైవ్ వెళ్లే వారు.. మధ్యమధ్యలో వాహనాన్ని ఆపి.. బేబీకి ఆహారం తినిపించడం, నిర్ణీత వ్యవధుల్లో డైపర్లు మార్చడం.. ఉంచాలి. అలాగే పచ్చటి ప్రదేశాలున్న చోట కాసేపు సమయం గడిపితే మనసుకు ఆహ్లాదంగానూ ఉంటుంది.
- వాతావరణ మార్పులు పిల్లలపై త్వరగా ప్రభావం చూపుతాయి. కొంత మంది చిన్నారులకు నీళ్ల మార్పిడి వల్ల జలుబు, దగ్గు. సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి పిల్లలకు సంబంధించిన మందులు, టానిక్స్. వెంటే ఉంచుకోవాలి. అక్కడ వెళ్లిన చోట ఇబ్బంది పడాల్సిన అవసరం రాదు.
- కొంతమంది బేబీ స్ట్రోలర్, బేబీ క్యారియర్.. తీసుకెళ్లడం అనవసరం. కానీ ప్రయాణాల్లో రవాణా కోసం వేచి చూడాల్సి వస్తే.. పాపాయిని ఎత్తుకోవడానికి, స్ట్రోలర్‌లో ఓ పడుకోబెట్టడానికి ఇవి అనుకూలంగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గకుండా వీటిని వెంట పెట్టుకెళ్లడమే మంచిదంటున్నారు నిపుణులు.
- చిన్నపిల్లలతో హడావిడి ప్రయాణాలు వద్దు. అది విమానమైనా, రైలైనా, బస్సైనా సరే.. నిర్ణీత సమయానికంటే ముందే ఎయిర్‌పోర్ట్/రైల్వే స్టేషన్, బస్టాండ్‌కు చేరుకోవడం మంచిది. అలాగే దిగేటప్పుడు కూడా అలర్ట్ ఉండాలి.



- పిల్లలతో తాగినప్పుడు ముందు సీట్లు, అది కూడా కిటికీ ఉన్న సీట్లను చూసుకోవడం మంచిది. అక్కడ చాలా ఖాళీ ప్రదేశం ఎక్కువగా ఉంటుంది. వెంట తీసుకెళ్లిన బేబీ సీట్స్ /స్ట్రోలర్ని అక్కడ ఫిక్స్.. ఇటు మీకు, అటు వారికి చేస్తే వారికి అనుకూలంగా ఉంటుంది.
- పసి పిల్లలతో కలిసి వెకేషన్లకు వెళ్లాలంటే.. చిన్నారులకు ఆహ్లాదకరంగా ఉండే ప్రదేశాలను చూడటం మంచిది. ఈ బాగా వేడిగా లేదా బాగా చల్లగా ఉండే లొకేషన్స్ కాకుండా సాధారణ ఉష్ణోగ్రతలుండే ప్రదేశాలను ఎంచు కోవాలి. అలాగే కొంతమంది పిల్లలకు బీచ్ వాతావరణం కూడా పడదు. అన్ని దృష్టిలో పెట్టుకొని వెకేషన్ ప్లాన్ చేసుకోవడం మంచిది. □

# తొలి సారిగా 'యానిమల్ ఆరాధ్య' ఫొటో సిరీస్‌ను ఆవిష్కరించిన రాంగోపాల్ వర్మ

**ప్రముఖ స్టిల్స్ ఫొటోగ్రాఫర్** నవీన్ కళ్యాణ్ భారతీయ సినీ చరిత్రలో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్ కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రధాన పాత్రతో రామ్ గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శారీ' చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే! ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్యదేవితో నవీన్ కళ్యాణ్ 'యానిమల్ ఆరాధ్య' టైటిల్‌తో ఫోటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేసాడు. హైదరాబాద్‌లోని ఓ పబ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్ గోపాల్ వర్మ హాజరై ఫోటో సిరీస్‌ని ఆవిష్కరించారు. ఈ ఫోటో సిరీస్‌లోని అంత్యంత ప్రత్యేకత ఏమిటంటే ఇంతవరకూ భారతీయ సినీ చరిత్రలో ఇంత వినూత్న తరహాలో ఫోటోలను తీయడం జరగలేదు. అందువల్ల ఇది సమ్ థింగ్ స్పెషల్ ఫొటో సీరిస్ అని ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ చెబుతున్నారు. అందమైన ఆరాధ్యదేవిని ఒక వైల్డ్ యానిమల్ కంపేరిజన్‌తో సరికొత్త క్రియేటివిటీతో, ఆమెలోని అందాన్ని అడివి మృగాలతో మిక్స్ చేసిన హైఫ్యాషన్ ఫోటో సీరిస్‌గా రూపొందించారు. ఈ వైల్డ్ ఫోటోలలో ఆరాధ్యని అడివి జంతువులైన మాకావు, ఇగువానా, కొండచిలువ, నల్ల హంస, ఆస్ట్రిచ్, రేస్ గుర్రాలతో కలిసి కళ్యాణ్ ఈ అద్భుతమైన చిత్రాలను తన కెమెరాలో భందించారు. ఈ ఫోటో షూట్‌కు ప్రణతి వర్మ కాస్టూమ్ డిజైనర్‌గా వ్యవహరించారు. చూపు మరల్చనీయకుండా చేసే ఈ ఫోటో సీరిస్ స్వేచ్ఛకు, నిర్భయానికీ ప్రతీకగా ఉన్నాయి.



ఆవిష్కరణ తరువాత దర్శక నిర్మాత రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ "అడవి మృగాలంటేనే అందరు భయపడతారు...ఎందుకంటె అవి మనల్ని ఏం చేస్తాయన్నది మనం ఊహించలేము. అలాంటిది మా హీరోయిన్ ఆరాధ్య ఎంతో ధైర్యంగా వాటిని కలుపుగోలుగా మచ్చిక చేసుకుని ఈ ఫోటో సిరీస్ చేసింది. ఇలా అడివి జంతువులతో ఒక అమ్మాయి ఫోటో షూట్ చేయడం సమ్ థింగ్ స్పెషల్ భారతీయ సినీ చరిత్రలో ఇంత వినూత్న తరహాలో చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్నాను. ఇక ఆరాధ్య దేవి గురించి చెప్పాలంటే కేరళకు చెందిన అమ్మాయి ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఆరాధ్యను ఓ ఇన్ స్టారీల్ లో తొలుత శారిలో చూసాను. ఆ తరువాత ఈ అమ్మాయి సైకలాజికల్ థ్రిల్లర్ కథ 'శారీ' చిత్రం లో కథానాయకిగా సరిపోతుందని సినిమా పూర్తి చేసాం. ఈ నెల 28న విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి. అప్పుడు ఆ శారీలో వున్న అమ్మాయి ఈ విధంగా చుడోచ్చనేది నవీన్ కల్యాణ్ మదిలో మెదిలిన ఆలోచన. ఈ క్రెడిట్ అంతా అతనిదే అన్నారు.

స్టిల్స్ ఫోటోగ్రాఫర్ నవీన్ కల్యాణ్ మాట్లాడుతూ, నేను అర్జివి సర్ వద్ద పదేళ్లగా వర్క్ చేస్తున్నాను. ఫస్ట్ నుండి కూడా నన్ను సర్ బాగా సపోర్ట్ చేస్తున్నారు. అయితే ఓ రోజు నన్ను ఆఫీస్‌కి పిలిపించి శారీ చిత్రంలోని ఓ పాటను చూపించారు. పాటలు చాల బాగున్నాయి. ఆరాధ్య ఆ పాటల్లో చాలా అందంగా హుందాగా కనిపించింది. అయితే ఆరధ్యను ప్రత్యేకంగా ఓ ఫొటో షూట్ చేద్దామని అడిగాను. దానికి ఆర్జివి సర్ ఎప్పుడూ రెగ్యులర్‌గా వుండే ఫొటోలుకాదు ఏదైనా డిఫరెంట్ చెయ్యి అన్నారు. అప్పడు వైల్డ్ యనిమల్స్‌తో ఓ ఫొటో షూట్ చేద్దామని అనుకుంటున్నానని చెప్పా! మరి నీ ఓకేనా అంటే అవి వైల్డ్ యనిమల్స్ కదా మైంటైన్ చేయగలవా అన్నారు. సరే అనుకుని వాటితో షూటింగ్ చేసాము. నాకైతే కెమెరాతో పని కాని ఆ పాము, ఇగువాన వంటి ఒళ్ళు జలదరించే వాటితో ఆరాధ్య ఎంతో ఫ్రెండ్లీగా ఫొటో షూట్‌కి సహకరించింది అన్నారు.

ఆరాధ్యదేవి మాట్లాడుతూ ఈ ఫోటో షూట్ గురించి ఆర్జీవి సర్ చెప్పినపుడు నేను కాస్త ఆలోచించాను! కొత్తదనం కోసం పరితపించే ఆర్జీవి సర్ ఊరికే చెప్పారు. ఏ మాత్రం సంకోచించకుండా ఒప్పుకున్నాను. ఆర్జీవి సర్, నవీన్ కళ్యాణ్ గారి ఎంకరేజ్మెంట్‌తో ఈ ఫోటో షూట్ పూర్తి చేశాను. వైల్డ్ యనిమల్స్ అంటే అందరికి భయమే షూట్ జరుగుతున్నపుడు నాకు కూడా అస్ట్రిచ్‌తో ఓ సారి భయమేసింది. అన్నారు.

కాస్టూమ్ డిజైనర్ ప్రణతివర్మ నవీన్ కల్యాణ్, ఆర్జీవి సర్ ఈ కాన్సెప్ట్ చెప్పినపుడు వైల్డ్ యనిమల్స్‌తో ఫోటో షూట్ అనగానే ఇదేదో కొత్తగా వుంది అనుకున్నాను ఓ చాలెంజ్‌గా తెసుకున్నాను. యంటివి వంటి పాపులర్ మ్యూజిక్ ఛానల్‌లో ఓ సారి ఓ వీడియో ఆల్బం చూసాను. ఆ రిఫరెన్స్ తీసుకుని ఈ షూట్‌కి డిజైన్ చేయడం జరిగింది. అన్నారు. ఆ తరువాత రామ్ గోపాల్ వర్మతో ప్రశ్న జవాబుల కార్యక్రమం జరిగింది.

# 'తకిట తదిమి తందాన' ఫస్ట్ లుక్ రిలీజ్



**తక్కువ బడ్జెట్ చిత్రమా?** కొత్త నటీనటులా అనే విషయాన్ని పట్టించుకోకుండా మంచి కంటెంట్‌తో ఫీల్‌గుడ్‌గా నిలిచే చిత్రాలు మంచి విజయాలను అందుకొంటున్నాయని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కంటెంట్ ప్రధానంగా వచ్చే చిత్రాలే ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతున్నాయని ఆయన్ తెలిపారు. 'తకిట తదిమి తందాన' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కారం అనంతరం ఆయన చిత్రబృందాన్ని అభినందిస్తూ పైవిధంగా పేర్కొన్నారు. 'మర్డర్' మూవీలో హీరోగా నటించిన ఘన ఆదిత్య, నూతన తెలుగు అమ్మాయి ప్రియ జంటగా యువ దర్శకుడు రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మాంగో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానరుపై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన 'తకిట తదిమి తందాన' చిత్ర ఫస్ట్‌లుక్‌ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ, సినీటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమోని, చిత్ర దర్శకుడు రాజ్ లోహిత్, నిర్మాత చందన్ కుమార్ కొప్పులతోబాటు, నటీనటులు, టెక్నీషియన్లు పాల్గొన్నారు. ఈ నెల 27వ తేదీన 'తకిట తదిమి తందాన' చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేస్తున్నామని చిత్ర నిర్మాత చందన్ కుమార్ పేర్కొన్నారు. ఈ చిత్రం సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానుంది.

# 'మజాకా'నుంచి చార్ట్ బస్టర్ లవ్ సాంగ్ రిలీజ్



**పీపుల్స్ స్టార్** సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ ..మజాకా.. హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్ హిలేరియర్స్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందించింది. ఈ చిత్రం ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్‌ల కొలాబరేషన్ లో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. రీతు వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న మజాకాలో రావు రమేష్ అన్షు కూడా కీలక పాత్రల్లో నటించారు.

ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. మొదటి సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్ సూపర్ హిట్ అయింది. ఇప్పుడు విడుదలైన సెకండ్ సింగిల్ బేబీ మా చార్ట్ బస్టర్ లవ్ సాంగ్. ఈ పాటలో సందీప్ కిషన్ ప్రేమలో పడిన కథను బ్యూటీఫుల్ గా చూపించారు. ఈ పాట సందీప్ తండ్రి రావు రమేష్, అన్షు ప్రేమకథను కూడా ప్రెజెంట్ చేస్తోంది.

ట్రాక్ సెకండ్ పార్ట్‌లో ఆమె తనను వివాహం చేసుకోవాలని ఎంచుకుంటే జీవితం ఎంత అద్భుతంగా ఉంటుందో హీరో నమ్మకంగా చెబుతాడు. వారి జీవితాలు ప్రతిరోజూ వాలెంటైన్స్ డే లాగా ఉండాలని కోరుకుంటాడు. సందీప్ కిషన్ ఎనర్జిటిక్‌గా కనిపించారు. ఎలిగెంట్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకున్నారు.




# 'ఇట్స్ కాంప్లికేటెడ్'

## నా కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీ - సిద్ధు జొన్నలగడ్డ

**స్టార్ బాయ్** సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ కామెడీ మూవీ కృష్ణ అండ్ 'హిస్ లీల'. 2020లో కరోనా మహమ్మారి సమయంలో ఒటిటిలో నేరుగా విడుదలైన ఈ సినిమా ఇన్సంట్ హిట్ సాధించింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం లవ్ స్టోరీపై ఒక రిఫ్రెషింగ్ టేక్. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. రానా దగ్గుబాటి ఈ పాపులర్ చిత్రాన్ని ప్రేమికుల రోజున థియేటర్లలో విడుదల చేయనున్నారు. డిజిటల్‌లో మాత్రమే విడుదలైన ఈ చిత్రం ఫిబ్రవరి 14న కొత్త ట్విస్ట్‌తో థియేటర్లలోకి వస్తుంది. ఈ సినిమా టైటిల్‌ను 'ఇట్స్ కాంప్లికేటెడ్'గా మార్చారు. ఈ కొత్త టైటిల్ మరింత ఆసక్తిని జోడించడమే కాకుండా, సినిమా కంటెంట్ కి పర్ఫెక్ట్ గా యాప్ట్ అయ్యింది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్ మెంట్ వీడియో వైరల్ అయ్యింది. తాజాగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.



ప్రెస్ మీట్‌లో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ,'ఇట్స్ కాంప్లికేటెడ్'సినిమా నాకు చాలా స్పెషల్. పాండమిక్ కారణంగా థియేటర్స్‌లో రిలీజ్ కాలేదు. ఈ సినిమాని థియేటర్స్‌లో చూస్తే ఎలాంటి రెస్పాన్స్ వచ్చేదో అనే ఆసక్తి వుండేది. రవితో కొలాబరేషన్ ఎప్పుడూ కొత్తగా వుంటుంది. థియేటర్లలో విడుదల చేయలేకపోయమన్న బాధ నాకు, రవికాంత్‌కు ఎప్పుడూ ఉండేది. ఈ మూవీ రీ రిలీజ్ కోరుతూ అభిమానులు కొందరు రవికాంత్‌కు సోషల్ మీడియాలో మెసేజ్ చేసేవారు. వాటిని చూశాక.. నాకూ ఈ సినిమాని థియేటర్స్‌కి తీసుకొస్తే బాగుంటుందనిపించింది. రానాకు చెబితే తక్కువ సమయంలోనే రిలీజ్ ప్లాన్ చేశారు. థియేటర్స్‌లో ఆడియన్స్ రియాక్షన్ ఎలా వుంటుందో చుడాలనే ఎక్సయిట్మెంట్ వుంది. అప్పటి కంటే ఇప్పుడు ఈ సినిమా ఇంకా రిలవెంట్ అనిపిస్తోంది. అన్నారు. హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ, 'ఇట్స్ కాంప్లికేటెడ్' ప్రతి మనిషి జీవితంలో ఎదో కాంప్లికేషన్ వుంటుంది. నా జీవితంలో డైరెక్టర్ రవికాంత్, తర్వాత సిద్దు కాంప్లికేటెడ్ రవికాంత్ చెప్పిన కథ మనసుకు చాలా దగ్గరగా వుంది.

ఈ సినిమాని థియేటర్స్‌లో రిలీజ్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఈ సినిమా థీం చాలా ఫ్రెష్‌గా వుంటుంది. బిగ్ స్క్రీన్స్‌లో ఆడియన్స్ రియాక్షన్ చూడాలనే ఎక్సయిట్మెంట్ వుంది అన్నారు. డైరెక్టర్ రవికాంత్ పెరెపు మాట్లాడుతూ'ఇట్స్ కాంప్లికేటెడ్' థియేటర్స్ లోకి రావడం చాలా ఆనందంగా వుంది. సిద్దు ఈ సినిమాకి బిగ్గెస్ట్ సపోర్ట్. కేవలం రానా ఇలాంటి సినిమాలని నిర్మించగలరు అన్నారు. హీరోయిన్ శ్రద్ధాశ్రీనాథ్ మాట్లాడుతూ, ఇది మాకు బిగ్ మూమెంట్. సినిమా థియేటర్స్‌లో రిలీజ్‌కావడం చాలా ఎక్సయిటింగ్‌గా వుంది.


అందరూ థియే టర్స్‌లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను' అన్నారు.

# 'జాబిలమ్మ నీకు అంత కోపమా' ట్రైలర్ రిలీజ్..

**పాండి, రాయన్** వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత ధనుష్ 'జాబిలమ్మ నీకు అంతా కోపమా 'అంటూ దర్శకుడిగా మరోసారి అందరినీ మెప్పించేందుకు రెడీ అయ్యారు. ధనుష్ హోమ్ బ్యానర్ అయిన వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నారు. తెలుగులో ఈ మూవీని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి విడుదలచేస్తోంది. రిలీజ్‌డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్‌ను పెంచేశారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన పాటలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇక తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైలర్ ప్రారంభంలో ధనుష్ కనిపించి ఇదొక సాధారణ ప్రేమ కథ అని అసలు కథలోకి తీసుకెళ్లాడు. ఓ ప్రేమ, బ్రేకప్ నేపథ్యంలో ఈ సినిమా ఆద్యంతం వినోదభరితంగా ఉండబోతోందని అర్థం అవుతోంది. మాజీ ప్రేయసి పెళ్లి వెళ్లాల్సిన పరిస్థితి రావడం, అక్కడ ఎదురయ్యే సంఘటనలు, ఇలా అన్నీ కూడా యూత్ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి. ప్రజెంట్ ట్రెండ్‌కు తగ్గ స్టోరీతో ధనుష్ రాబోతోన్నాడని ఈ ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. జివి ప్రకాష్ కుమార్ అద్భుతమైన పాటలు, ఆర్‌ఆర్ ఈ సినిమాకు ప్లస్ అవుతాయని ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. ప్రియాంక అరుల్ మోహన్ స్పెషల్ అప్పియరెన్స్, ఆ పాటకు సంబంధించిన బిట్ కూడా ట్రైలర్‌లో పొందు పర్చారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా లియోన్ బ్రిట్టో, ఎడిటర్‌గా జి.కె. ప్రసన్న పని చేశారు.



# 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి వెన్నెల కిషోర్ 'డాక్టర్ భ్రమరం' క్యారెక్టర్ పోస్టర్ రిలీజ్



**విక్రాంత్, చాందినీ చౌదరి** హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా 'ఏబీసీడీ' సినిమా, రాజ్ తరుణ్‌తో 'అహ నా పెళ్లంట' అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా తెరకెక్కుతోంది.

ఈ రోజు "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి వెన్నెల కిషోర్ నటించిన డాక్టర్ భ్రమరం క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ నవ్వులు పూయించనున్నారు. గర్భగుడి వెల్ నెస్ సెంటర్ నిర్వహించే డాక్టర్ భ్రమరం తన దగ్గరకు సంతాన లేమి సమస్యలతో వచ్చే వారిని ఆయుర్వేద వైద్యాన్ని మోడరన్ మందులతో కలిపి ఎలా ట్రీట్ చేశారు. అనేది హిలేరియస్‌గా ఉండబోతోంది. డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ చెప్పే డైలాగ్స్, కామెడీ టైమింగ్ ప్రేక్షకుల్ని థియేటర్స్‌లో నవ్వుల్లో ముంచెత్తనుంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# 'దయచేసి సినిమాని చంపకండి, ప్లీజ్ సపోర్ట్ లైలా'

## - ప్రెస్ మీట్ లో హీరో విశ్వక్‌సేన్

**'మా కంట్రోల్‌లో** లేకుండా ఒక వ్యక్తి చేసిన తప్పుకి మా సినిమాని బలి చేయకండి. ఇది మా కైండ్ రిక్వెస్ట్. ఆ వ్యక్తికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన కేవలం సినిమాలో నటించాడు. సారీ చెబితేనే కూల్ డౌన్ అవుతారని భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నాను. దయచేసి సినిమాని మాత్రం చంపకండి. ప్లీజ్ సపోర్ట్'లైలా' అని విజ్ఞప్తి చేశారు విశ్వక్‌సేన్. ఆయన హీరోగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించిన చిత్రం లైలా. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నటుడు పృథ్వీరాజ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దానిపై విశ్వక్‌సేన్, నిర్మాత సాహు గారపాటి ప్రెస్‌మీట్ నిర్వహించి వివరణ ఇచ్చారు.

ప్రెస్ మీట్‌లో హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఇప్పటి వరకూ సినిమా ప్రమోషన్స్ చాలా పాజిటివ్‌గా జరిగింది. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. వేరే చిత్రాల షూటింగ్స్‌కు కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చి ఈ సినిమా ప్రమోషన్స్‌పైనే దృష్టి పెట్టాను. ఎందుకంటే ఇది నాకెంతో స్పెషల్. ఇందులోని లేడీ గెటప్పు కోసం మానసికంగా హార్డ్ వర్క్ చేశాను. ఫిబ్రవరి 14న ఉదయమే లైలా హెచ్‌డీ ప్రింట్ లింక్ పెడతామంటూ సోషల్ మీడియాలో బెదిరిస్తున్నారు. వీడి ఖాతాలో ఇంకొకడు బలిపావం అంటూ కామెంట్లు పెడుతున్నారు. బాయ్‌కాట్ లైలా అంటూ 25 వేల ట్వీట్లు వేశారు. నేనెందుకు బలి కావాలి సర్? 100 మందిలో ఒకడు తప్పు చేస్తే 99 మందిని మనం ఎలిమినేట్ చేసేద్దామా?సినిమా వాళ్లం కదా ఈజీ టార్గెట్ అయిపోతామా?అని అనిపిస్తోంది. ఆ కామెంట్స్ చేసిన వ్యక్తి అనుభవమంత ఉండదు నా వయసు. ఆ వ్యక్తి మాట్లాడుతున్నప్పుడు నేను, ప్రొడ్యూసర్.. చిరంజీవిని ఆహ్వానించడానికి వెళ్లాం. ఆయన ఏం మాట్లాడాడో ఇంటికి తిరిగి వెళ్లేంత వరకూ మాకు తెలియదు. సినిమాలో మేం అలాంటి సన్నివేశం పెట్టలేదు. ఆయన మాట్లాడిన దానికి మాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన మీద కోపం మా సినిమాపై చూపించడం న్యాయమా? సినిమా కోసం చాలా కష్టపడ్డాం. సినిమా విడుదలకాక ముందే చంపేయకండి. ఈవెంట్‌లో ఎవరు ఏం మాట్లాడతారో మా కంట్రోల్‌లో వుండదు. మా ఎదురుగా ఇది జరిగుంటే అప్పుడే మైక్ తీసుకునేవాళ్ళం. నాకు సినిమా రిలీజ్ ముఖ్యం. నా సినిమా రిలీజ్ అయ్యేవరకు సపోర్ట్ చేయండని కోరుతున్నాను.మా కంట్రోల్‌లో లేకుండా ఒక వ్యక్తి చేసిన తప్పుకి మా సినిమాని బలి చేయకండి. ఇది మా కైండ్ రిక్వెస్ట్. ఇది మా సినిమా ఈవెంట్‌లో జరిగింది. ఆ వ్యక్తికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన కేవలం సినిమాలో నటించాడు. సారీ చెబితేనే కూల్ డౌన్ అవుతారని భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నాను. దయచేసి సినిమాని మాత్రం చంపకండి. ప్లీజ్ సపోర్ట్ 'లైలా' అని కోరారు.నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, నిన్న లైలా ఈవెంట్ జరిగింది. ఈవెంట్ తర్వాత రాత్రి సోషల్ మీడియాలో 'బాయ్ కాట్ లైలా' అనే పోస్ట్ చూసి షాక్ అయ్యాము. నిజానికి ఆ వ్యక్తి మాట్లాడినప్పుడు నేను, హీరో అక్కడ లేము. మేము చిరంజీవి కోసం బయటికి వెళ్ళాము. మా నోటీస్ లేకుండా అది జరిగింది. సినిమా అనేది ఒకరు ఇద్దరిది కాదు. వేలమంది పనిచేస్తారు. ఇది వేరేగా వెళ్లడం వల్ల ప్రతి ఒక్కరికి ఇబ్బంది కలుగుతుంది. సినిమాని సినిమాలాగా చూడాలని మేము కోరుతున్నాము. దీన్ని నెగిటివ్‌గా కాకుండా పాజిటివ్‌గా తీసుకువెళ్లాలని కోరుతున్నాను అన్నారు.



11-2pg10.qxd OK:11-2pg10.qxd 1/1/02 7:38 AM Page 1



# ఛాంపియన్స్ ట్రోఫీలో.. హై వోల్టేజి మ్యాచ్‌లు



## వరల్డ్ కప్, వన్డేల్లో భారత్ పైచేయి

## ఛాంపియన్స్‌లో పాకిస్థాన్ ఆధిక్యం

**న్యూఢిల్లీ:** హై వోల్టేజ్ మ్యాచ్‌గా భావించే భారత్, పాకిస్తాన్ జట్లు త్వరలో తలపడనున్నాయి. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. ఈ నెల 19 నుంచి ప్రారంభం కానుంది. మినీ వరల్డ్ కప్‌గా పిలిచే ఈ టోర్నీలో ఈసారి ప్రపంచం నుంచి 8 జట్లు పాల్గొంటున్నాయి. ఆతిథ్యపాకిస్తాన్‌తో పాటు, భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, అఫ్ఘానిస్థాన్ టీమ్‌లు పోటీ పడుతున్నాయి. టీం ఇండియా, పాకిస్తాన్ క్రికెట్ జట్లు ఈ నెల 23న దుబాయ్ స్టేడియంలో తలపడనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ రెండు జట్లు ఢీ కొట్టేందుకు సిద్ధమయ్యాయి. ఇరు జట్ల మధ్య గతంలో జరిగిన హోరాహోరీ పోరు, వాటికి సంబంధించిన రికార్డులను చూస్తే టి20 ప్రపంచ కప్, వన్డే ప్రపంచ కప్‌లలో టీం ఇండియా ఎల్లప్పుడూ పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించింది. కానీ, ఈ ఐసిసి టోర్నమెంట్‌లో పాకిస్తాన్‌దే పైచేయిగా నిలిచింది. గత ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ భారత్‌ను ఓడించి గెలిచింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో అన్ని జట్ల కన్నా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జట్టు భారత్. ఇప్పటి వరకు 29 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 18 గెలిచి, 8 మ్యాచ్‌ల్లో భారత జట్టు ఓడిపోయింది. మరో 3 మ్యాచ్‌లలో ఫలితం తేలలేదు. అంటే, కొన్ని కారణాలవల్ల పాయింట్లను పంచుకోవలసి వచ్చింది. దీంతో మ్యాచ్‌ల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ఇతర 7 జట్ల కంటే భారత్ విక్టరీ జాబితా ఎక్కువగా కనిపిస్తుంది.

ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం అన్ని జట్లతో ఆడిన మ్యాచ్‌ల్లో పాక్ గెలిచిన మ్యాచ్‌లకంటే ఓడినవే ఎక్కువ. ఆతిథ్య పాకిస్తాన్ గురించి చెప్పాలంటే, అది ఛాంపియన్స్ ట్రోఫీలో 23 మ్యాచ్‌లు ఆడింది. అందులో 11 గెలిచింది. 12 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఈవిధంగా, ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడుతున్న 8 జట్లలో గెలిచిన దానికంటే ఎక్కువ మ్యాచ్‌లను కోల్పోయిన ఏకైక జట్టుగా నిలిచింది. ఇక కేవలం పాకిస్తాన్, భారత్ ఇరు జట్ల హెడ్ టు హెడ్ రికార్డులను చూస్తే 1998లో ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా, పాకిస్తాన్ జట్లు 5 సార్లు పోటీ పడ్డాయి. అందులో పాకిస్తాన్ మూడు సార్లు, టీం ఇండియా రెండు సార్లు మ్యాచ్‌లు గెలుచుకున్నాయి.

2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్తాన్ జట్లు రెండు మ్యాచ్‌లు ఆడాయి. గ్రూప్ దశలో టీం ఇండియా పాకిస్థాన్‌ను ఓడించగా, ఫైనల్‌లో పాకిస్తాన్ గెలిచింది. వన్డేల్లో కూడా పాకిస్తాన్ టీం ఇండియా కంటే ముందంజలో కొనసాగుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే ఫార్మాట్‌లో జరుగుతుంది. ఇందులో కూడా పాకిస్తాన్ జట్టు భారత జట్టు కంటే ముందుంది. ఇప్పటివరకు రెండు జట్ల మధ్య 135 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో టీం ఇండియా 57 మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది. పాకిస్తాన్ 73 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఐదు మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు.




# జాతీయ క్రీడల్లో..

## ఎపికి చెందిన జ్యోతికి స్వర్ణం

## అథ్లెటిక్స్‌లో టిజికి 2 కాంస్యాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ఖాతాలో ఐదోస్వర్ణ పతకం చేరగా, తెలంగాణ జాబితాలో మరో రెండు కాంస్య పతకాలు చేరాయి. దీంతో ప్రస్తు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 12 పతకాలతో (5 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో ఉండగా, తెలంగాణ 9 పతకాలతో (1 స్వర్ణం, 2 రజతాలు, 6 కాంస్యాలు) 29వ స్థానంలో ఉంది. డెహ్రాడూన్ వేదికగా జరిగిన మహిళల అథ్లెటిక్స్100 మీటర్ల హార్డిల్స్ లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యర్రాజీ జ్యోతి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. జ్యోతి 100 మీటర్ల హార్డిల్స్ ఫైనల్ రేసును అందరి కంటే వేగంగా 13.10 సెకన్లలో ముగించి జాతీయ క్రీడల్లో కొత్త రికార్డును నెలకొల్పింది. జాతీయ క్రీడల్లో జ్యోతికిది వరుసగా మూడో స్వర్ణ పతకం కావడం విశేషం. ఇటీవల దక్షిణ మధ్య రైల్వేలో జూనియర్ క్లర్క్‌గా చేరిన జ్యోతి 2022 గుజరాత్, 2023 గోవా జాతీయ క్రీడల్లోనూ పసిడి పతకాలు సాధించింది.

మరోవైపు 10 క్రీడాంశాల సమాహారమైన డెకాథ్లాన్ ఈవెంట్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రోహిత్ రోమన్ (6753 పాయింట్లు) కాంస్య పతకాన్ని సాధించాడు. ఇక తెలంగాణ విషయానికి వస్తే ఈ జాతీయ క్రీడల్లో తాజాగా రెండు కాంస్య పతకాలు లభించాయి. అథ్లెటిక్స్ మహిళల 4-100 మీటర్ల రిలేలో నిత్య, మైథిలి ఆకుమడుపుల, మాలోత్ సింధు, అగసార నందినిలతో కూడిన తెలంగాణ జట్టు (47.58 సెకన్లు) కాంస్య పతకాన్ని సాధించింది. అలాగే మహిళల నెట్‌బాల్‌లో తెలంగాణ జట్టు సెమీఫైనల్లో 43-48 పాయింట్ల తేడాతో హరియాణా చేతిలో ఓడిపోయి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది.

# యుపి వారియర్స్ కెప్టెన్‌గా దీప్తి



**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో మరో జట్టుకు కొత్త కెప్టెన్ నియామకం జరిగింది. ఈనెల 14 నుంచి జరిగే ఉమెన్ ప్రీమియర్ లీగ్ మూడో సీజన్‌లో యూపీ వారియర్స్ జట్టుకు భారత ఆల్ రౌండర్ దీప్తి శర్మ నాయకత్వం వహించనుంది. గత సీజన్లో ఆస్ట్రేలియా స్టార్ అలీసా హీలీ కెప్టెన్సీలో యూపీ వారియర్స్ జట్టు బరిలోకిదిగింది. అయితే గాయం కారణంగా అలీసా హీలీ మూడో సీజన్ డబ్ల్యూపీఎల్‌నుంచి వైదొలిగింది. దాంతో యూపీ వారియర్‌కు కొత్త కెప్టెన్‌గా దీప్తిని ఆఫ్రాంచైజీ యజమాన్యం నియమించింది. గత సీజన్లో దీప్తి ఎనిమిది ఇన్నింగ్స్ ఆడి 136.57 స్ట్రయిక్ రేట్‌తో 295 పరుగులు సాధించడంతో పాటు, 10 వికెట్లు తీసింది. గత సీజన్లో గుజరాత్ జెయింట్స్ జట్టుకు బెత్ మూనీ కెప్టెన్ వ్యవహరించగా, ఈసారి ఆస్ట్రేలియాకే చెందిన ఆష్లీ గార్డనర్ గుజరాత్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది.

# ఐర్లాండ్ సంచలన విజయం



## 63 రన్స్ తేడాతో జింబాబ్వే ఓటమి

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో ఐర్లాండ్ జట్టు సంచలన విజయం సాధించింది. బులవాయో వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ ఆతిథ్య జట్టు జింబాబ్వేను 63 పరుగుల తేడాతో మట్టికరిపించింది. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 260 పరుగులకు ఆలౌటైంది. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ఆండీ మెక్‌బ్రైన్ (90 నాటౌట్), మార్క్ అదైర్ (78) అర్ధ సెంచరీలు సాధించి ఐర్లాండ్‌కు గౌరవప్రదమైన స్కోరును అందించారు. వీరిద్దరు 7వ వికెట్‌కు 127 పరుగులు జోడించారు. మెక్‌బ్రైన్, అదైర్‌తో పాటు, ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో పాల్ స్టిర్లింగ్ (10), లోర్కాన్ టక్కర్ (33) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబానీ ఏకంగా 7 వికెట్లు పడగొట్టాడు. రిచర్డ్ నగరవ 2, ట్రెవర్ గ్వాండు ఓ వికెట్ దక్కించుకున్నారు. అనంతరం జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 267 పరుగులు చేసింది. అరంగేట్రం ఆటగాడు నిక్ వెల్చ్ (90) 10 పరుగుల తేడాతో సెంచరీ చేజార్చుకున్నాడు. 10వ నంబర్ ఆటగాడిగా బరిలోకి దిగిన ముజరబానీ 47 పరుగులు చేసి జింబాబ్వే తరఫున సెకండ్ లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. అతనికి 11వ నంబర్ ఆటగాడు ట్రెవర్ గ్వాండు (18 నాటౌట్) సహకరించాడు. వీరిద్దరూ ఆఖరి వికెట్‌కు 67 పరుగులు జోడించారు. వీరిద్దరి భాగస్వామ్యం మూలానా జింబాబ్వేకు 7 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఐర్లాండ్ బౌలర్లలో బ్యారీ మెక్‌కార్తీ 4, ఆండీ మెక్‌బ్రైన్ 3, మార్క్ అదైర్ 2, మాథ్యూ హంఫ్రేస్ ఓ వికెట్ పడగొట్టారు. అనంతరం బరిలోకి దిగిన ఐర్లాండ్ ఆండీ బల్బిర్నీ (66), లొర్కాన్ టక్కర్ (58) అర్ధసెంచరీలతో రాణించడంతో రెండో ఇన్నింగ్స్‌లో 298 పరుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో కర్టిస్ క్యాంఫర్ (39), మూర్ (30) ఓ మోస్తరు స్కోర్లుచేశారు. జింబాబ్వే బౌలర్లలో నగరవ 4, ట్రెవర్ గ్వాండు, మధెవెరె తలో 2, ముజరబానీ, జోనాథన్ క్యాంప్‌బెల్ చెరో వికెట్ పడగొట్టారు. 292 పరుగులలక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకిదిగిన జింబాబ్వే రెండో ఇన్నింగ్స్‌లో అనూహ్యంగా కుప్పకూలింది. మాథ్యూ హంఫ్రేస్ 6 వికెట్లు తీసి జింబాబ్వే పతనాన్ని శాశించాడు. హంఫ్రేస్ 6, మెక్‌కార్తీ 2, మార్క్ అదైర్, ఆండీ మెక్‌బ్రెన్ తలో వికెట్ పడగొట్టడంతో జింబాబ్వే రెండో ఇన్నింగల్స్‌లో 228 పరుగులకు చాప చుట్టేసింది. వెస్లీ మెదెవెరె (84) జింబాబ్వేను ఓటమి బారి నుంచి గట్టెక్కించేందుకు విఫలయత్నం చేశాడు. మెదెవెరె, జోనాథన్ క్యాంప్బెల్ (33) జింబాబ్వే ఓటమిని కాసేపు అడ్డుకున్నారు. జింబాబ్వే ఇన్నింగ్స్‌లో మెదెవెరె, జోనాథన్ క్యాంప్‌బెల్‌తో పాటు, బ్రియాన్ బెన్నెట్ (45) రాణించాడు.

# తొలి టెస్టు సిరీస్‌లో.. శ్రీలంకపై ఆస్ట్రేలియా ఘన విజయం

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. తద్వారా పద్నాలుగేళ్ల తర్వాత లంక గడ్డపై తొలి టెస్టు సిరీస్ గెలుపును నమోదు చేసింది. గాలె వేదికగా జరిగిన ఈ సిరీస్‌కు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ దూరం కాగా, స్టీవ్ స్మిత్ తాత్కాలికంగా సారథ్య బాధ్యతలు నిర్వర్తించాడు. స్మిత్ కెప్టెన్సీలో తొలి టెస్టులో ఇన్నింగ్స్ 242 పరుగుల తేడాతో గెలుపొందిన ఆస్ట్రేలియా, రెండో టెస్టులోనూ శ్రీలంకను చిత్తు చేసింది. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన ఆసీస్ లంకను 257 పరుగులకు ఆలౌట్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కంగారూ జట్టుకు 157 పరుగుల ఆధిక్యం లభించింది. కెప్టెన్ స్మిత్ (131)తో పాటు, వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ (156) శతకాలతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 414 పరుగులు చేసింది. ఆ తర్వాత శ్రీలంక తమ రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకు ఆలౌట్ కావడంతో 75 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన స్మిత్ బృందం కేవలం ఒక వికెట్ కోల్పోయి కథ ముగించింది. కాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూ టీసీ)లో ఆస్ట్రేలియాకు ఇది 33వ విజయం. తద్వారా డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా సరికొత్త చరిత్ర సృష్టించింది. 2019లో డబ్ల్యూటీసీ మొదలు కాగా, ఇప్పటి వరకు 53 మ్యాచ్‌లు ఆడిన ఆస్ట్రేలియా 33 విజయాలు సాధించి.. పదకొండు మ్యాచ్‌లలో ఓడిపోయింది. 9 మ్యాచ్‌లు డ్రా చేసుకుంది. దీంతో డబ్ల్యూటీసీ 2023-25 పట్టికలో ఆస్ట్రేలియా రెండో స్థానంలో నిలిచింది. లంకతో సిరీస్‌కు ముందే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించిన ఆసీస్ జట్టు చివరకు 67.54 విజయాల శాతంతో రెండో స్థానం దక్కించుకుంది. రెండేళ్ల వ్యవధిలో 19 టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆసీస్ 13 విజయాలు, 4 పరాజయాలు, 2 డ్రాలు నమోదు చేసుకుంది.

# హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపిఒ షురూ



**ముంబై, ఫిబ్రవరి 10:** హెక్సావేర్ టెక్నాలజీస్ ఐపిఒ ప్రారంభానికి ప్రారంభమైంది. ఫిబ్రవరి 11న యాంకర్ ఇన్వెస్టర్లకు ప్రారంభమైన తర్వాత, సాధారణ పెట్టుబడిదారులు ఫిబ్రవరి 12న బిడ్ చేయవచ్చు. ఐటీ సేవలను అందించే కంపెనీ ఇష్యూలో ఫిబ్రవరి 14 వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఐపిఒ ప్రైస్ బ్యాండ్ కూడా కంపెనీ నిర్ణయించింది, ఒక్కో షేరుకు రూ. 675708. హెక్సావేర్ టెక్ ఐపిఒ ద్వారా మార్కెట్ నుండి రూ.8750 కోట్లు సేకరించాలని యోచిస్తోంది. హెక్సావేర్ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ఇష్యూ ద్వారా షేర్లు అమ్మకానికి వస్తాయి. దీని ద్వారా రూ.1 ఫేస్ వాల్యూ కలిగిన 12,35,87,570 షేర్లను అమ్మకానికి ఉంచుతారు. పెట్టుబడిదారుల డీమ్యాట్ అకౌంట్లో షేర్ క్రెడిట్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ప్రారంభమవు తుంది. దీని తరువాత, కంపెనీ షేర్లు ఫిబ్రవరి 19న బిఎస్ఇ-ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయబడతాయి. రూ.14,868 పెట్టుబడి పెట్టడం ద్వారా లాభంలో భాగస్వామి అవొచ్చు. ఇప్పుడు ఈ ఐపిఒ లాట్ సైజు గురించి మాట్లాడుకుందాం.. హెక్సావేర్ టెక్ ఐపిఒ కోసం కంపెనీ 21 షేర్ల లాట్ సైజును నిర్ణయించింది. దీని ప్రకారం, ఏ పెట్టుబడిదారుడైనా కనీసం రూ.14,868 పెట్టుబడి పెట్టాలి. ఒక పెట్టుబడిదారుడు గరిష్ఠంగా 13 లాట్లు లేదా 273 షేర్లకు బిడ్ చేయవచ్చు. దీనికి అవసరమైన గరిష్ఠ పెట్టుబడి రూ.1,93,284. ప్రారంభం కాకముందే, ఈ ఐపిఒ గ్రే మార్కెట్లో రూ.46 ప్రీమియంతో ట్రేడవుతోంది. ఉద్యోగులకు రూ.67తగ్గింపు ఐటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ హెక్సావేర్ టెక్ 1992లో స్థాపించబడింది. దీని ప్రధాన కార్యాలయం నవీ ముంబైలో ఉంది. హెక్సావేర్ టెక్నాలజీస్ భారతదేశంలో (చెన్నై, పుణె, బెంగళూరు, నోయిడా, మొదలైనవి) అలాగే శ్రీలంకలో ఆఫ్‌షోర్ డెలివరీ కేంద్రాలు ఉన్నాయి. ఈ ఐపిఒ కింద, హెక్సావేర్ టెక్నాలజీస్ కంపెనీ ఉద్యోగుల కోసం రూ.90 కోట్ల విలువైన షేర్లను రిజర్వ్ చేసింది.

# పర్సనల్ లోన్‌లో రకాలెన్నో..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** వ్యక్తిగత రుణాలు ప్రధానంగా రెండు రకాలు. మొదటి రకం సెక్యూర్డ్ రుణాలు. రెండోరకం అన్ సెక్యూర్డ్ రుణాలు. వీటిలో ఏరకం రుణానికి దరఖాస్తు చేయా లో అర్థం కాక, గందరగోళానికి గురవుతున్నారా? అయితే మీరు తప్పకుండా సెక్యూర్డ్, అన్‌సెక్యూర్డ్ రుణాల మధ్యనున్న తేడాల గురించి తెలుసుకోవాలి. కొన్ని బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు పూచీకత్తు లేకుండానే వ్యక్తిగత రుణాలను మంజూరు చేస్తుంటాయి. ఇంకొన్ని మాత్రం పూచీకత్తు లేనిదే రుణం ఇవ్వడం కుదరదని తేల్చి చెబుతుంటాయి. వీటిలోదేన్ని ఎంపిక చేసుకోవాలి? అనేది మీ నిర్ణయమే. అన్‌సెక్యూర్డ్ రుణాలు అంటే?అన్ సెక్యూర్డ్ వ్యక్తిగత రుణాలను మనం పూచీకత్తు లేకుండానే పొందొచ్చు. సిబిల్ స్కోర్, ఇతరత్రా అర్హతలు, ఆర్థిక సామర్థ్యం, ఉద్యోగ స్థాయి, వయసు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ రకం రుణాన్ని మంజూరు చేస్తుంటారు. ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేకుండానే



ఈ రుణాన్ని పొందొచ్చు. పూచీకత్తు ఇచ్చేవారి కోసం వెతుక్కుంటూ తిరగాల్సిన పని ఉండదు. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ఇస్తున్నారు కాబట్టే దీన్ని 'అన్ సెక్యూర్డ్ లోన్' అంటారు. ఈ రకం రుణాన్ని మంజూరు చేయడం వల్ల బ్యాంకు, ఎన్‌బీఎఫ్‌సీకి రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ రుణంపై ఎక్కువ వడ్డీరేటును వసూలు చేస్తారు. దరఖాస్తుదారుడి క్రెడిట్‌స్కోరుతో పాటు అతడి బ్యాంకుఖాతాలోకి వేతనం స్థిరంగా ప్రతి నెలా అందుతుందా? లేదా? అనేది తప్పకుండా పరిశీలిస్తారు. వెరిఫికేషన్‌కోసం గత ఆరునెలల బ్యాంకు స్టేట్‌మెంట్లను సమర్పించమని బ్యాంకు అధికారులు అడుగుతారు. స్థిరాస్తులులేని వారు అత్యవసరాల్లో అన్‌సెక్యూర్డ్ లోన్ తీసుకోవచ్చు. సెక్యూర్డ్ రుణాలు కేవలం పూచీకత్తుతో లభిస్తాయి. ఆస్తులు తాకట్టుపెట్టి కూడా ఈ రకం లోన్స్ తీసుకోవచ్చు. ఇల్లు, కారు, భూమి వంటివాటిని తాకట్టుపెట్టొచ్చు. లోన్ అమోంట్ సాధ్యమైనంత ఎక్కువగా ఉండాలంటే సెక్యూర్డ్ రుణాలే ఉత్తమం. వీటిలో రుణాన్ని తిరిగి చెల్లించే వ్యవధి కూడా ఎక్కువగా లభిస్తుంది. ఇక ఇదేసమయంలో దరఖాస్తుదారుడి నెలవారీ ఆదాయాలు, క్రెడిట్ స్కోరును సైతం బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు పరిశీలిస్తాయి. సెక్యూర్డ్ రుణాలపై వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఈ రకం లోన్‌లతో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలకు రిస్క్ తక్కువ. పూచీకత్తు ఇవ్వగలిగే సామర్థ్యమున్నా, ఆస్తులున్నా సెక్యూర్డ్ లోన్ తీసుకోవడం బెస్ట్.

# స్మార్ట్ ఫోన్‌లో డేటా చోరీ చేసే కొత్త వైరస్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ప్రస్తుతం స్పార్క్ క్యాట్ అనే ప్రమాదకర వైరస్ స్మార్ట్ ఫోన్లలో చేరింది. దాదాపు 28 అప్లికేషన్లలో దీన్ని కనుగొన్నారు. స్టార్ ఫోన్ యూజర్లు ఇటీవల ఏవైనా అనుమా నాస్పద యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుంటే వెంటనే తొలగించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. స్పార్క్ క్యాట్ వైరస్ వల్ల మన వ్యక్తిగత, ఆర్థక పరమైన డేటాకు తీవ్ర ప్రమాదం కలుగుతుంది. ఈ ప్రమాదకర మాల్వేర్ వేగంగా వ్యాప్తి చెందుతూ ప్రపంచ వ్యాప్తంగా వేలాది పరికరాలకు వ్యాపిస్తోంది. సాధారణ వైరస్‌ల మాదిరిగా కాకుండా క్రిప్టో కరెన్సీ వాలెట్ రికవరీ పద బంధాలతో మన విలువైన డేటాను చోరీ చేస్తోంది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌లోని బహుళ యాప్‌లలో కనిపించే ఒక హానికరమైన సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్ కిట్ (ఎస్డీకే)నే స్పార్క్ క్యాట్ అనవచ్చు. వినియోగదారుల పరికరాల్లో నిల్వ చేసిన చిత్రాలను స్కాన్ చేయడం ద్వారా వ్యక్తిగత డేటాను దొంగిలిస్తుంది. ఈ మాల్వేర్ ఇన్ఫెక్ట్ చేసిన యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే మీ ఆర్థిక, వ్యక్తిగత సమాచారం ప్రమాదంలో పడుతుంది. ఇప్పటి వరకూ అనేక యాప్‌లు ఈ మాల్వేర్ బారిన పడినట్టు గుర్తించారు. వాటిలో 18 ఆండ్రాయిడ్ యాప్‌లు, 10 ఐవోఎస్ యాప్‌లు ఉన్నాయని నిర్ధారించారు. ఇటువంటి యాప్‌లలో చాట్ ఏఐ ఒకటి. దీనితో పాటు మరే ఇతర అనుమానాస్పద యాప్‌లను డౌన్ లోడ్ చేసుకుని ఉంటే, మీ డేటాను రక్షించుకోవడానికి వెంటనే అన్ ఇన్ స్టాల్ చేసి తొలగించండి. స్పార్క్ క్యాట్ వైరస్ మీ ఫోన్‌లోని డేటాను దొంగిలిస్తుంది. ముందుగా ఫోన్‌లోని ఫొటోలను స్కాన్ చేస్తుంది. క్రిప్టో కరెన్సీ వాలెట్ రికవరీ పద బంధాల కోసం వెతుకుతుంది. ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నేషన్ (ఓసీఆర్) ఉపయోగించి గూగుల్ ఎమ్ఎల్ కిట్ ద్వారా చిత్రాల నుంచి వచనాన్ని చదువుతుంది. దీని ద్వారా సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడం సాధ్యమవుతుంది. ఈ మాల్వేర్ చాలా ప్రమాదమైంది. ప్రపంచంలో అనేక భాషలను సులభంగా చదువుతుంది. ఇంగ్లిష్, హిందీ, చైనీస్, జపనీస్, ఫ్రెంచ్, ఇటాలియన్ భాషల్లో కీలక పదాలను గుర్తిస్తుంది. తెలియని యాప్‌లను డౌన్ లోడ్ చేసుకోకూడదు. మంచి సమీక్షలు ఉన్న విశ్వసనీయ యాప్‌లనే ఇన్ స్టాల్ చేసుకోవాలి. ఏదైనా యాప్ మీ స్టోరేజ్ లేదా కెమెరాకు అవసరమైన యాక్సెస్ అడిగితే, వెంటనే నిరాకరించాలి. యాప్ అనుమతులను ఎప్పుడూ తనిఖీ చేసుకోవాలి. మీ సాఫ్ట్ వేర్ ను తాజాగా ఉంచుకోవాలి. రెగ్యులర్ అప్ డేట్‌లు, భద్రతా లోపాలను పరిష్కరించుకోవాలని ఎంతో సహాయ పడుతుంది. నమ్మకమైన యాంటీ వైరస్‌ను వినియోగించాలి. మాల్వేర్ బెదిరింపులను గుర్తించి నిరోధించడానికి ఈ భద్రతా యాప్‌లు ఉపయోగపడతాయి. క్రిప్టో వాలెట్ పద బంధాలను స్క్రీన్ షాట్‌లుగా ఎప్పుడు స్టోర్ చేసుకోవద్దు. వాటిని సురక్షితంగా పేపర్ మీద రాసుకోండి.



# రెండొంతుల డిజిటల్ స్టార్లు ఉల్లంఘనే!

**ముంబై, ఫిబ్రవరి 10:** డిజిటల్ స్టార్లుగా వెలుగొందుతున్న చాలా మంది ఇన్ఫ్లుయెన్సర్లు వాస్తవానికి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అడ్వర్టైజింగ్ ప్రమాణాల మండలి ఏఎస్‌సీఐ ఆందోళన వ్యక్తం చేసింది. మూడింట రెండొంతుల మంది (69 శాతం) యధేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వ్యాఖ్యానించింది. ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ 2024 జాబితాలో పేర్కొన్న ఇన్ఫ్లుయెన్సర్ల తీరుతెన్నులను పరిశీలించి రూపొందించిన నివేదికలో ఏఎస్సీఐ ఈ విషయాలు వెల్లడించింది. ఇందుకోసం 2024 సెప్టెంబర్-నవంబర్ మధ్యకాలంలో వారు ఇన్స్టాగ్రాం, యూట్యూబ్లో ప్రమోట్ చేసిన పోస్టులను విశ్లేషించింది. దీని ప్రకారం సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకు నిర్దేశించిన డిస్ క్లోజర్ (కీలక వివరాలను ఫాలోయర్లకు వెల్లడించడం) మార్గదర్శకాలను పాటించడంలో 69 శాతం మంది విఫలమైనట్లు ఏఎస్‌సీఐ పేర్కొంది. పరిశీలించిన 100 పోస్టుల్లో 29 పోస్టుల్లో మాత్రమే తగినన్ని డిస్క్లోజర్స్ ఉన్నాయని, 69 కేసుల్లో ఉల్లంఘనలు రుజువయ్యాయని వివరించింది. ఫ్యాషన్ లైఫ్ స్టయిల్, టెలికం ఉత్పత్తులు, పర్సనల్ కేర్ విభాగాల్లో ఈ ధోరణి అత్యధికంగా కనిపించింది. నిర్దిష్ట మార్గదర్శకాల ప్రకారం ఇన్ఫ్లుయెన్సర్లు తాము ప్రమోట్ చేసే కంపెనీలు, ఉత్పత్తులతో తమకున్న సంబంధాన్ని స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది. దీనితో వారి ఫాలోయర్లు పూర్తి సమాచారం ఆధారంగా సముచిత నిర్ణయం తీసుకునే వీలుంటుంది. ఇన్ఫ్లుయెన్సర్లతో ప్రకటనల్లో పారదర్శకత లోపించడం, నిబంధనలను యదేచ్ఛగా ఉల్లంఘిస్తుండటం ఆందోళనకరమైన విషయమని నివేదిక పేర్కొంది. నియంత్రణ సంస్థ పరమైన చర్యలకు గురికాకుండా ప్రకటనకర్తలు, ఏజెన్సీలు, ఇన్ఫ్లుయెన్సర్లు సమష్టిగా నిబంధనలకు అనుగుణంగా పని చేయడంపై దృష్టి పెట్టాలని సూచించింది.



# వాణిజ్యం

## ఈ రెండు 'ఇవి' స్కూటర్ల మధ్యే ప్రధాన పోటీ..

**ముంబై, ఫిబ్రవరి 10:** ఓలా ఎలక్ట్రిక్‌కు సంబంధించిన మూడోతరం ఎలక్ట్రిక్ స్కూటర్లను ఇటీవల లాంచ్ చేశారు. వీటిలో నాలుగు మోడళ్లు ఉన్నాయి. ఎస్1 ఎక్స్, ఎస్1 ఎక్స్ ప్లస్, ఎస్ 1 ప్రో, ఎస్ 1 ప్రోప్లస్. అయితే ఈ స్కూటర్లు టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీకు గట్టి పోటీనిస్తాయి. టాప్ టైర్ ఎస్1 ప్రోప్లస్ 4680 భారత్ సెల్స్‌తో 5.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ 320 కి.మీ పరిధిని క్లెయిమ్ వాస్తవ ప్రపంచ పరిధి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ స్కూటర్ 17.4 బీహెచ్‌పీతో మంచి శక్తిని అందిస్తుంది. ఈ



స్కూటర్ 2.1 సెకన్లలో 0 నుండి 40 కిలో మీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ 141 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో దూసుకుపోతుంది. ఐక్యూబ్ ఎస్‌టీకు సంబంధించిన టాప్‌మోడల్ 5.1కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ 5.9 బీహెచ్‌పీ, 33 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ స్కూటర్ 4.2 సెకన్లలో 0నుంచి 40 కిలో మీటర్ల వేగాన్ని చేరుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ గరిష్ఠంగా 82 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ వాస్తవ ప్రపంచ శ్రేణి 110 కిలో మీటర్లను పేర్కొంటున్నారు. అలాగే ఈ స్కూటర్ 0నుంచి 80 శాతం వరకు ఛార్జింగ్ చేయడానికి దాదాపు 4 గంటల 18 నిమిషాలు పడుతుంది. ఓలా ఎస్1 ప్రో ప్లస్‌లో డ్యూయల్ ఏబీఎస్,ముందు, వెనుక టైర్స్‌పై ట్విన్ డిస్క్ బ్రేక్‌లు, మెరుగైన స్టాపింగ్ పవర్ కోసం బ్రేక్‌బైవైర్ టెక్నాలజీ వంటీ సెగ్మెంట్ ఫస్ట్ ఫీచర్లు ఉన్నాయి. రైడర్లు హైపర్, స్పోర్ట్స్, నార్మల్,ఎకో నాలుగు రైడింగ్ మోడ్‌ల నుంచి ఎంచుకోవచ్చు. ఓలా ఎలక్ట్రిక్ ఇంకా అన్ని వివరాలను వెల్లడించనప్పటికీ, ఈ అద్భుతమైన లక్షణాలు ఎస్1 ప్రో పల్స్‌ను పని తీరు ఆధారితఎంపికగా ఉంచుతాయి. టీవీఎస్ ఐక్యూబ్‌ఎస్‌టీ కనెక్టెడ్ సౌకర్యవంతమైన రైడింగ్ అనుభవంపై దృష్టి పెడుతుంది. ఇది టర్న్‌బై టర్న్ నావిగేషన్, వాయిస్ అసిస్టెన్స్‌తో కూడిన 7అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్‌ను కలిగి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.